సాహితి
గత వారం సంచికలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 177, పేజీలు : 12 వెల : 6.50

మచిలీపట్నంలో మహిళా డాక్టర్ హత్య 2లో
బీహార్‌లో కాల్పులు.. ఒకరి మృతి, పలువురుకి గాయాలు 9లో



## మోడీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ అనుమతి

**న్యూఢిల్లీ, జులై 26:** కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అయితే తీర్మానంపై చర్చకు చెందిన తేదీని, సమయాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు స్పీకర్ తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ కూడా అవిశ్వాస తీర్మానంపై నోటీసు ఇచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఈ రోజు లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13రోజులు మాత్రమేఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజుల సమయాన్ని తీసుకునే వీలుంది. బిఆర్‌ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపిలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ లోక్‌సభ, రాజ్యసభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ≫2



# రాష్ట్రమంతా కుండపోత

- పొంగిపొర్లుతున్న వాగులు, కాలువలు
- బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- మరో మూడు రోజులు భారీ వర్షసూచన
- కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పంటలకు భారీ నష్టం
- ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా చేరుతున్న వరద నీరు

ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు వరద నీరు విడుదల చేస్తున్న దృశ్యం

గోదారి-శబరి నదుల ఉగ్రరూపం 2లో

**విజయవాడ, జులై26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. బుధవారం రాష్ట్రమంతటా వర్షాలు కురుస్తునే ఉన్నాయి.నాలుగు రోజులుగా కురుస్తున్న వానలతో ప్రజాజీవనం అతాకుతలమవుతుంది. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పలు జిల్లాలను వాతావరణ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.వానలకు పలు జిల్లాల్లో వారి నారుమళ్లు నీట మునిగాయి. వేకువ జాము నుంచి దాదాపు రోజంతా మధ్య,మధ్యలో కొంత తెరపి ఇచ్చినా వాన జల్లులు పడుతున్నాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయుగుండంగా మారే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.దీని ప్రభావంతో మరో 72 గంటల పాటు వానలు రాష్ట్రమంతటా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. ఇది ఉత్తర ఆంధ్రప్రదేశ్ - దక్షిణ ఒడిశా తీరాల మీదుగా వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోందని వెల్లడించారు.దీని ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో బుధ, గురువారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విజయవాడ (అమరావతి)వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా తెలిపారు.గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో జలమైన గాలులు వీయవచ్చునని తెలిపారు.

అల్పపీడన ప్రభావంతో కోస్తాలో ఎడతెరపి లేకుండా వానలు పడుతున్నాయి.కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్,అనకాపల్లి,విశాఖ పట్టణం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.వానలు ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీగా వరి నారుమళ్లు నీట మునిగాయి.తిరువూరు,నందిగామ, మైలవరం నియోజకవర్గాల్లో వాగులు పొంగుతున్నాయి,ఎన్టీఆర్ జిల్లాలో కట్టలేరు. వైరా, మున్నేరు,పాలేరు వంటి కృష్ణానది ఉపనదులు పొంగుతున్నాయి. కంచికచర్ల సమీపంలో మున్నేరుపొంగిచెవిటికల్లు రోడ్డుమీదకురావడంతో ఆ దారిలో రాకపో ≫2



చింతూరువద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి నది



## సంక్షేమ హాస్టళ్లు డిజిటల్

### కలెక్టర్లు హాస్టళ్లను పర్యవేక్షించాలి : సిఎం జగన్

**విజయవాడ,జులై26.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని సంక్షేమ వసతిగృహాల్లో పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు.ఈ అంశంలో చేపట్టిన పనులన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను ఆధునీకరిస్తున్నారు.వీటన్నింటిని డిజిలైటేషన్, కంప్యూటర్లు సదుపాయం కల్పిస్తున్నారు. ఈ దిశలో సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి అధికార యంత్రాంగం కార్యచరణను చేపట్టింది. కొత్తరూపం కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అన్ని విధాలు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికబద్ధంగా ప్రణాళికా యుతంగా కార్యచరణ చేపడుతుంది. ఆధునీకమైన రీతిలో సంక్షేమ హాస్టళ్ల గదుల్లో సదుపాయాలు,టాయిలెట్‌ల సౌకర్యం అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. ఈ సదు ≫2



## సీమ ప్రాజెక్టులు రద్దుచేసిన జగన్

### ఇరిగేషన్ ప్రాజెక్టులపై చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

**అమరావతి, జులై 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర చరిత్రంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం జగన్ రాయలసీమకు చేశారని, జగన్‌రెడ్డి ముమ్మాటికీ రాయలసీమ ద్రోహి అని అనటానికి ఆ ప్రాంతంలోని ప్రాజెక్టుల్లో నాలుగేళ్లలో జరిగిన పనులే నిదర్శనమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. జగన్ పోవాలి సీమలో సిరులు పండాలని అన్నారు. ఒళ్లు చించుకుని నోటికొచ్చినట్టు మాట్లాడటం కాదని, సీమకు చేసిన అన్యాయంపై సమధానం చెప్పాలనిఅన్నారు.. కరువుప్రాంతాన్ని కరువు ప్రాంతంగా చూడకుండా, కులాలు, ≫10





విశాఖపట్నంలో భారీవర్షాలకు చెరువులను తలపిస్తున్న రోడ్లు


బుట్టాయగూడెం మండలం కెఆర్‌పురంలో రహదారిపై పొంగి ప్రవహిస్తున్న తూర్పు కాలువ


నందిగామ ఆర్టీసి బస్టాండ్‌లో భారీగా చేరిన వరదనీరు

# కుండపోత

>> కలు నిలిచిపోయాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి 7400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆనకట్టకు భారీగా వరద నీరు వచ్చిచేరుతుంది. జిల్లాలో వత్సవాయి, పెనుగంచి ప్రోలు శివారుల్లో మున్నేరు పొంగిపొర్లుతుంది. వత్సవాయి మండలం పోలంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి పెరుగుతుంది.ఉమ్మడి గోదావరి జిల్లాలో గోదావరి నది ఉప్పొంగుతుంది. అల్లూరి,ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా నేడు భారీ వర్షాలు కురవవచ్చునని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. విజయవాడ నగరంలో వర్షం భారీగా కురుస్తుంది.నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో వాననీటిలో మునిగి ఉన్నాయి, కార్ల్‌మార్క్స్, మహాత్మాగాంధీ రోడ్డు క్రాస్ వద్ద అక్కడ వాన నీరు రోడ్డు మీదకు చేరుతుంది.రాష్ట్రంలో గుంటూరు, విశాఖ, ఏలూరు. కాకినాడ, శ్రీకాకుళం, భీమవరం,రాజమండ్రి నగరాలపై వర్షం ప్రభావం కన్పించింది.

# మచిలీపట్నంలో మహిళా డాక్టర్ హత్య

**విజయవాడ,జులై26,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నం నగరంలో పిల్లల వైద్యనిపుణురాలుగా మంచి గుర్తింపు ఉన్న ముచ్చెర్ల రాధ హత్యకు గురయ్యారు.డాక్టర్ రాధ,తన భర్త డాక్టర్ ఉమామహేశ్వరరావుతో కలిసి నగరంలోని జవ్వారుపేట జంక్షన్‌లో నివాసముంటున్నారు.అక్కడే చిన్నపిల్ల వైద్యశాలను నిర్వహిస్తున్నారు.గత రాత్రి ఆమెను గుర్తు తెలియని దుండగులు గొంతు కోసి అతికిరాతకంగా హత్య చేసారని బుధవారం ఎస్పీ రవి ప్రకాష్ తెలిపారు.మంగళవారం రాత్రి ఆస్పత్రిలోని కిందిఅంతస్తులో ఓపీ(ఆవుట్ పేషెంట్)ను చూస్తున్నారు.తన భర్త ఎంతకు కిందకు రాకపోవడంతో ఫోన్ చేసారు.ఆయినప్పటికి ఆమె స్పందించలేదు.


హత్యకు గురైన ముచ్చెర్ల రాధ (ఫైల్)

ఉమామహేశ్వరరావు మొదటి అంతస్తుకు వెళ్లి చూడగా, తల,గొంతు భాగంలో తీవ్రగాయాలతో రాధ రక్తపు మడుగులో పడి ఉంది.దీంతో వెంటనే ఆయన పోలీసులను ఫిర్యాదు చేసారు.ఇంట్లో కారంపొడి చల్లి ఉండటంతో పాటు, రాధ ఒంటిపై ఉన్న బంగారు నగలు అపహరణకు గురయ్యాయని చెప్పారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్‌టీం సాయంతో ఆధారాలు సేకరించే ప్రయత్నం చేసారు.నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారన్నారు.ఘటన స్థలానికి క్లూస్ టీమ్ చేరుకుంది.డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు.ఇందుకు సంబంధించి ఆధారాలు సేకరిస్తున్నా రన్నారు,హత్య జరిగిన ప్రదేశాన్ని ఎస్పీ రవి ప్రకాశ్,డీఎస్పీ మాధవరెడ్డిలు పరిశీలించారు. ఇంటికి సమీపంలోని సీసీ పుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు

# సంక్షేమ హాస్టళ్లు డిజిటల్

>>పాయాలతో పాటుగా హస్టళ్లలో డిజిటలైజేషన్,విద్యార్ధులకు ఉపకరించే రీతిలో కంప్యూటర్లు ఏర్పాటు చేసే దిశలో ఆలోచన చేస్తుంది. సమాచార,ప్రజాసంబంధ వ్యవహారాలశాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో వసతి గృహాల్లో అన్ని మెరుగైన పరిస్థితులుండాలనే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది,ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు. సంక్షేమ హస్టళ్ళ కీలకంగాను,వివిధ అభివృద్ది కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హస్టళ్లను అభివృద్ది చేయాలనుకుంటుంది. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బీసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హస్టళ్లలో 4,84,862 మంది విద్యార్ధులున్నారని అధికారుల నివేదికలను అనుసరించిన సమాచారం. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు జరుగుతున్నాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మకమార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు నాడు-నేడులో భాగంగా హస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

అన్ని హస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్ధులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మారాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న విద్యాకానుకను హస్టల్ విద్యార్ధులకు కూడా అందజేయాలి. కాబట్టి హస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరాలపై పూర్తి అధ్యయనం,అవగాహన ఉండాలన్నారు. అక్కడ మంచి వాతావరణం,మంచినీటి వసతి,టాయిలెట్స్,మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు కచ్చితంగా ఎప్పటికప్పుడు హస్టళ్లకై అప్డేట్ సమాచారాన్ని తీసుకోవాలన్నారు.ఇందుకు సంబంధించి సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్లకు ఒక షెడ్యూల్ నిర్ణయించుకుని హస్టళ్లపై ఆకస్మిక దాడులు చేయాలన్నారు.

అవసరాన్ని బట్టి హస్టళ్లలో నిద్రచేయాలన్నారు.హస్టల్స్‌లో వైద్య సదుపాయాలు విషయంలో అధికారులు పూర్తి శ్రద్దపట్టాలన్నారు.విధిగా ఆరోగ్యకార్యకర్తలు సంక్షేమ వసతి గృహాలకు వెళ్లి వైద్యపరీక్షలు అందించాలన్నారు.బి-12 వంటి విటమిన్‌లు అందించాలన్నారు.కీలకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు విధిగా హస్టల్స్‌కు నిర్దేశిత ప్రణాళికను అనుసరించి వెళ్ళాలన్నారు.అదే విధంగా ప్రతి సంక్షేమ హస్టల్స్‌లో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలన్నారు.హస్టల్స్ వాతావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు.విద్యార్ధుల ఆరోగ్యస్థితిగతులపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలన్నారు.

# అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ అనుమతి

>> మధ్యాహ్నం 12 గంటల తర్వాత సమావేశమైన లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. అవిశ్వాస తీర్మానాన్ని గగోయ్ సభలో ప్రవేశపెట్టారు. అందుకు స్పీకర్ స్పందిస్తూ త్వరలో చర్చ, తేదీ, సమయాన్ని వెల్లడించనున్నట్లు చెప్పారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమే అని కేంద్రం అంటోంది. కానీ చర్చను తీసుకురావడం లేదని కాంగ్రెస్ ఎంపి కె సురేశ్ తెలిపారు. ప్రధాని మోడీ సభకు రావడం లేదని, ఆయన తన ఛాంబర్‌లో కూర్చుంటున్నారని, కేవలం మీడియాతో మాత్రమే మాట్లాడుతున్నారని ఎంపి సురేశ్ ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తమ వద్ద కావాల్సిన సంఖ్యాబలం ఉందన్నారు. బిఎస్పీ ఎంపి మాలూక్‌నగర్ లోక్‌సభలో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానంపైచర్చిస్తామన్నారు. మణిపూర్‌పై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. సిఎంను మార్చాలని డిమాండ్ చేశామన్నారు. రాజస్థాన్‌లో దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల గురించి కూడా చర్చించాలన్నారు.

మణిపుర్ అంశంపై పార్లమెంట్‌లో విపక్షాల ఆందోళన కొనసాగుతోంది. మణిపుర్‌పై ప్రధాని మోడీ మాట్లాడాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపిలు నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళన నడుమ లోక్‌సభను స్పీకర్ బుధవారం ఉదయం వాయిదా వేశారు. ప్రధానమంత్రి పార్లమెంటును గౌరవించాలి. ఇది రాష్ట్రపతి పాలన కాదు, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లోక్‌సభ స్పీకర్ ఆమోదించిన అవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం మాట్లాడారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు విప్ జారీ చేశాయి. లోక్‌సభ ఎంపిలు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని విప్‌జారీ చేశారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుకు వ్యతిరేకంగా ఓటేయాలంటూ విప్‌లో పేర్కొన్నారు. మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో నెలకొంటున్న గందరగోళంపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జునఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ప్రధాని మోడీ వచ్చి మాట్లాడమని మేం కోరుతున్నాం. ఆయన మౌనం ఆయన ప్రతిష్టకే భంగం కలిగిస్తుంది. దేశ ప్రజలకు మేం కట్టుబడి ఉన్నాం. అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ప్రధాని మోడీ గైర్హాజరు విపక్ష సభ్యులు నిలదీయడంతో సభలో గందరగోళం నెలకొనగా లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. బిఆర్ఎస్ ఎంపిల అవిశ్వాస తీర్మానంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సంతకం చేశారు. రాజ్యసభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జునఖర్గే మైక్‌ను ఆపేశారంటూ ప్రతిపక్షాలు నిరసనకు దిగాయి. మైక్ ఆపేయడం వల్ల తన ఆత్మగౌరవం దెబ్బతిందని వాదించారాయన. అయితే తాను మైక్ ఆపలేదని చైర్మన్ ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. అయినా ఆ వివరణతో ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి చెందక నిరసన కొనసాగిస్తున్నారు. రాజ్యసభలోనూవిపక్షాల మొండిపట్టు. మణిపూర్‌పై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మణిపైర్ పరిస్థితులపై ప్రధాని మోడీ స్పందించాలని బిఆర్ఎస్ ఎంపిలు డిమాండ్ చేశాయి. లోక్‌సభలో ఎన్డీయే కూటమి బలం 330, ఇండియా కూటమి బలం 141, ఏ కూటమిలో లేని మరో 64 మంది ఎంపిలు. ఆరు ఎంపి స్థానాలు ఖాళీ ఉన్నాయి. అవిశ్వాస తీర్మానంపై 50 మంది ఎంపిలు సంతకం చేశారు. వీగిపోతుందని తెలిసికూడా. అవిశ్వాసంతో మణిపూర్ అంశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చే దిశగా విపక్షకూటమి ప్రయత్నిస్తోంది.మణిపూర్ అంశంపై విపక్ష కూటమి ప్రభుత్వంపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రధాని చర్చకు రావాలన్న డిమాండ్‌కు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:26/07/23

| DAY - SINGAM SERIES Dr No:197 | DAY - KUIL SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 965830 | 1st Prize Rs.100000/- 253459 |
| 2nd Prize Rs.7000/- 37358 | 2nd Prize Rs.7000/- 16405 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08020 15746 23397 42944 45683 | 01346 10403 18242 43523 58854 |
| 45963 64446 85633 89789 90962 | 62672 67535 84444 90639 91827 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0453 0477 2704 3186 4367 5268 5505 | 1046 1282 1864 1880 5105 5506 6045 |
| 8160 9037 9875 | 6193 7565 9984 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1237 1820 2104 3180 5779 7124 7600 | 0529 1561 3217 4666 6467 6948 7362 |
| 8205 8936 9960 | 7598 8000 9387 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0245 1572 3406 4525 6436 8474 9635 | 0223 1188 2230 3210 5613 7224 8704 |
| 0320 1789 3420 4588 6498 8560 9650 | 0388 1201 2289 3400 5730 7289 8776 |
| 0361 1812 3480 4611 6601 8591 9733 | 0496 1231 2650 3498 5912 7299 8959 |
| 0386 1823 3533 4702 6611 8660 9764 | 0543 1298 2662 3546 6170 7373 8998 |
| 0494 2093 3705 4781 6837 8867 9806 | 0558 1314 2847 3695 6302 7417 9021 |
| 0627 2144 3737 4788 6840 8893 9872 | 0596 1393 2851 4178 6468 7447 9133 |
| 0711 2227 3873 5048 6985 8932 9897 | 0663 1674 2889 4320 6516 7458 9465 |
| 1309 2327 3877 5329 7429 8939 9908 | 0865 1717 2915 4322 6565 7597 9670 |
| 1330 2582 3916 5342 7545 8963 9910 | 0894 1754 2920 4359 6618 7631 9685 |
| 1331 2707 3962 5442 7603 9016 9953 | 0944 1775 3000 4376 6786 7721 9779 |
| 1407 3014 4178 5466 7615 9054 | 0948 2058 3021 4405 6955 7764 |
| 1420 3016 4187 5787 7754 9117 | 1068 2097 3074 4483 7005 7784 |
| 1466 3071 4273 5826 7978 9297 | 1096 2139 3116 4720 7026 7870 |
| 1502 3072 4396 5829 8159 9369 | 1138 2167 3165 5276 7047 8145 |
| 1556 3216 4409 6348 8164 9428 | 1143 2198 3180 5458 7145 8363 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:26/07/23

| DAY - ROSA SERIES Dr No:197 | DAY - DEAR SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.100000/- 594593 | 1st Prize Rs.100000/- 193428 |
| 2nd Prize Rs.7000/- 25617 | 2nd Prize Rs.7000/- 52605 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12518 39334 46287 50507 56979 | 01090 14444 17014 49468 50234 |
| 61998 78425 80789 86859 89032 | 69397 71824 71920 74491 90484 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0040 0504 0923 2577 3606 4232 4751 | 0006 0419 0714 1674 2421 2665 3634 |
| 5136 6453 6526 | 4638 5203 8574 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0006 1917 2653 3547 4396 4890 7637 | 1360 3998 4026 4063 4350 4960 6417 |
| 7897 9013 9644 | 8126 8256 8828 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0127 1778 4037 5580 6507 7604 9224 | 0007 1387 2640 4989 6680 7847 9047 |
| 0137 1907 4055 5703 6582 7646 9239 | 0105 1577 2710 5131 6685 7851 9144 |
| 0188 2563 4111 5751 6835 7675 9348 | 0115 1591 2842 5160 6879 7903 9255 |
| 0280 2695 4120 5800 6852 7691 9387 | 0215 1854 2858 5298 6909 7968 9302 |
| 0518 2722 4239 5890 6929 7766 9397 | 0297 2003 2965 5583 6934 8222 9335 |
| 0631 2906 4248 5892 7033 7843 9572 | 0330 2058 2971 5710 6962 8223 9378 |
| 0688 2989 4714 5980 7135 8041 9648 | 0394 2071 3139 5750 7036 8368 9587 |
| 0756 3037 4862 6090 7247 8194 9752 | 0423 2077 3300 5789 7272 8386 9791 |
| 0775 3052 4884 6095 7336 8231 9783 | 0450 2151 3469 5826 7331 8516 9828 |
| 0930 3281 4930 6134 7338 8316 9809 | 0700 2262 3503 5974 7351 8619 9998 |
| 1003 3402 5006 6199 7399 8387 | 0744 2272 3534 6034 7517 8808 |
| 1084 3587 5238 6290 7440 8819 | 1049 2337 4037 6057 7522 8819 |
| 1235 3659 5377 6356 7544 8830 | 1281 2488 4354 6066 7559 8841 |
| 1567 3832 5406 6456 7587 9150 | 1342 2494 4800 6483 7675 8897 |
| 1574 3840 5541 6459 7597 9218 | 1345 2495 4850 6585 7778 9021 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:26/07/23

| DAY - THANGAM SERIES Dr No:197 | DAY - VAIRAM SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.100000/- 738176 | 1st Prize Rs.50000/- 417385 |
| 2nd Prize Rs.7000/- 30713 | 2nd Prize Rs.7000/- 42608 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01604 04267 06162 15528 18322 | 29783 35077 48632 64163 79350 |
| 27993 48446 75609 89752 99671 | 84454 90972 91788 96409 97416 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1417 2689 3278 3972 4388 6118 7579 | 1857 2556 4799 4819 6109 6399 6747 |
| 7761 8195 9921 | 7379 8046 8126 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0199 1226 1853 2605 2643 3251 4913 | 0595 0845 2819 3299 4124 5365 5409 |
| 8116 9746 9879 | 5987 6427 8651 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 1190 2683 4221 6202 7973 9315 | 0206 2342 3522 4884 6449 7793 9088 |
| 0208 1244 2805 4243 6261 8048 9348 | 0330 2372 3546 4897 6504 7798 9196 |
| 0209 1367 2821 4504 6330 8300 9525 | 0598 2398 3637 4903 6652 7827 9398 |
| 0269 1369 2870 4655 6450 8306 9574 | 0795 2400 3765 4960 6703 7909 9553 |
| 0389 1412 2878 4664 6665 8375 9604 | 1043 2698 3780 4979 6713 7956 9574 |
| 0543 1424 3061 4836 6803 8677 9609 | 1104 2745 3852 5065 6715 7976 9580 |
| 0654 1464 3077 4900 7030 8693 9638 | 1109 2800 3941 5194 6802 8272 9611 |
| 0682 1487 3142 4959 7065 8776 9806 | 1596 2936 3980 5200 6819 8311 9760 |
| 0772 1602 3236 5001 7110 8812 9820 | 1760 3023 3998 5610 7311 8411 9911 |
| 0854 1683 3315 5225 7128 8986 9904 | 1793 3072 4017 5611 7497 8628 9997 |
| 0868 1837 3454 5429 7625 8993 | 1871 3136 4058 5884 7570 8662 |
| 0870 1935 3590 5906 7629 9071 | 1873 3158 4135 6006 7581 8827 |
| 1048 2231 3593 6002 7744 9153 | 1935 3271 4274 6086 7711 8879 |
| 1096 2678 3868 6057 7762 9242 | 1990 3296 4446 6142 7722 9070 |
| 1109 2681 4105 6194 7924 9265 | 2102 3460 4625 6421 7734 9085 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:26/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:197 | DAY - MANI SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 792172 | 1st Prize Rs.50000/- 943696 |
| 2nd Prize Rs.7000/- 94543 | 2nd Prize Rs.7000/- 08967 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09042 38200 62210 64499 73131 | 21164 40626 43220 48768 63880 |
| 76986 78433 79795 86399 94036 | 80079 80302 87898 91106 93643 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2493 3270 3481 4092 5947 6301 6451 | 0379 1459 4322 4449 4502 5511 6024 |
| 6741 8849 9626 | 6784 8815 9619 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0770 0924 2877 3055 5106 6718 6912 | 0684 2908 3438 4161 5460 6003 6955 |
| 9441 9477 9786 | 7173 8867 9786 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0063 1445 3011 4509 6274 8022 9002 | 0038 1465 3250 4526 5913 6780 8726 |
| 0210 1597 3053 4574 6444 8123 9035 | 0130 1682 3299 4633 5918 7018 9173 |
| 0282 1616 3144 4882 6595 8146 9184 | 0170 1835 3414 4846 5996 7040 9198 |
| 0432 1754 3152 4960 6656 8155 9230 | 0233 1889 3419 4874 6450 7051 9301 |
| 0846 1920 3332 5043 6785 8269 9269 | 0486 1895 3476 4927 6460 7391 9417 |
| 0977 2084 4052 5119 6836 8475 9493 | 0530 1936 3502 5231 6481 7431 9624 |
| 0981 2241 4109 5213 6860 8643 9522 | 0607 2257 3513 5366 6533 7490 9633 |
| 1037 2503 4110 5458 6870 8673 9590 | 0637 2328 3771 5426 6561 7971 9644 |
| 1118 2512 4153 5483 6883 8681 9817 | 0662 2436 4097 5440 6576 8030 9861 |
| 1158 2559 4208 5577 7138 8747 9842 | 0803 2491 4177 5452 6602 8079 9999 |
| 1200 2604 4252 5689 7146 8775 | 0929 2669 4264 5554 6607 8097 |
| 1262 2855 4298 5821 7167 8839 | 1136 2759 4328 5583 6655 8198 |
| 1298 2942 4308 6156 7422 8873 | 1297 2886 4401 5653 6703 8258 |
| 1312 2944 4340 6182 7444 8965 | 1426 3045 4431 5707 6711 8266 |
| 1423 2978 4438 6217 7805 8975 | 1456 3144 4471 5751 6768 8670 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:26/07/23

| DAY - KUMARAN SERIES Dr No:197 | DAY - VISHNU SERIES Dr No:197 |
|---|---|
| 1st Prize Rs.50000/- 633928 | 1st Prize Rs.50000/- 846577 |
| 2nd Prize Rs.7000/- 48112 | 2nd Prize Rs.7000/- 54686 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19401 26182 40130 43896 61663 | 20030 20597 33886 34342 37773 |
| 72641 74990 82178 85913 88886 | 38189 39292 60926 68237 88497 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1906 1935 2169 3414 3918 4089 5855 | 2658 3430 3673 4066 5277 6168 6560 |
| 7273 7710 9076 | 7706 9784 9871 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1643 2409 3381 4627 5062 5680 5828 | 0646 2144 2202 3353 4307 6439 7108 |
| 6083 6251 6360 | 7130 9324 9789 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1133 2597 4762 6634 7298 8592 | 0019 1858 3035 3911 5118 6782 8735 |
| 0127 1182 2619 4863 6724 7383 8646 | 0038 1864 3144 3996 5191 6817 8865 |
| 0218 1272 3016 4911 6796 7518 8675 | 0123 1889 3211 4122 5198 6871 9101 |
| 0224 1430 3056 5023 6834 7618 9188 | 0169 1893 3212 4188 5439 7242 9179 |
| 0528 1568 3191 5118 6884 7689 9397 | 0198 2120 3219 4190 5463 7456 9281 |
| 0538 1753 3261 5247 6908 7722 9508 | 0254 2266 3268 4200 5610 7560 9344 |
| 0610 1881 3354 5345 6919 7802 9740 | 0559 2483 3347 4205 5708 7590 9528 |
| 0659 2041 3805 5357 6960 7909 9795 | 0578 2527 3349 4245 5985 7869 9668 |
| 0717 2049 3914 5394 6966 7995 9910 | 0594 2710 3424 4326 6094 8149 9928 |
| 0792 2104 4290 5460 6978 8028 9950 | 0595 2715 3515 4389 6210 8235 9975 |
| 0851 2255 4320 5506 7047 8045 | 0900 2734 3567 4631 6227 8357 |
| 0948 2345 4461 5812 7061 8057 | 1233 2743 3728 4714 6270 8480 |
| 1051 2357 4463 5822 7122 8143 | 1599 2823 3786 4844 6496 8533 |
| 1090 2378 4549 5988 7164 8216 | 1762 2834 3818 4874 6612 8534 |
| 1118 2400 4550 6058 7216 8416 | 1848 2964 3879 4972 6726 8676 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:26/07/23

| SWARNALAXMI SERIES Dr No:197 | DAY - LION SERIES Dr No:56 |
|---|---|
| 1st Prize Rs.50000/- 672117 | 1st Prize Rs.50000/- 647677 |
| 2nd Prize Rs.7000/- 26827 | 2nd Prize Rs.7000/- 58872 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15606 26514 48129 59149 59932 | 14342 25266 36350 36818 47224 |
| 61314 72408 72735 83219 94856 | 58249 69589 71644 82715 93513 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0972 1171 1542 1545 1561 3913 5728 | 0488 3854 4224 5707 6492 6838 7125 |
| 6849 7575 9584 | 7195 7380 9112 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0938 1723 2390 3594 4063 4729 6275 | 0041 0306 3714 4092 4121 4135 5789 |
| 8469 8497 9257 | 6294 7128 9607 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0185 1588 3265 4764 6558 7473 9223 | 0022 1649 2899 4563 5680 7105 8813 |
| 0250 1633 3355 5258 6561 7489 9245 | 0044 1688 3244 4779 5693 7140 8855 |
| 0353 1725 3484 5445 6645 7490 9277 | 0227 1700 3316 4847 5695 7241 9045 |
| 0395 1815 3528 5469 6649 7625 9523 | 0491 1821 3380 4862 5714 7397 9177 |
| 0552 1847 3561 5493 6656 7692 9524 | 0510 2006 3609 5061 5881 7433 9380 |
| 0663 1961 3672 5524 6834 8114 9583 | 0632 2026 3683 5077 5966 7502 9755 |
| 0733 1975 3701 5736 6919 8205 9635 | 0753 2153 4138 5089 6049 7559 9867 |
| 0786 1979 3837 5939 6980 8290 9646 | 0809 2165 4158 5119 6122 7844 9912 |
| 0811 2554 4148 6193 7007 8335 9938 | 0834 2361 4285 5140 6176 8284 9915 |
| 1119 2644 4364 6254 7040 8383 9992 | 0894 2430 4366 5141 6328 8302 9964 |
| 1174 2779 4389 6318 7138 8701 | 1093 2460 4427 5395 6429 8444 |
| 1215 2809 4417 6470 7172 8952 | 1137 2530 4456 5604 6472 8465 |
| 1233 2839 4649 6476 7306 9041 | 1492 2664 4490 5620 6558 8745 |
| 1290 2880 4703 6490 7374 9068 | 1498 2671 4500 5632 6931 8753 |
| 1454 3228 4721 6539 7406 9122 | 1525 2831 4510 5656 6994 8782 |

# గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం


## పొంచి ఉన్న మరో అల్పపీడనం

## నీటమునిగిన భద్రాచలం-కూనవరం రహదారి

**చింతూరు జులై26 ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కుండపోతగా వర్షం కురుస్తుంది.దాంతో గోదావరి-శబరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. భద్రాచలంవద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 48 అడుగులు దాటగా చింతూరు వద్ద శబరినది నీటిమట్టం 33 అడుగులు దాటింది. గత వారం రోజులుగా గోదావరి-శబరి నదుల్లో వరద ఉధృతి దోబూచులాడుతుండగా తాజాగా గత రాత్రి నుండి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుంభ వృష్టితో గంటల వ్యవధిలో గోదావరి-శబరి నదుల్లో 3అడుగులు మేర వరద ఉధృతి పెరగటం గమనార్హం. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనంతో పాటు మరో అల్పపీడనం పొంచి ఉన్నట్టు వాతావరణ శాఖ సూచిస్తుంది.భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి నీటి మట్టం ఉండటంతో భద్రాచలం-కూనవరంల మధ్య రహదారి నీట మునిగింది.గంటల వ్యవధిలో గోదావరి-శబరి నదుల్లో మూడు అడుగులు మేర పెరగటంతో ముంపుప్రాంతాల్లో అలజడి మొదలైంది. గత ఏడాది పరిస్దితి పునరావృతం అవుతుందేమోనన్న భయం లోతట్టు ప్రాంతాల ప్రజల గుండెల్లో రైళ్ళు పరుగెట్టిస్తుంది.గోదావరి,శబరి ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సాల్లో 86.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఛత్తీస్‌ఘడ్‌లో భారీ వర్షాల కారణంగా చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగటంతో దాదాపు 25గేట్లను ఎత్తి సుమారు 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి వదులుతున్నారు.దాంతో భద్రాచలం-చర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఈ ఏడాదిలో తాలిపేరు నుండి 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదలటం ఇదె తొలిసారి.తెలంగాణాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం అయ్యారు.తెలంగాణాలోని ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కుంభ వృష్టితో వాగులు,వంకలు పొంగిపోర్లుతున్నాయి.దాంతో భద్రాచలం దగ్గర గోదావరికి వరద ఉధృతితో ఉరకలేస్తుంది.దాదాపు 11లక్షల క్యూసెక్కుల వరద నీరు క్రిందకు వెళ్ళుతున్నట్టు అంచనా వేస్తుంది సిడ్ల్యుసి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం గంట గంటకు పెరుగుతుంది.ఉదయం చింతూరు వద్ద 29 అడుగులు మాత్రమే ఉన్న శబరి గంటల వ్యధిలో నాలుగు అడుగులు పెరిగింది.దాంతో చింతూరు నుండి ఒరిస్సాను కలిపే రహదారి నీటి మునిగింది.చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి మొత్తం వాగులు పొంగి పొర్లుతుండటంతో వంతెనలు మునిగిపోయి రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.ఈ ఏడాది శబరి నది నీటి మట్టం తొలిసారిగా 33 అడుగులు దాటింది.శబరి నది ఎగువ ప్రాంతాలైన ఛత్తీస్‌ఘడ్ లోని సుకుమాలో 87మిల్లీమీటర్లు,మల్కనగిరిలో 49మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సీలేరు ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టితో సీలేరు కాంప్లెక్స్‌లోని జలశయాల్లోకి వరదనీరు వచ్చి చేరుతుంది.దాంతో విద్యుత్ ఉత్పత్తిని రికార్డు స్ధాయిలో ఉత్పత్తి చేస్తున్నారు.ఒక్క సీలేరు కాంప్లేక్స్‌లోని వివిధ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో 99855మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రికార్డును తిరగరాశారు.ప్రస్తుతం సీలేరు నదికి ఎగువ భాగంలో ఉన్న జోలఫూట్ ప్రాజెక్టు పూర్తి స్ధాయి నీటిమట్టం 2750అడుగులు కాగా ప్రస్తుతం 2702 అడుగుల వద్ద పెరుగుతుంది. బలిమేల (ఒరిస్సా) ప్రాజెక్టు పూర్తి స్ధాయి నీటిమట్టం 1510 అడుగులు కాగా ప్రస్తుతం 1464 అడుగుల వద్ద పెరుగుతుంది.సీలేరు డ్యాం పూర్తి స్ధాయి నీటి మట్టం 1360 అడుగులు కాగా ప్రస్తుతం 1341 అడుగుల వద్ద పెరుగుతుంది.డొంకరాయి డ్యాం పూర్తి స్ధాయి నీటి మట్టం 1037 అడుగులు కాగా 960 అడుగుల వద్ద పెరుగుతుంది.ఇది సీలేరు నదిపై ఉన్న ప్రాజెక్టుల్లో పరిస్దితి.ఇక శబరి నది ఎగువ ఉన్న ఇంద్రావతి నదిలో కాస్త వరద ఉధృతి తగ్గినట్టు తెలిసింది. పరిస్దితిని దృష్టిలో పెట్టు కొని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎవరి వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం శ్రేయస్కరం.మరో రెండు రోజులు వర్షాలు ఇలానే కురిసే అవకాశం ఉన్నట్టు వాతవరణ శాఖ హెచ్చరిస్తుంది.

# తోటపల్లి కుడి కాలువకు గండి

**బొబ్బిలి, జులై 26,ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం అలజంగి గ్రామం వద్ద తోటపల్లి ఇరిగేష్‌ప్రోజెక్టు కుడికాలువ గండి పడింది. కాలువ గండి పడడంతో కాలువ క్రిందున్న నారుమడులు కొట్టుకు పోయాయి. దీనితో 50 ఎకరాలు భూమి పంటనష్టం జరిగినట్లు రైతులు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు వద్ద గోడు వినిపించుకొన్నారు.ఆయన గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి నీటిపారుదల శాఖ అధికార్లు, మండల రెవిన్యూ అధికార్లువీటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈకాలువ పటిష్టతకోసం జిల్లా కలెక్టర్, మంత్రిదృష్టికి తీసుకువెల్లితామని అన్నారు. పంటనష్టం కట్టి రైతులు నష్టపరిహారం వచ్చే విదంగా చర్యలుతీసుకోవాలని అన్నారు.సిమెంట్



కట్టడాలే ఇలా గరిపడ్డాదంటే నాసిరం పనులే దీనికి ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. డిఈ కుమార్‌ను వివరణ కోరగా 31.625దగ్గర గండి పడిందని ,గతంలో రేక్ హోల్స్ వల్లగండి పడ్డాదని అన్నారు.ఇప్పుడు లైనింగ్‌వద్ద గండి పడిందని అన్నారు.

## వారం - వర్జ్యం

**27-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
నవమి ఉ.09-59; విశాఖ రా.09-08
వర్జ్యం రా.01-07 ల 02-42
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. పని వత్తిడి అధికంగా ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. వ్యాపారులకు లాభాలు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**తుల:** అన్ని వ్యవహారాల్లో విజయం. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**ధనుస్సు:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** రుణాలు తీరుస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగులకు సమస్యలు ఉంటాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి దిశగా విద్యావిధానం



మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

## విద్యార్థుల అభిరుచికి తగిన సాంకేతిక విద్య

## తిరుపతి ఐఐటిటి డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, జులై 26 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిటిలో విద్యార్థుల అభిరుచికి తగిన విద్యను అందించటమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిదిశగా పయనించేవిద్యావిధానాన్ని రూపొందించినట్లు డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం డైరెక్టర్ సత్యనారాయణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ఒక విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. కొత్తగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఐఐటిటిలో సకల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. పూర్తి స్థాయి తరగతులు, హాస్టల్ సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. జాతీయ స్థాయిలో ఐఐటిటికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావటానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. సహకారం, జ్ఞాన మార్పిడి బహుళ విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే శక్తి వంతమైన, చైతన్యవంతమైన విద్యా, పర్యావరణ వ్యవస్థను రూపొందించటానికి కృషి చేస్తున్నామని వివరించారు.

**2020 ఎన్ఇపి సూత్రాలతో విద్యావిధానం:**
కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్ఇపి 2020 సూత్రాలను స్వీకరించటం ద్వారా, విద్యాసమూహాలను ఏర్పాటు చేయటం ద్వారా విద్యాసంస్థలో విద్యార్థులకు వారు ఎంచుకున్న రంగాలలో రాణించటానికి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనటానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని సమకూర్చటం ద్వారా విద్యార్థులకు సంపన్నమైన విద్యావిధానాన్ని, అనుభవాన్ని అందించుటకు లక్ష్యంగా రూపొందించినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.
తమ సంస్థ ప్రాంతీయ అభివృద్ధికి, సమ్మిళిత విద్యకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర మరియు స్థానిక విశ్వవిద్యాలయాకల సహకారం ద్వారా సంస్థ చురుకుగా ఆంధ్రప్రదేశ్ స్థానిక క్లస్టర్‌గా అభివృద్ధి చెందుతుంది. ఈ చొరవ బోధన, అభ్యాస పద్ధతులను మెరుగుపరచుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని సత్యనారాయణ వివరించారు.

**ఎడ్యుకేషన్ క్లస్టర్ల ఏర్పాటు:**
తిరుపతి ఐఐటిటి విద్యాక్లస్టర్లను ఏర్పాటు చేయటం ద్వారా సమీకృత బోధన, అభ్యాసాన్ని మెరుగుపరచటానికి చురుకైన చర్యలు తీసుకుంటుందన్నారు. తిరుపతి ఐసర్ మధ్య విజ్ఞానం, క్రెడిట్‌లను బదిలీ చేయటానికి విద్యార్థులకు సమగ్ర విద్యా అనుభవాన్ని ప్రోత్సహించటానికి ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ వివరించారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ) మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ డిజైన్ వంటి ఇతర విద్యా సంస్థలతో కూడా ఇలాంటి సహకారాలు చేయబడుతున్నాయని ఆయన వివరించారు. పాఠ్యప్రణాళిక సంస్కరణలతో పాటు పరిశోధన-కేంద్రీకృత అభ్యాసం దూర విద్య అవకాశాలను ప్రోత్సహించటంపై చురుకుగా దృష్టి సారించింది. సెంటర్ ఫర్ స్పాన్సర్స్ రిసెర్చ్ సెల్ స్థాపన పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించే పరిశ్రమ, అంతర్జాతీయ సహకారాలతో సహకారాన్ని సులభతరం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంచే స్పాన్సర్ చేయబడిన ఇండియన్ నాలెడ్జ్ సెంటర్, భారతీయ సైన్స్, టెక్నాలజీ, కళలు, సంస్కృతికి సంబంధించిన ప్రాజెక్టులను చేపడుతుందని వివరించారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు:**
ఐఐటిటి తన విద్యాక్రమాలలో జాతీయ విద్యా విధానం తీసుకురావటానికి అమలు చేస్తున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణరావు వివరించారు. బిటెక్ పాఠ్యాంశాల్లో గణనీయమైన మార్పులు చేసిందని వివరించారు.
ప్రస్తుతం ఐఐటిటిలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు. బిటెక్ ప్రోగ్రామంలో కంప్యూటర్ సైన్స్, మెకానికల్‌ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్‌లతో పాటు ఇన్‌స్టిట్యూట్ అన్ని ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లతో ఎంటెక్, ఎంఎస్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు.
ఎంఎస్‌సి గణితం, భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్రంలో పబ్లిక్ పాలసీల్లో ఎం.ఫిల్ పిహెచ్‌డి అన్ని విభాగాలలో కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు. భారత దేశంలో తిరుపతి ఐఐటిటి(ఏర్పేడు)ని అత్యున్నత విద్యాసంస్థగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు వివరించారు. విద్యార్థులకు ఆకర్షణీయమైన హాస్టల్ వసతి కల్పించినట్లు వివరించారు. రాబోవు రోజుల్లో శివయ్య పాదాల చెంత వెలసిన ఐఐటిటి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నట్లు వివరించారు.



హీట్ షీల్డ్‌లో సింగపూర్ ఉపగ్రహాల అమరిక

# కమ్మర్షియల్ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

## షార్‌లో లాంచ్ రిహార్సల్స్ ప్రారంభం

**శ్రీహరికోట (తడ), జులై 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో పక్కా కమర్షియల్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 30న ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి పంపుతున్నారు. డిఎస్-సార్ శాటిలైట్ ఇందులో ప్రధానమైనది. ఇది కాకుండా వెలాక్స్ ఎఎం, ఆర్కేడ్, స్కూబ్-2, నులియన్, గెలాసియా-2, ఓఆర్‌బి-12 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఉదయం పూట రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి సందర్శకులను ఆహ్వానించారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా పలువురు పేర్లు నమోదు చేసుకున్నారు. పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 58వది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై లాంచ్ రిహార్సల్స్ కొనసాగుతున్నాయి. నాలుగు దశల పిఎస్ఎల్‌వి రాకెట్‌ను ఈ సారి స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో రూపొందించారు. ప్రస్తుతం ఉపగ్రహాలను రాకెట్ శీర్షభాగంలోని హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఈనెల 28న లాంచ్ ఆథరైజేషన్ బోర్డు, మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశాలు నిర్వహించి ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. అయితే ప్రస్తుతానికి 30న ఉదయం 6.30 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా భారత్‌కు లాభాలు ఆర్జించే అవకాశం ఉంది.

# పవన్ పెళ్లిళ్ల కంటే బాబాయ్ హత్య తప్పు

## జగన్‌కు నారాయణ కౌంటర్

**అమరావతి, జులై 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పదేపదే పవన్ కల్యాణ్ మూడు పెళ్లిళ్ల గురించి ప్రస్తావించడం ఆయన సిఎం హోదాను మరిచి మాట్లాడుతున్నట్లు ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మణిపూర్ అల్లర్లకు సంబంధించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హోదాను మరిచి వ్యాఖ్యానాలు చేయడం దురదృష్టకరమని అన్నారు. మూడు పెళ్లిళ్ల కంటే బాబాయ్‌ను చంపడం పెద్ద తప్పుగా ఆయన చెప్పారు. పవన్ కల్యాణ్ ముగ్గురితో కాపురం చేయడ లేదని, విడాకులు ఇచ్చారని ఆయన అన్నారు. వివేకానందరెడ్డి హత్యను పరోక్షంగా ప్రస్తావిస్తూ మూడు పెళ్లిళ్లు చేసుకుంటే జగన్‌కు ఏం సమస్య అని ప్రశ్నించారు. మూడు పెళ్లిళ్లు తప్పా, బాబాయ్‌ని హత్య చేయడం తప్పా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. బాబాయ్‌ను చంపడం తప్పు కాదని జగన్ చెబుతారా అని ఆయన అన్నారు. సిఎం హోదాను మరిచి దిగజారి మాట్లాడటం సరికాదని ఆయన చెప్పారు. రాజకీయపరంగా ఎవరినైనా ప్రశ్నించవచ్చని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని ఆయన జగన్‌కు హితవు పలికారు. రాజకీయంగా విమర్శించడానికి ఏమీ లేకపోవడం వల్ల జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి విమర్శలు చేస్తున్నారని నారాయణ అభిప్రాయపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి ఇటీవల తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ వివాహాల గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. దీనితో నారాయణ ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని చెప్పారు.



## వేంకటేశ్వరస్వామి దయతో ప్రజలు ఆయురారోగ్యాలతోఉండాలి

### మాజీ ఎంపి లగడపాటి

**తిరుమల, జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తెలిపారు. చాలా రోజుల తరు వాత కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చానని, ఉదయం దేవదేవుని దర్శనం చేసుకున్నానన్నారు. దేవుని దర్శనం కోసం వచ్చానని, సన్నిధిలో రాజకీయాలు మాట్లాడబోనని అన్నారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న లగడపాటి రాజగోపాల్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఇష్టదైవం వెంకన్నను దర్శించుకున్నారు.

# 2024లో అధికారం మాదే



బుధవారం ఒంగోలు బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

## కేసులెక్కువ ఉన్నవారికే నామినేటెడ్ పదవులు!

## శాసనసభ సాక్షిగా మా కుటుంబాన్ని అవమానించారు

## ఒంగోలు భారీ బహిరంగసభలో నారా లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. లోకేష్ యువగళం పాదయాత్ర ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు కొనసాగింది. పాదయాత్ర అనంతరం మంగమూరు డొంకలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన భారీ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. కష్టకాలంలో టిడిపి జెండామోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టు కుట్టామని, టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధించిన ఏ ఒక్కరిని ఒదిలిపెట్టనని ఆయన పేర్కొన్నారు. కేసులెక్కువున్నవారే పార్టీ కోసం పోరాడి నట్లని అదికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టంచేశారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ది జైల్ లైఫ్ అని.. నాది కాలేజీ లైఫ్ అని ఎద్దేవా చేశారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రాస్ టిడిపి అయితే..దోపిడికి కేరాఫ్ వైఎస్సార్సీ అని ఆయన ఆరోపించారు. జగన్ చడ్డీలు వేసుకునే టైంలోనే దేశానికి సంక్షేమం పరిచయం చేసింది టిడిపి అని పేర్కొన్నారు. రెండు రూపాయలకే బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు నిర్మించింది దివంగత నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. సెంటుస్థలం పేరుతో 7వేలకోట్లు రూపాయల ప్రజాధనం లూటీ చేసింది జగనేనని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అందరికి ఉచితంగా ఇళ్లు కట్టిస్తానన్నాడని, ప్రస్తుతం అప్పుచేసి ఇళ్లు కట్టకపోతే పట్టా లాక్కుంటున్నాడని ధ్వజమెత్తారు. అమరావతిలో 6నెలల్లో ఇళ్లు కడతానంటున్న జగన్ 4ఏళ్ల 3 నెలల్లో పేదలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు ఎందుకు నిర్మించలేదని ధ్వజమెత్తారు. 5 ఏళ్లలో తమ ప్రభుత్వం పేదవాడికి కట్టిన ఇళ్లు కట్టాలంటే జగన్ వంద జన్మలెత్తాలన్నారు. బాహుబలి సినిమాలో కుంతల రాజ్యాం చూసామని, జగన్ పాలనలో గుంతల పాలన చూస్తున్నామన్నారు. జగన్ రోడ్లపై ఒక్క గుంతకూడా పూడ్చలేదని ఆరోపించారు. రోడ్లపై ఉన్న గుంతల్లో మంచాలు వేసుకుని కొందరు, వరినాట్లు వెస్తూ కొందరు, చాపలు పడుతూ కొందరు నిరసన తెలుపుతున్నారని ఆయన ఆరోపించారు. శాసనసభ సాక్షిగా తన తల్లి భువనేశ్వరి, తన భార్య బ్రాహ్మణిని అవమానించారని, తనను కూడా అనేక సార్లు అవమానించారని, ఆసమయంలో ముఖ్యమంత్రి జగన్ నవ్వుకున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారతిరెడ్డి గురించి, జగన్ ఇద్దరు కుమార్తెల గురించి మాట్లాడాలంటే నిమిషం పట్టదని, వాళ్లని విమర్శిస్తే జగన్ ఇలాగే నవ్వుకుంటాడా అని ప్రశ్నించాడు.
మహిళలంటే తమకు ఎంతో గౌరవమని అది గుర్తుపెట్టుకోవాలని ఆరోపించారు. జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవి ఎందుకు పీకేశడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి అడిగినందుకు పీకేశాడా..లేక అవినీతి హవాలా కుంభకోణాల గురించి పీకేశాడో చెప్పాలన్నారు. జగన్ పాలనలో ఒంగోలుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. ఒంగోలుకు చెందిన కుప్పం ప్రసాద్‌ను వైశ్యకార్పొరేషన్ ఛైర్మన్‌ను చేసి 1000 కోట్లు ఇస్తానని జగన్ ప్రకటించాడని, ఆ నిధులు ఇచ్చాడా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి, ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు. ఒంగోలులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేస్తామని, కొత్తపట్నం రోడ్‌లోని బకింగ్‌హాం కెనాల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలను ఫార్మహబ్బుగా తయారు చేస్తామన్నారు. టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధించిన ఏఒక్కరిని ఒదిలిపెట్టనని లోకేష్ స్పష్టంచేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. జగన్ అదికారంలోకి వచ్చి కులానికో కుర్చి ఏర్పాటుచేసి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. గుండ్లకమ్మను నాశనం చేశారని, ఆ ప్రాజెక్టు ప్రమాదంలో పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో జనార్ధన్ భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలు అభివృద్ధి చేసింది దామచర్ల జనార్ధనేని పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ సభలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వైపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి టిడిపి నాయకులు నారపుశెట్టి పాపారావు, కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 28నుంచి వారణాశిలో చతుర్వేద హవనం



**తిరుమల,జులై 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారణాశి లోని శివాల ప్రాంతంల సమీపంలో ధాట్‌సింగ్ పోర్ట్ వద్ద జులై 28నుండి ఆగస్టు 3వతేదీ వరకు ఎస్వీ ఉన్నత వేదాధ్యయనసంస్థ ఆధ్వర్యంలో శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహిస్తున్నారు. లోకక్షేమం, ఆరోగ్యం, ఐశ్వర్య వృద్ధికోసం అలాగే అతివృష్టి. అనావృష్టి నుంచి ప్రపంచాన్ని కాపాడాలని వేడుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ చతుర్వేద హవనానికి హోమ గుండాలు ఏర్పాటుచేసి, ఏడు రోజులపాటు నాలుగువేదాల్లోని అన్ని మంత్రాలను పఠించి యజ్ఞేశ్వరునికి సమర్పణ చేస్తారు.



## భక్తులకు అందుబాటులోకి అగ్రసేన్ విశ్రాంతి భవనం

**తిరుమల, జులై 26ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో యాత్రికుల వసతి సౌకర్యం కోసం హైదరాబాద్‌కు చెందిన ఓమ్‌ప్రకాశ్ అగర్వాల్, సునీత అగర్వాల్ సంయుక్తంగా నిర్మించిన జగదీశ్ నారాయణి రెస్ట్ హౌస్(అగ్రసేన్)ను బుధవారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. నూతనంగా ఆధునీకరించిన ఈ భవనాన్ని దాతలతో కలసి ఛైర్మన్ యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్ 1)పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డి రామకృష్ణ, విజిఒ బాలిరెడ్డి, గిరిధర్ పాల్గొన్నారు

# ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు



కుమారస్వామి కొండ దృశ్యం

## ఆగస్టు 4 నుంచి ప్రారంభం

**శ్రీకాళహస్తి,జూలై 26 ప్రభాతవార్త:** వచ్చేనెల 4 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెపథ్యంలో ఆగస్టు 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితీ. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్‌తో చర్చించారు. ఆయన వచ్చేనెల 4నుంచి ఉత్సవాలు ప్రారంభమౌతాయని వివరించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు. ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనంతప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని చైర్మెన్ అధికారులను కోరారు. గత ఏడాది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన వెంటనే ఆడికృత్తిక వచ్చిందని ఈ ఏడాది సుమారు నెల వ్యవధి రావటంతో ఇంకా బాగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు వివరించారు.

**ఉత్సవాలతో సందడి:**
'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిప కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సొదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళె వారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజులఉత్సవాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వ హించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి. ఆగస్టు 4 నుంచి ఆలయంలోనూ, 8 నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. తాను ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన తరువాత నిర్వహిస్తున్న ఉత్సవాల్లో జవాబుదారితనంతో మంచి పేరు వస్తుం దన్నారు. అలాగే ఈ ఏడాది ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.

# సకాలంలో కర్ణాటక సత్రాల నిర్మాణం పూర్తిచేయాలి

## అవసరమైన డిజైన్లను అందించండి

## కర్ణాటక మంత్రితో టిటిడి ఇఒ ధర్మారెడ్డి సమీక్ష



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తిరుమలలో నిర్మిస్తున్న సత్రాలను సకాలంలో పూర్తిచేసేందుకు, అవసరమైన డిజైన్లను అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. బ్లాక్ ఎ,బి భవనాలు, కల్యాణమండపంలో గదుల వివరాలతో తయారుచేసిన ప్రణాళికను తెలియజేశారు. 2021 డిసెంబర్ 27వతేదీ 220కోట్ల రూపాయల వ్యయంతో కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక సత్రాల అభివృద్ధి కోసం తిరుమలలో స్థలాన్ని టిటిడికి అప్పగించింది. ఈ భవనంలో మొత్తం 242 గదులతో రెండు బ్లాక్‌లు, 12 డార్మిటరీలు, ఒక కల్యాణమండపం, ఒక సూట్‌బ్లాక్, 86గదులతో పాత బ్లాక్ ఉన్నాయి. తిరుమలలో కర్ణాటక సత్రాల పురోగతిపై బుధవారం ఉదయం కర్ణాటకరాష్ట్ర రవాణా, దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి సిఇ నాగేశ్వరరావు, కర్ణాటక దేవాదాయశాఖ కార్యదర్శి రాజేంద్ర కటారియా, కమిషనర్ డాక్టర్ బసవరాజ్ అధికారుల బృందం, టిటిడి డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, డిప్యూటీ ఇఇ సుధాకర్‌తో కలసి కర్నాటక సత్రాల నిర్మాణం పనుల పురోగతిని వివరించారు.

# కర్ణాటకలో ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదు

## తిరుమలలో కర్ణాటక దేవాదాయశాఖమంత్రి రామలింగారెడ్డి

**తిరుమల, జులై 26, ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటకలో 135మంది ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ళపాటు అధికారంలో ఉంటుందని, మా ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని ఆరాష్ట్ర దేవాదాయశాఖమంత్రి రామలింగారెడ్డి విశ్వాసం వెలిబుచ్చారు. ప్రభుత్వంలో 30మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారనేది బిజెపి కుట్రలో భాగమేనన్నారు. ఫోర్జరీ లేఖను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు సింగపూర్‌కేంద్రంగా కుట్ర జరుగుతోందని డికె వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో బిజెపి నాయకులను ప్రజలు నమ్మలేక కాంగ్రెస్‌ను ఆదరించారన్నారు. కుయుక్తులు చేయడంలో బిజెపి తన గోతిలో తానే పడినచందంగా ఓటర్లు వ్యతిరేకించారన్నారు.
ఇంకా పూర్తిస్థాయి మెజార్టీతో పాలన సాగిస్తున్న అధికార ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని ఆరోపణలు చేయడం, దుష్ప్రచారం చేయడం బిజెపికి తెలిసిన విద్య అన్నారు. బుధవారం ఉదయం అనుచరులతో, దేవాదాయశాఖ అధికారు లతో కలసి తిరుమలకు వచ్చిన కర్ణాటక దేవాదాయ మంత్రి రామలింగారెడ్డి ఆలయం వద్దకు చేరుకు న్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పలు ప్రత్యేక రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల మీదుగా, దక్షిణ మధ్యరైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు వారాంతపు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి కటక్‌కు బయల్దేరే నెంబర్ 07165 ప్రత్యేక ఎక్సప్రెస్ రైలు సర్వీసును సెప్టెంబర్ 26 వరకు పొడిగించారు. అలాగే ప్రతి బుధవారం కటక్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07166 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి జాల్నాకు బయల్దేరే నెంబర్ 07413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ 26 వరకు, ప్రతి ఆదివారం జాల్నా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం జాల్నా నుంచి ఛాప్రాకు బయల్దేరే నెంబర్08651 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి శుక్రవారం ఛాప్రా నుంచి జాల్నకు బయల్దేరే నెంబర్ 07652 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్‌నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి ఆదివారం గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 02576వీక్లీ సూపర్ ఫాస్ట్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 01 వరకు పొడిగించామన్నారు.

వార్త

మాటకేగాని మౌనానికి సాక్షులుండరు.

- ఆల్డస్ హక్స్లీ

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవలయం నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు చేస్తున్నా,ఎందరిపై చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం.ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం, నిర్లక్ష్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలి కాకతప్పదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్యనియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఇవేవీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం జనాభా నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా అదనంగా మూడువందల కోట్లకుపెరుగుతుందని అధికారులఅంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపించే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నదంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో చెప్పనవసరం లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుంటే మరొక పక్క పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు 29 కోట్లు ఉండగా ఇప్పుడది నలభైఐదు కోట్లకుపైగా పెరిగిపోయింది. అయితే ఈ వలసలు ఆపేందుకు ఎన్నో పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్య నివారణకు చేపడుతున్న పథకాలు కూడా ఆశించిన ప్రయోజనాలను చేకూర్చలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయపట్టణ నవీకరణ పథకం (జెఎన్ఎన్‌యుఆర్ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనంకల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాకు అనుగుణంగా అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో ఢిల్లీ, చెన్నై,కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూర్ తదితర నగరాల్లో ఒక ప్రైవేట్‌సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణం గాలినాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది.ముఖ్యంగానగరాల్లో ఎక్కడికక్కడ ఒక పథకం, ప్రణాళిక లేకుండా కాలనీలు విస్తరించడంతోపాటు మురికివాడలు కూడా పెరిగిపోతున్నాయి. ఫలితంగా నగరాల్లో నీటి కాలుష్యంతో పాటు వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని ఆనివేదికలో వెల్లడైంది. చెన్నై, కోల్‌కోతా, ముంబాయిలలో వాహనకాలుష్యం తీవ్రంగాఉంది.తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యానిది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.అక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరినట్లు ఒక సర్వేలో బయట పడింది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది.నిర్మాణ రంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలో వాయుకాలుష్యానికి నీటికాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నగరశివారులో పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలుశుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీపరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాకపోయినా ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒక్క మూసీయే కాదు ఎన్నో చెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనేఉన్నాయి. ఇక హైదరాబాద్‌లోనే కాదు అటు విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర ఆంధ్రప్రదేశ్‌లోని అనేక పట్టణాలతో పాటు తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాల పరిస్థితి కూడాఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా నీటికాలుష్యంతో మనిషి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్నది. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సినస్థాయి కన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాస సమస్యనుంచి కేన్సర్ దాకా అనేక రోగాలబారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలు పంచుకోకపోతే జాతీయ మానవాళి అభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధికార్యక్రమంలో వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

## ప్రజావాక్కు



### అనుమతిలేని డయాగ్నోస్టిక్ సెంటర్లు

శ్రీకాకుళంలో నాణ్యతప్రమాణాలను గాలికొదిలేసి అనేక డయాగ్నోస్టిక్ సెంటర్ ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి.కనీస నిబంధనలు, పూర్తిస్థాయి అనుమతి పత్రాలు,అర్హతా ప్రమాణాలు పాటించకుండానే చాలామంది ల్యాబ్‌లు నిర్వహిస్తూ రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కానింగ్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల్లో స్కానింగ్, రక్త ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఎక్కడా అమలు చేయడం లేదు. కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా రేట్లు వసూలు చేస్తుండడంతోపాటు ఏ పరీక్షకు ఎంతధర చెల్లించాలో కనీసం బోర్డునూ కూడా ప్రదర్శించడం లేదు. ఇక డయాగ్నోస్టిక్ సెంటర్లు గ్రామప్రాంతాలలో కొందరు నకిలీలు లాబ్ టెక్నీషియన్లు చెలామణి అవుతూ అమాయక పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఇక్కడి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గర్భస్థ పిండం తని ఖీలు చేయించుకుంటూ ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయించుకుంటున్నారన్న వార్తలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రైతుకు దళారీ పోటు

రైతుపొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు.దీనితో రైతులు తీవ్రంగానష్టపోతున్నారు.రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంటమీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. రైతులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

### ఎందుకీ బలప్రదర్శన

మా నాయకుడు మోడీ సింహం లాంటి వారని, చాలా బలమైనవారని ప్రతిపక్షాల వారేమోలేళ్లు, దుప్పిలు, గుర్రాలు, జీబ్రాలు, కుక్కల వంటి వారని వీరంతా ఏకమైనా మోడీని ఏమీ చేయలేరని, నరేంద్రమోడీ సింహం లా సింగిల్ లాగానే పోరాడి వారిని ఒడిస్తారని బీరాలు పలికిన వారు ఇప్పుడు 38 చిన్న చితక పార్టీల మద్దతు ఎందుకు తీసుకుంటున్నారు? వారితో కలిసి ఈభారీ బలప్రదర్శన .

-మిథునం, హైదరాబాద్

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి.అనేక కోటలు,బురుజుల కాలగమనంలో కలిసిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్థంభాలు, రామప్పవేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ కట్టడాన్ని ప్రభుత్వం, పురావస్తు శాఖ పునర్నిర్మించాలని అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉన్నది. తక్షణమే శిథిలా వస్థకు చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి దానిని మరమ్మతు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రేషనలైజేషన్ పేరుతో భారీ కోత

రాష్ట్ర ప్రభుత్వం 80వేల ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం అసెంబ్లీలో మార్చి9 ప్రకటించారు. సియం స్వయంగా లెక్కలు చూపెట్టి విభాగాల వారీగా ఖాళీలు వెల్లడించారు. ఈ ఖాళీలు వెంటనే ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. 80వేల ఉద్యోగాల్లో 13,500 ఖాళీలుపాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్నాయని చూపించారు. టీచింగ్ నాన్ టీచింగ్ మోడల్ స్కూల్ పరిధిలో ఈ ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 9400 పోస్టులు, యస్జిటి స్కూల్ అసిస్టెంట్, పిఈటీ, పండిట్ పోస్టులు ఉన్నాయని ఆర్థికశాఖ అనుమతి కోసం ఫైల్‌పంపినారు. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగుసార్లు, తెలంగాణలో మూడుసార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా నాలుగు లక్షలమంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. టీచర్ పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయలేదు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వరంగల్‌జిల్లా

### కఠినమైన చట్టాలు అవసరం

దేశంలో ఏదైనా పెద్ద అత్యాచారం జరగగానే ఒక కొత్త చట్టం తీసుకురావడం అలవాటుగా మారింది.చట్టాలు దేశంలోని హంతకులలో ఎలాంటిభయాన్ని తీసుకురాలేకపోతున్నాయి. మణిపూర్ ఘటన ఎంతటి అమానుష్యమో అందరికి తెలుసు. ఈ క్రమంలో దేశానికి కఠినమైన చట్టాలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకమేనా?

**పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారంలేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు.మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లుమాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది.**

వి.శంకరయ్య

యావత్తు అవశేష ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు గురించి కొన్ని ప్రాంతాల్లో సరైన అవగాహన లేకపోవడం విచారకరమే. ముందు తరాల వారికి అటు ఉత్తరాంధ్ర ఇటు రాయలసీమ జిల్లాలకు గోదావరి నీళ్ల దప్పిక తీర్చే అవకాశం ఉంది. దేశంలో గల పెద్ద నదుల్లో గోదావరి రెండు, మూడు స్థానాలు ఆక్రమిస్తుంది. ఇలాంటి జీవనాడిపై నిర్మింపబడుతున్న పోలవరం ప్రాజెక్టుకు గ్రహణం పడుతుంటే రాజకీయపార్టీలే కాకుండా మేధావులు, కవులు కళాకారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడమే నేటి విషాదం. తమిళనాడులో కేవలం నాలుగైదు జిల్లాలకే పరిమితమయ్యే కావేరీ నదీ జలాల అంశంలో అందరూ ఏకకంఠంతో డిమాండ్ చేశారు.తుదకు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాగా నీటి కేటాయింపులు తన పరిధి కాకున్నా సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది.కాని ఈ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కన్పించడం లేదు. రాజ్యసభలో గతవారం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి షెకావత్ సహాయమంత్రి బిశ్వేశ్వర్ సభ్యుల ప్రశ్నలకిచ్చిన సమాధానాలు పరిశీలిస్తే ప్రత్యేకహోదా దుమ్ములో కలసినట్లే పోలవరం ప్రాజెక్టు గోదావరి వరదలకు కొట్టుకుబోతున్నట్లు భావించాలి. ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని కేంద్ర మంత్రులు ఇచ్చిన సమాధానం ఆంధ్రప్రదేశ్‌కు శరాఘాతమే! పోలవరం ప్రాజెక్టుకు అన్ని వైపుల నుండి సమస్యలు చుట్టుముడుతున్నాయి. నిర్వాసితుల సమస్య క్లిష్టమైనది. ఇప్పటికి జరిగిన హెడ్‌వర్క్స్ పనుల్లో లొసుగులు సరిదిద్దడం సాంకేతికంగా మరీ ఇబ్బందిగా ఉంది. పోలవరం ప్రాజెక్టుకు కీలకమైనవి రెండే. ఒకటి స్పిల్‌వే కాగా రెండవది డయాఫ్రమ్ వాల్. వరదలకు దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ గురించి ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. దీనికితోడు కేంద్రం నిధులు కొసరి కొసరి ఇస్తోంది. రెండవ డిపిఆర్ ఇంతవరకు అధికారయుతంగా ఆమోదించలేదు. పైగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలకు చెంది కోర్టు కేసులున్నాయి. ఈ ఏడు గోదావరికి వరద పోటెత్తుతున్న తీరు పరిశీలించితే నిర్వాసితుల ఘోష భాషకు అందకపోవచ్చు. 2020-21 సంవత్సరాల్లో వచ్చిన వరదలతోనే ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ అనుభవం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు. తొలిదశ అని పేరు పెట్టి కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 5449 కుటుంబాలను తరలించి పునరావాసం కల్పించవలసి ఉంది. పునరావాస కార్యక్రమాలను బట్టి ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ జరగాలి. పునరావాసం ఆలస్యమయ్యే కొద్దీ హెడ్‌వర్క్స్ ఆలస్యమవడమే కాకుండా నిర్మాణ వ్యయం పెరిగి తడిసి మోపెడవుతుంది. ముమ్ముందు వచ్చే వరదలకు నిర్వాసితుల పరిస్థితి అనూహ్యం. ఇది ఒక లెక్క మాత్రమే. దురదృష్టం కొద్దీ వరద మరింతగా వెల్లువెత్తితే పూర్తి రిజర్వాయర్ కాంటూరు 45.72 మీటర్లకు మించి ముంపు ఉండవచ్చు. ఎంతగా సహాయ చర్యలు చేపట్టినా గోదావరి వరద తీరు ఎవరి చేతుల్లోనూ ఉండక పోగా ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే రెడ్ టేపిజంతో వాటిల్లే నష్టం అపారంగా ఉండవచ్చు. సహజంగా ఏ సాగునీటి పథకం చేపట్టినా తద్వారా సర్వం కోల్పోయే మొదటి లబ్ధిదారులు నిర్వాసితులే. కానీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఈ సహజ న్యాయ సూత్రం నిస్సిగ్గుగా ఉల్లంఘించబడింది. ఎవరు మాట్లాడినా హెడ్ వర్క్స్ నిర్మాణ పురోగతి గురించి శాతాల్లో చెబుతుంటారు. కాని నిర్వాసితులు గురించి మాట్లాడరు. ఇక హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటికే నిర్మింపబడిన వివిధ విభాగాల్లో బయటపడిన లొసుగులను ఎలా సరిదిద్దాలో అని పరిశీలించి వెళ్లిన నిపుణులు సూచనలు ఇప్పటికీ ఇవ్వలేదు. స్పిల్‌వేకు దన్నుగా ఉండే గైడ్ బండ్ కుంగిపోయింది. ఎగువ కాఫర్ డ్యాం




నుండి సాధారణ పరిమితులకు మించి సిపేజీ రావడానికి తోడు దిగువ కాఫర్ డ్యాం నుండి వరద ఎగదన్ని హెడ్‌వర్క్స్ నిర్మాణ ప్రాంతమంతా జలమయమైంది. ప్రస్తుతం అనూహ్యమైన వరదలు వస్తే హెడ్‌వర్క్స్ ప్రాంతంలో పనులు చేయడం కుదరదు. కొత్త నిర్మాణాలు అటుంచి దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్ పరిస్థితి అగమ్యగోచరమై ఈ ఏడు గడిచిపోతుంది. 2023 సంవత్సరం పూర్తిగా మల్లగుల్లాలతోనే ముగుస్తుంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు 2024 జూన్‌కు ప్రాజెక్టు తొలి దశ కూడా నిర్మాణ సాధ్యంకాదు. అందుకే రాజ్యసభలో కేంద్ర సహాయ మంత్రి ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి అవుతుందో చెప్పలేమనిచేతులెత్తేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ గతి పట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వ వైఖరి అంతకన్నా రెట్టింపుగా ఉంది. దేశంలో నిర్మింపబడే జాతీయ ప్రాజెక్టులకు కేంద్రం 90శాతం నిధులు ఇవ్వగా ఆయా రాష్ట్రాలు పది శాతం నిధులు సమకూర్చవలసి ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టం మేరకు నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు ఇవ్వాలి. అటవీ పర్యావరణ అనుమతులు కేంద్రమే తీసుకురావడమే కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలి. పైగా ఫలానా సంవత్సరం షెడ్యూల్ రేట్ల ప్రకారం అని కూడా విభజన చట్టంలో లేదు. కానీ కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదించినదని ముద్రవేసి 2013-14 నాటి షెడ్యూల్ రేట్లకే నిధులు ఇస్తామని మొండికేస్తోంది. అదైనా తెగేసి చెప్పదు. అందులోనూ సాగునీటి వ్యయం మాత్రమే భరిస్తానని షరతు పెడుతోంది.పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారం లేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు. మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లు మాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. వాస్తవం ఇదైతే కేంద్ర మంత్రులు తరచూ వచ్చిపోయే నిపుణులు మొదలు కొని రాష్ట్ర నేతల వరకు ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బోనులో నిలబెడుతుంటే నిధులు సమకూర్చకపోవడం, అడిగిన నిధులు కొసరి కొసరి ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చెప్పలేని స్థితిలో ఉన్నారు. ఈ కారణంగానే ఎప్పటికప్పుడు కేంద్రం వేలెత్తి చూపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అచేతనంగా ఉంటోంది. రాజ్యసభలో మంత్రులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే ప్రాజెక్టుకు కీలకమైన రెండవ డిపిఆర్ ఆమోదం గురించి రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు లేదు. ఇది ప్రాజెక్టు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. కేవలం తొలి దశ 41.15 మీటర్ల వరకు పూర్తి చేయడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కోరినట్లు వెల్లడించారు. అదే జరిగితే ప్రాజెక్టులో 92 టియంసిలు మాత్రమే నిల్వ చేయగలరు. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 194.60 టియంసిలు. అంటే లైవ్ కెపాసిటీ 75.20 టియంసిలు గురించి మరచిపోవాల్సి ఉంటుంది. యండిడియల్ లెవల్ 41.15 మీటర్లు కాబట్టి ఆ లెవల్‌లో కుడి, ఎడమ కాలువలకు గ్రావెటీ ద్వారా నీరు తరలించలేరు. కుడి కాలువ సిల్‌లెవల్ 40.242 మీటర్లు. ఎడమ కాలువ సిల్ లెవల్ 40.54మీటర్లు. కాబట్టి ప్రాజెక్టు నిర్మించి ఎత్తిపోతలు పెట్టుకోవలసినదే. గ్రావెటీతో నీళ్ల తరలించడం కుదరదు. ఈ యేడాది గడిచిపోతే రాష్ట్ర ప్రభుత్వం కోరిన నిధులతో కూడా తొలిదశ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాదు.పైగా రేపు ఎన్నికల లోపు నిర్మాణం అసలే కుదరదు. వచ్చే సాధారణ ఎన్నికలలోపు పోలవరం ద్వారా వైసిపి పార్టీ పొందేలబ్ధి ఏమీ ఉండక పోగా ప్రతిపక్షాలకు ప్రచార అస్త్రంగా మిగులుతుందేమో! ●

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

# ఈ సమావేశాల్లో బిసి బిల్లుకు మోక్షం లభించేనా?

కైలసాని శివప్రసాద్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా వెనుకబడిన తరగతి జాతుల జీవితాలలో నామమాత్రపు అభివృద్ధి కూడా మన పాలకులు సాధించలేకపోవడం దురదృష్టకరం. అదే సమయంలో బిసిల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న జనాభాలో బిసిలు 54శాతం ఉన్నారు. అయినా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో బిసిలు ఇప్పటి వరకు కేవలం 14 శాతం మంది మాత్రమే అవకాశాలు పొందడం గమనార్హం. ఆర్టికల్ 46 ప్రకారం విద్యారంగంలో, ఆర్థిక రంగంలో వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వం తగిన ప్రయోజనాలు కల్పించే వెసులుబాటు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచబడింది. అదే విధంగా ఆర్టికల్ 16(4) ప్రకారం, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించే బాధ్యతను కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించబడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు నాలుగు దశాబ్దాల క్రితం రూపొందించిన రిజర్వేషన్లు నేటికీ అమలు చేస్తుండడం గమనార్హం.నాలుగు దశాబ్దాల నుంచి జనాభా మూడింతలు పెరిగినా రాజకీయ రంగంలో గతంలో కన్నా చట్టప్రకారం తెలుగు రాష్ట్రాలు ఇంకా తగ్గించడం బాధాకరం. ఆర్టికల్ 164 ప్రకారం వెనుకబడిన తరగతుల వారి అభ్యున్నతికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయమని రాజ్యాంగంలో పొందుపరిచినా మన పాలకులు గత ఏడు దశాబ్దాలుగా ఈ విషయంపై ఇంతవరకు దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం. ఇటువంటి విషయాలతోపాటు బిసిల జనగణన కొరకు, జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించేబిల్లును పార్లమెంటుఉభయ సభలలో ప్రవేశపెట్టమని రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని బిసిలంతా ముక్తకంఠంతో కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ బిసి కమిషన్‌కు కేంద్రప్రభుత్వం 2018లో చట్టబద్ధత కల్పించింది.





అదే విధంగా బిసి జనగణన, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలు మోడీపై గంపెడు ఆశలుపెట్టుకున్నారు. బిసి జనగణనపై, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్ట డంపై కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం బిసిలను తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తూ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు, దేశంలోని అన్నీ రాజకీయ పార్టీలు ఉభయ సభల్లో తమకు ఉన్న సభ్యులద్వారా తమ గళంగట్టిగా వినిపించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పుడే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం లభించేటట్లు స్పష్టంగా అర్థమవుతుంది. వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలోనే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లకల్పన ప్రైవేట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం గమనార్హం. 35 సంవత్సరాలు బిసిల ఓట్లతో మనుగడ సాధించి ఇప్పటికీ బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగు దేశంపార్టీ ఈ నాలుగు దశాబ్దాల కాలంలో ఏనాడూ బిసిల సమస్యల గురించి పార్లమెంటులో ఉచ్ఛరించిన దాఖలాలు లేవు. తెలుగుదేశం పార్టీ కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే బిసిల గురించి ఉచ్ఛరిస్తూ వారిని ఎన్నికల్లో పావులుగా ఉపయోగించుకున్నట్లు బిసిలకు స్పష్టంగా అర్థమైంది. అందువల్లే బిసిలంతా ఏకపక్షంగా జగన్‌పార్టీతో మమేకమైనట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఏక తాటిపైకివచ్చి బిసిబిల్లు గూర్చికేంద్రంపై ఒత్తిడి తేవలసిన అవశ్య కత అన్ని పార్టీలపైఉంది. బిసి బిల్లుకొరకు పార్లమెంటులో గళం ఎత్తుతున్న పార్టీలకు బిసిలు ఏకపక్షంగా మద్దతు ఇస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. రాజ్యాధికారంతోనే అణగారుతున్న తమ జీవన ప్రమాణాలు పెరుగుతాయని బిసిలు గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే చట్టసభల్లో బిసిరిజర్వేషన్ల బిల్లుకొరకు వెనుకబడిన తరగతుల వారు దశాబ్దాల తరబడి అలు పెరగని పోరాటం చేస్తున్నారు. ఈ బిసి బిల్లును ఉభయసభల్లో ఆమోదింపచేస్తే ఖచ్చితంగా బిజెపి పార్టీకి బిసిలు శాశ్వత ఓటర్లుగా మారుతారానడంలో ఎటువంటి సందేహంలేదు.కనుక నానాటికీ దిగజారుతున్న బిసిల బతుకులకు భరోసా కల్పించేందుకు కేంద్రప్రభుత్వం బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెడతారని ఆశిద్దాం. ●

# మత్స్యకారులకు రాష్ట్రప్రభుత్వం చేయూత

మోటె చిరంజీవి

రాష్ట్రంలో నిండుకుండలా నదులు, చెరువులు, కాలువలు కనబడుతున్నాయి. కాకతీయులు, రెడ్డి రాజులు అందించిన చెరువులు మధ్యతరహా రిజర్వాయర్ల ఆసరాతో తెలంగాణ రాష్ట్రంలోని చెరువులలో మత్స్య పరిశ్రమ దినదినం అభివృద్ధి చెందుతుంది. దీనితో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రతి సంవత్సరం 11 లక్షల టన్నుల చేపల ఉత్పత్తిలో ఐదువేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే కీలక ఆదాయ వనరుగా మత్స్య పరిశ్రమను తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్రంలో మత్స్యసంపద అభివృద్ధికి అద్భుత అవకాశాలున్నాయని గ్రహించిన సిఎం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా చేప పిల్లల పెంపకం, అమ్మకాలు జరిపి నిర్వహణ ఖర్చుపోగా మిగిలిన ఆదాయాన్ని మత్స్యకారులకే అందచేస్తున్నారు. దేశీయంగా ఆహార భద్రతలో మత్స్యరంగం కీలకపాత్ర పోషిస్తూ ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్ వాటా 7.6 శాతం ఉంది. ప్రపంచంలోనే ఇండియా నాలుగో అతిపెద్ద మత్స్య ఎగుమతిదారుగా ఉంది. భారత్‌లో దాదాపు మూడు కోట్ల మంది మత్స్యరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్‌రెండోస్థానంలో నిలుస్తుంది. దేశీయంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఈరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. చేపలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రకృతి విపత్తుల వంటి సమస్యలు మత్స్యకారులనుపట్టి పీడిస్తున్నాయి. అవన్నీ ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర మత్స్య కార్మిక సొసైటీలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పటిష్టమైన ప్రణాళికతో, పకడ్బందీగా మత్స్య పరిశ్రమనుఅభివృద్ధి చేస్తున్నారు. ఇందుకోసం సీనియర్ అధికారులు, బ్యూరోక్రార్టులు, ఆర్థిక శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి, సాధ్యాసాధ్యాలు ఆలోచించి మనకున్న ఆర్థిక వనరులను అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది తెలంగాణ రాష్ట్రం. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఒక భాగంగా ఉన్నప్పుడు సముద్ర తీరం వెంట ఉన్నవారే మత్స్యకారులు అన్నట్లుగా ఉండేది. తెలంగాణపై దృష్టి సాధించకపోగా ఇక్కడి మత్స్యరంగాన్ని ధ్వంసం చేశారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని భూగర్భ జలాలు పెరిగి, ఏ ఊరిలో చూసినా నిండుకుండలా మారాయి చెరువులు. సముద్రతీరం లేకపోయినా కాకతీయులు, రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ గొప్పవరంగా ఉంది.



తద్వారా చేపల పెంపకానికి అద్భుత అవకాశాలు ఉన్నాయి. అప్పట్లో 75వేల చెరువులు ఉంటే అవన్నీ నాశనమై, చివరకు ఇప్పుడు 46,500 చెరువులు మిగిలాయి దేశంలో మరే రాష్ట్రంలో ఇన్ని చెరువులు లేవు. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తీసుకొని 15 నుంచి 16వేల చెరువులను బాగు చేయడం ద్వారా మత్స్య పరిశ్రమ అద్భుత ప్రగతిని సాధిస్తుంది. నాలుగున్నర నుంచి ఐదున్నర వేల కోట్ల రూపాయల విలువ చేసే చేపలను తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్టు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆ లక్ష్యాన్ని కూడా మనం అతి త్వరలోనే చేరుతామని అంటున్నారు. దక్షిణ తెలంగాణలోని జూరాల దగ్గర మొదలు పెట్టుకుంటే శ్రీశైలం, నాగార్జునసాగర్, టెయిల్‌పాండు, పులిచింతల, నల్గొండ జిల్లా మూసి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ కోయిల్ సాగర్, కొత్తగా వచ్చిన సంఘం బండ రిజర్వాయర్, ఉత్తర తెలంగాణ వైపు చూస్తే సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి, ఎల్లంపల్లి, కడెం రిజర్వాయర్, ఆదిలాబాద్‌లో ఉండే అన్ని ప్రాజెక్టులు, ఎల్లంపల్లిలోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్‌మానేరు డ్యాంలు, వరంగల్‌లో పాకాల, గణపురం, రామప్ప లక్నవరం, ఖమ్మంలో లంకసాగర్, వైరా పాలేరు రిజర్వాయర్లు మనకు ఇలా చాలా ఉన్నాయి. మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను చేరవచ్చు. చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడం ద్వారా కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధి జరుగుతుంది. మన రాష్ట్రంలో మామూలుగా వచ్చే సాధారణ చేపల దిగుబడి యేడాదికి లక్ష టన్నుల వరకు ఉంటుంది. చేప విత్తనం వేసి పెంచడం ద్వారా మరో లక్ష టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుంది. భారత్‌లో గత పదేళ్లలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా అంతర్గతంగా ఉన్న జలాల నుంచి సమకూరుస్తున్న మత్స్య సంపద 55 శాతం అధికమైంది. ఆక్వాకల్చర్ విశ్వవ్యాప్తం కావడం దీనికి ప్రధాన కారణం. చేపల్లో కాల్షియం, మినరల్స్, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఆహారంలో వాటి వినియోగం పెరిగింది. వినియోగదారుల అభిరుచి మేరకు మత్స్య సంపదకు వివిధ రూపాల్లో విలువ జోడించి విక్రయిస్తున్నారు. మత్స్యకారుల్లో అధిక శాతం పెద్దగా చదువుకోని వారే ఈ పని చేస్తూ ఉంటారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులు ఇక్కడ ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లి ఉపాధి పొందేవారు. దేశీయంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలుస్తుంది. పశ్చిమబెంగాల్, గుజరాత్, కేరళ, తమిళనాడు తర్వాత స్థానాల్లో నిలుస్తాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కూడా తక్కువేమీ కాదన్నట్లుగా చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రభాగంలో ఉంది. మత్స్యకారులు ప్రకృతి ఆటుపోట్లను తట్టుకుంటూ చేపలు పడితేనే ఆదాయం లేకుంటే నిరాశనిస్పృహలకు గురవుతూ అనిశ్చితితో వారు వారి జీవితాలను వెళ్లదీసుకుంటారు. మత్స్యకార మహిళల్లో చాలా మంది వీధుల్లో తిరుగుతూ చేపలను ఇళ్లముందుకు తెచ్చి విక్రయిస్తున్నారు. అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి టూ వీలర్స్ సబ్సిడీగా ఇచ్చి ఆదుకుంటున్నది. ●



మంత్రి విడదల రజినిని ఆసుపత్రి వద్ద సత్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రఫాని, కమిషనర్ గోవిందరావు, వైసిపి నాయకులు

# గుంటూరు వార్త



# 3న చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రారంభం

**: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని**

**చిలకలూరిపేట, జూలై 26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆగస్టు 3వతేదీన ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని బుధవారం సాయంత్రం ఆసుపత్రిని అధికారులతో సందర్శించిన సందర్భంగా విలేకరులతో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 3వతేదీన ఆసుపత్రి ప్రారంభంతోపాటు రూ 9.5కోట్లతో ఆసుపత్రి ఆవరణలో సిసి రోడ్లు, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చొరవతో చిలకలూరిపేటలో గొప్ప ప్రభుత్వ ఆసుపత్రి రూ18.5కోట్లతో నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. రూ 2కోట్లతో పరికరాలను కొనుగోలు చేసినట్లు వివరించారు. ఇప్పుడు ఆసుపత్రిలో 96మంది సిబ్బంది ఉన్నారని వారిలో 24మంది డాక్టర్లు ఉన్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో అంతా కలసి 20మంది సిబ్బంది మాత్రమే ఉన్నారన్నారు. దశాబ్దాలుగా నియోజకవర్గానికి టిడిపి నాయకులు చేసింద ఏమీలేదన్నారు. 4 సంవత్సరాల కాలంలో చిలకలూరిపేటకు గొప్ప ఆసుపత్రిని తీసుకువచ్చామని మంత్రి ఈ సందర్భంగా వివరించారు. పట్టణంలో లక్షన్నర మందికి పైగా జనాభా ఉన్నారని, జాతీయ రహదారికి ఆనుకొని ఆసుపత్రి ఉందని మంత్రి రజిని తెలిపారు. గతంలో ఎన్నికల ముందు హడావుడిగా 100 పడకల ఆసుపత్రి నిరా ్మణం అంటూ టిడిపి ప్రభుత్వంలో శంకుస్థాపన చేశారన్నారు. ప్రక ్కనే ఓగేరు వాగు ప్రవహిస్తున్నా సరే కనీసం రిటైనింగ్ వాల్ నిర్మించాలనే స్పృహలేకుండా గతంలో పనులు మొదలు పెట్టారని



దుయ్యబట్టారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలించామని కేవలం పునాదులవరకే ఆగిపోయి ఉండటాన్ని చూసి, వర్షం వస్తే భవనంలోకి నీరు వచ్చే పరిస్థితులు గమనించి భవనం బేస్‌మెంట్ లెవల్ పెంచడం, ఆసుపత్రి చుట్టూ రిటైనింగ్ వాల్ ఎర్పాటు చేయడం గురించి తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆసుపత్రి నిర్మాణానికి రూ 9.5 కోట్లు నిధులు విడుదల చేశారని, దానిని కూడా ఈనెల 3వతేదీన శంకుస్థాపన చేస్తామని వివరించారు. అత్యాధునిక వసతులతో భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ 4 సంవత్సరాల కాలంలో అత్యాధునిక వసతులతో 100 పడకల ఆసుపత్రి, 150 కోట్లతో అమృత పథకం, 30 కోట్లతో కేంద్రీయ విద్యాలయం, కొండవీడు కోట అభివృద్ధి, 2 గురుకుల పాఠశాలల నూతన భవనాలు, కనపర్రు వంతెన, ఓగేరు వాగు వంతెన, పసుమర్రు మంచినీటి పథకం, 900 కోట్లతో బైపాస్ నిర్మాణం, ఆటోనగర్ అభివృద్ధి, 500 కోట్ల రూపాయిలతో నియోజకవర్గం పరిధిలో సిసి రోడ్లు, డ్రెయిన్లు, నాడూ, నేడు కింద ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధి, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణ , గ్రామ సచివాలయాలకు నూతన భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, అగ్రిల్యాబ్ నిరా ్మణం ఇలాంటివి చేపట్టటం జరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 4.3 సంవత్సరాలలో రూ2వేల కోట్ల రూపాయిల అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి వివరించారు. టిడిపి కేవలం మాటలకే పరిమితం అయితే మేము అభివృద్ధిని చేతలలో చూపించామని మంత్రి వివరించారు. సంక్షేమ పథకాల ద్వారానే నియోజకవర్గంలో ఇప ్పటివరకు వెయ్యికోట్ల రూపాయిలు నగదును నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా మం త్రి విడదల రజినిని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, వైసిపి నాయకులు విడదల గోపి, వైసిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, ఆసుపత్రి సిబ ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఇవిపి కమీషనర్ వెంకటేష్, ఎపిఎంఎస్ఐడిసి ఎస్ఈ చిట్టిబాబు, డిసి హెచ్ఎస్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# సిటీలో రోడ్ల దుస్థితికి ఎమ్మెల్యే చేతగానితనమే కారణం

**-నందివెలుగు రోడ్డు, పొన్నూరు రోడ్లపై తెదేపా వినూత్న నిరసన**

**గుంటూరు, జూలై 26, ప్రభాతవార్త ప్రతినిధి:** సిటీలో రోడ్ల దుస్థితికి నిరసనగా తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో వినూత్న నిరసనచేపట్టారు. బుధవారం రోడ్లపై మంచం వేసి కూర్చుని వినూత్నంగా నిరసించారు.. గుంటూరు నగరంలోని ప్రధాన రహదారులుగా ఉన్న



నందివెలుగు రోడ్డు, పొనూ ్నరు రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఈ దుస్థితికి కారణంగా ఎమ్మెల్యే ముస్తఫా చేతగానితనమే కారణమని దుయ్యబట్టారు.. నాలుగేళ్ల పాలనలో తట్ట మట్టి కూడ వేయలేని దౌర్భాగ్య పరిస్థితులు ఈ ప్రభుత్వంలోఉన్నాయని నజీర్ విమర్శించారు.. దీనిపై ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుందని అన్నారు. నిత్యం వందలాది బస్సులు, ప్రజల వాహనాలు ప్రయాణంచేసే నందివెలుగు రోడ్డుపై నిత్యం మురుగునీరు, వర్షపునీరు చేరి గుంతల్లో అనేక మంది పడిపోయి గాయాలపాలయ్యారని అన్నారు. ఇంతజరుగుతున్నా అధికార పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోకపోవటం బాధాకరమన్నారు. రానున్న 10రోజుల్లో మరమ్మతులు చేపట్టకుండా ఉంటే ఆర్అండ్‌బి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అనానరు.. కార్యక్రమంలో షేక్ రబ్బానీ, జ్యోతుల జస్వంత్, వజ్జ లక్ష్మి, వాణి చౌదరి, మువ్వా శైలజ, సుజహార్, జమీర్, బొమ్మసాని శ్రీనివాస్, రెహ్మాన్, కొనకళ్ల సత్యం, ఎర్రంశెట్టి గిరి, అతవుల్లాహ్ తదితరులు పాల్గొన్నారు.

# అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**: అడిషనల్ డిజి శంకర్ బాత్రా బాగ్చి**

**విజయవాడ క్రైం, జులై 26, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ నూతన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ సీకారం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ డిజి శంకర్ బాత్రా బాగ్చి అధికారులకు సూచనలు చేశారు. ప్రమాణ సీ ్వకారోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఇతర విఐపిలు, వివిఐపిలు హాజరకవుతారు కావున తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఆయనతో పాటు డైరెక్టర్ ఆఫ్ ప్రొటోకాల్ బాలసుబ్రహ్మణ్యారెడ్డి, సిపి క్రాంతి రాణా టాటా, జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, గుంటూరు జిల్లా ఎస్‌పి అరీఫ్ హాఫీజ్, డిప్యూటీ పోలీస్ కమీషనర్లు విశాల్ గున్ని, వేజెండ్ల అజిత, సబ్ కలెక్టర్ అదితి సింగ్, సిఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, ఎసిపిలు, సిఐలు, రెవిన్యూ ఎలక్ట్రికల్, ఆర్ అండ్‌బి, ఫైర్, కమ్యూనికేషన్, ఐ అండ్ పిఆర్ అధికారులుఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, జులై 26, ప్రభాతవార్త** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్, ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలును మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. భాధ్యతగా అందరూ తమ విధులను నిర్వహిస్తూ ఇంకా మెరుగైన సేవలను అందించి ప్రజలను సంతృప్తి పరచాలన్నారు. ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని, వారి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఈ అసోసియేషన్ హాలును ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని సొంత ఇంటిలా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దీర్ఘ కాలంగా ఉద్యోగుల సమస్యలపై చర్చించుకోడానికి అసోసియేషన్‌కు హాలు లేదని, దాని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్, ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకురాగా, అధికారులతో చర్చించి అతి తక్కువ సమయంలో అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులు అందరూ సమిష్టి కృషితో సేవా ధృక్పథంతో ప్రజలకు సేవలందించాలని, విజయవాడ నగరం మెరుగైన ర్యాంకు సాధించేటట్లు చూడాలన్నారు. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేయడం వలన నేడు విజయవాడ నగరం ప్రగతి పథంలో దూసుకుపోతోందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు దార రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్‌విఎస్ చలంలు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై చర్చించుకోవడం కోసం అసోసియేషన్ హాలును ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు దానిని నేడు లాంఛనంగా ప్రారంభించడానికి సహకరించిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. తొలుత మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమానికి నగరపాలక సంస్థ మేనేజర్ బి. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, అడిషనల్ కమీషనర్ యం. శ్యామల, కెవి సత్యవతి, ఎస్ఇ నర్సింహమూర్తి, కె. రామ్మోహనరావు, ఎఇ నారాయణమూర్తి, మినిస్టీరియల్, ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

# విస్తారంగా వర్షాలు

**కారంపూడి, జూలై 26 ప్రభాతవార్త:**
మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో గ్రామాలు చిత్తడి మారాయి. బుధవారం మండలంలో 19.4 మి.మీ.ల



పత్తిపంటలో చేరిన వర్షపు నీరు

వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో ఉపరితలం ఆవర్తనం ప్రభావంతో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖాధికారులు తెలపడంతో వర్షాలు కురుస్తున్నాయి. గత పది రోజుల నుంచి జల్లులతో వర్షం కురుస్తుండగా రెండు రోజులుగా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు కారణంగా వర్షపునీరు రోడ్లపై నిల్వ చేరింది. పంట పొలాల్లో పత్తి పంటకు జీవం పోసినట్లయింది.

# ఏఎన్‌యు డిగ్రీ 6వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై 26, ప్రభాతవార్త:** వర్సిటీ పరిధిలో డిగ్రీ కోర్సులకు నిర్వహించిన పరీక్షల్లో 6వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను బుధవారం వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ విడుదల చేశారు. పరీక్షలకు 24766మంది హాజరుకాగా వారిలో 24657మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఏసిఇ రెడ్డి ప్రకాశరావు తెలిపారు. ఫలితాలను



ఫలితాలను విడుదల చేస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in లో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి. కరుణ, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోల్, ఓఎస్‌డి ఆచార్య సునీత, సిఇ నరసారెడ్డి, సిటిఏ, ఏసిటిఏలు పాల్గొన్నారు.

**దూరవిద్యలో పీహెచ్‌డి ప్రదానం**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్యా కేంద్రంలో టీచింగ్ కాంపిటెన్సీస్ అండ్ టీచర్స్ యాట్టిట్యూడ్: ఎ స్టడీ అయాంగ్ ప్రొస్పెక్టివ్ టీచర్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఎన్. నళినికి పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు దూరవిద్యా కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె. సోమశేఖర్ తెలిపారు. నళినికి పరిశోధనలో పర్యవేక్షకులుగా ఆచార్య డి. బలరాములు వ్యవహరించారు.

**ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

వర్సిటీలో నూతనంగా ప్రారంభించిన 5ఏళ్ళ ఇంటిగ్రేటెడ్ ఎంఏ పబ్లిక్ పాలసీ, ఎంఏ ఎకనామిక్స్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి. అనిత తెలిపారు. కోర్సుల వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.in నుంచి పొందాలని పేర్కొనారు.

## అధిక వర్షాలు..చెరువులుగా మారిన

# వరి పొలాలు

**కొల్లిపర, జూలై 26, ప్రభాతవార్త:**
మాగాణి భూములు చెరువులను తలపిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్‌లో వెద పద్ధతిలో సాగు చేసిన వరి సాగు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నీరు బయటకు వెళ్ళేందుకు డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో నీరు వేగంగా బయటకు పోయే పరిస్థితి కనిపించడం లేదని అన్నదాతలు



పేర్కొంటున్నారు. వర్షం ఇంతటితో ఆగితే గత 20 రోజుల క్రితం వెదసాగు చేసిన భూముల్లో చేసిన వరిసాగు కొంత మేర పనికొస్తుందని రైతులు చెప్తున్నారు. 10రోజుల క్రితం వెదసాగు చేసిన పొలాలు మాత్రం ఇంకా రెండు, మూడు రోజులు ఈ విధంగా వర్షాలు కురిస్తే మొలకెత్తిన వెదసాగు కళ్ళిపోయి పూర్తిగా దెబ్బతింటుందని రైతన్నలు చెబుతున్నారు. వెదసాగు చేసిన పంట పొలాలు దెబ్బతింటే మరలాసాగు చేయాలంటే నారు కొనుగోలు చేసి నాట్లు వెయ్యాల్సిందేనని రైతులు తెలుపుతున్నాఉ. ఈ ప్రాంతంలో ఎక్కడా నారుమడులు పోయలేదని దూర ప్రాంతాల నుంచి నారు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. మరలా నాట్లు వెయ్యాలంటే బోలెడు ఖర్చు అవుతుందని ఆందోళనలో రైతులు ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా కేంద్రాల ద్వారా సబ్సిడీపై విత్తనాలు అందజేయాలని కోరుతున్నారు. ఏదైమైనప్పటికీ వర్షాలు ఆగితేకానీ వెదసాగు చేయాలన్నా, నాట్లు వేయాలన్నా వీలుకుదురుతుందని రైతు స్పష్టం చేస్తున్నారు.

# జగనన్న సురక్ష బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానం

**బాపట్ల. జులై26, ప్రభాతవార్త :**
జగనన్న సురక్ష కార్యక్రమం బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం గృహనిర్మాణాలు గడపగడపకు మన ప్రభుత్వం నాడు నేడు, జగనన్నసురక్ష, భూముల రీసర్వే పనులపై వీక్షణా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలో 4లక్షల సర్టిఫికెట్‌లను ప్రజలకు ఉచితంగా పంపిణి చేయడం జరిగిందన్నారు. ఎపిసేవా పోర్టల్ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించటంలోనూ జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేసిందన్నారు. సర్టిఫికెట్‌ల జారీపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా యంత్రాంగానికి, వాలంటీర్లకు ప్రత్యేకంగా ప్రశంలు అందాయన్నారు. జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలు సత్వరమే పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి. రంజిత్‌బాషా

చేయాలన్నారు. ప క్కా గృహనిర్మాణాల్లో రేపల్లే డివిజన్ పురోగతి తక్కువగా ఉందన్నారు. గడిచిన రెండు వారాల్లో సరిగా పనిచేయ కపోవడంతో వేమూరు., బాపట్ల గృహనిర్మాణ శాఖ డీఈలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. అదే విధంగా చుండూరు ఎంపిడివోకు షోకాజ్ నోటీస్ జారి చేయాలన్నారు. చుండూరు మండలంలోని గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టేంట్‌లను సస్పెండ్ చేయాలని ఆయన అదేశించారు. తహశీల్దార్, ఎంపిడిఓలు కలెక్టర్ అనుమతి లేకుండా సెలవులు పెట్టకూడదన్నారు. బుధ ,గురు వారాల్లో ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు సిబ్బ ంది అందుబాటులో ఉండాలన్నారు. ఆగస్టు 15వ తేదిలోగా నిర్దేశించిన లక్షాలు చేరుకోవాలన్నారు. నాడు నేడు పాఠశాలల అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలన్నారు. రెండు రోజుల క్రితమే జిల్లాకు రూ. 31కోట్ల నిధులు విడుదల అయ్యాయన్నారు. 66.73శాతం పనులు జరగటం పై ఆయన అరా తీసారు. డ్రాపవుట్‌లను పూర్తిగా అరికట్టాలన్నారు. 10 రోజుల్లో బడిఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ నెల 28వ తేదిన చెపట్టిన గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో రెండు లక్షల మొక్కలను జిల్లాలో నాటాలన్నారు. అదే విధంగా 75వేల కూరగాయల విత్తనాలను పంపిణి చేస్తామన్నారు. ప్రతి మొక్కలను జియో ట్యాగింగ్ చేస్తామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెత్త సంపద కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీలలకు అధికంగా ఉపాది కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడప గడపకు మనప్రభుత్వం పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. జిల్లాలో 320 గ్రామ సచివాలయాల పనులు ప్రారంబమయ్యా యన్నారు. 177 సచివాలయాల పరిదిలో పనులు పెండ్డింగ్‌లో ఉండటం పై ఆయన అరా తీసారు. భూముల రీ సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వే చేసిన భూములలో హద్దురాలు వేయడం కోసం 20లక్షల నిదులు జిల్లాకు విడుదల చేసిందన్నారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. లక్ష్మిశిజ్యోతి. ఆర్‌డివోలు రవీందర్, సరోజిని, వివిధ శాఖల జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్‌లు, ఎంపిడివోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టాలెంట్ హంట్ ఎగ్జామ్ 14వ ఎడిషన్ ప్రారంభం

**విజయవాడ, జూలై 26, ప్రభాతవార్త:**
ఆకాష్ బైజూస్ తమ 14వ ఎడిషన్ ఆకాష్‌నేషనల్ టాలెంట్‌హంట్ ఎగ్జామ్‌ను ప్రకటించింది. 'అంతే' 2023 పరీక్షలను అక్టోబర్ 7 నుంచి15 వరకు నిర్వహిస్తామని ఆకాష్ బైజూస్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్వీఎస్ నారాయణమూర్తి తెలిపారు.. ఈసందర్భంగా ఇక్కడి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రోచర్లను విడుదల చేశారు.. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నూరుశాతం వరకు స్కాలర్‌షిప్‌తోపాటు, టాప్ స్కోరర్లకు నగదు బహుమతులు సైతం లభిస్తాయని అన్నారు.. ఆన్‌లైన్ పరీక్ష ప్రారంభానికి ముందు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్‌విఎస్‌నరేష్, రవికిరణ్, .జీ. గోపీ తదితరులు పాల్గొన్నారు.


## గిరిజన విద్యార్థులకు

# వసతుల కష్టాలు

**బాలికల కోసం లక్షల రూపాయలతో భవన నిర్మాణం**

**బాలురకు అక్కడే చదువు.. అక్కడే నిద్రతో తప్పని కష్టాలు**

**కారంపూడి, జూలై 26 ప్రభాతవార్త:** దూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు వచ్చిన గిరిజన విద్యార్థులకు వసతుల కష్టాలు తప్పడం లేదు. మండల కేంద్రమైన కారంపూడిలో గిరిజన సంక్షేమ గురుకుల బాలురు, బాలికల పాఠశాలలు ఉన్నాయి. పాఠశాలల్లోనే వసతి గృహాలు కూడా ఉన్నాయి. అవి కూడా పక్కపక్కనే ఉండడం ఆశ్చర్యకరం. గతంలో ఇరు పాఠశాలల నుంచి సమస్యలు తలెత్తాయి. బాలికల కోసం లక్షల రూపాయలతో భవనాన్ని నిర్మించారు. నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి మాత్రం నోచుకోలేదు. హాస్టల్, తరగతి గదులు ఒకేచోట ఉండడం వలన బాలికలకు ఇబ్బందిగా ఉంది. 176 మంది బాలికలు 5 నుంచి పదో తరగతి వరకు చదువుకుంటూ అక్కడే ఉంటున్నారు. భవనం నిర్మించి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు అప్పగించినా బాలికలు మాత్రం ఆ భవనంలోకి వెళ్లడం లేదు. బాలుర పరిస్థితి మాత్రం అధ్వాన్నంగా ఉంది. అక్కడే చదువు.. అక్కడే నిద్రతో ఇబ్బందులు పడు తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రేకులషెడ్డులో ఉన్న విద్యార్థులు అవస్థలు చెప్పడానికి వీలు లేకుండా పోయింది. బాలుర కోసం ఎస్ ఎస్ వీ కాలువ సమీపంలో రూ. 4 కోట్లతో పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 138 మంది విద్యార్థులు ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 5 నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఉన్నారు. పాఠశాలకు వాచ్‌మెన్ లేకపోవడం వలన విద్యార్థులకు రక్షణ కరువైనట్లు కనిపిస్తోంది. విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



బాలికల కోసం నూతనంగా ఏర్పాటు చేసిన భవనం

# పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత వైకాపాదే

- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య



**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 24,26వార్డుల పరిధిలోని 14వ సచివాలయంలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ జగనన్న సురక్షా కార్యక్రమంలో పథకాలకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వారి దరఖాస్తులను పరిశీలించి వారి తప్పని సరిగా న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 80శాతం ఉన్న పేదలకు మేలు చేసేందుకు నవరత్నాలు పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సురక్షా కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవసమైన కుల,ఆదాయ, నివాస, తదితర 14రకాల సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు చెప్పారు. అర్హులైనవారు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, మునిసిపల్ కమిషనర్ సీఎంఏ నయీం అహ్మద్, కొల్లేరు శ్రీనివాసరావు, దేవరకొండ గోపి,అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగడ కోటయ్య ఆశయాలను భావితరాలకు అందించాలి

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు



**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** ఒకప్పుడు స్వర్ణయుగాన్ని చూసి, ఒకానొక దశలో కనీవినీ ఎరుగని రీతిలో ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత రంగాన్ని తన అలుపెరగని ఉద్యమాల ద్వారా చేనే రంగానికి జవసత్వాలూదిన మహానుభావుడు ప్రగడ కోటయ్య అని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వీవర్స్ కాలనీలోని ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రగడ కోటయ్య 108వ జయంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రగడ కోటయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, బాజి, శ్రీహరి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు అభివృద్ధి కోసమే దీక్షలు

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూల సుబ్రహ్మణ్యం

**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** పొన్నూరు అభివృద్ధి కోసమే తాను రిలే నిరాహారదీక్షలు చేస్తున్నానని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు పూల సుబ్రహ్మణ్యం చెప్పారు. స్థానిక పాత పొన్నూరు కార్యాలయం వద్ద జరుగుతున్న దీక్షా శిబిరాన్ని జనసేన పార్టీ నాయకులు సందర్శించి పూల సుబ్రహ్మణ్యంకు సంపూర్ణ మద్దతు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్ళూరి అప్పారావు మాట్లాడుతూ పట్టణంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారంలో వైకాపా చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను నాలుగు సంవత్సరాలు పైచిలుకు అయినా వాటి ఊసెత్తకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మళ్ళీ ఎన్నికలు వస్తున్న వేళ హడావిడి చేస్తే ప్రయోజనం లేదన్నారు. పొన్నూరు పట్టణాన్ని పీడిస్తున్న ట్రాఫిక్ సమస్య,అండ్ డ్రైనేజ్, ఆటోనగర్ వంటివి తక్షణమే చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి రిలే దీక్షలు చేస్తున్న పూల సుబ్రహ్మణ్యంకు జనసేన తరపున సంపూర్ణమద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ, మండలాధ్యక్షులు షేక్ కరీముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, నియోజకవర్గ రాధారంగ మిత్ర మండలి అధ్యక్షుడు యన్నం నాయుడు, నాయకులు దేశంశెట్టి సూర్య, కొనతల వెంకటపవన్, దేవిరెడ్డి గోపి, గడ్డమూరి చందు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- తెనాలి ఉప విద్యాశాఖాధికారి ఎం.నిర్మల



**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని తెనాలి ఉప విద్యాశాఖాధికారి ఎం.నిర్మల ఆదేశించారు. స్థానిక ఆలపాటి సుబ్బా రాయుడు బాలికోన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారి ఎం.నిర్మల మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను, మారుతున్న విద్యావిధానాన్ని ఉపాధ్యాయులు ఆకలింపు చేసుకొని విద్యార్థుల్లో ఉత్తమ విలువలు పెంచే విధంగా కృషి చేయాలన్నారు. మారుతున్న వివిధ సబ్జెక్టులను ఉపాధ్యాయులు ముందుగా తర్ఫీదు పొంది విద్యార్థుల స్థాయిన బట్టి బోధన చేయాలన్నారు. మాస్టర్ ట్రైనీల యొక్క సూచనలను, సలహాలను, పాఠ్యాంశాలు బోధించే విధానాన్ని పరిశీలించాలన్నారు. సామాన్య, మధ్యతరగతి స్థాయి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు



**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** పట్టణంలోని దాహెరా మసీదు వద్ద మొహరం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మొహమ్మద్ ప్రవక్త మనుమలు హజరత్ మౌలా అలీ, బి ఫాతిమా జహారా కుమారులు హాజరత్ ఇమామే హుస్సేన్ హాజరత్ ఇమమే హుస్సేన్ త్యాగాలను స్మరిస్తూ చేస్తున్న ఈ వేడుకల్లో భాగంగా 27వ తేదీన చిన్న షరగతులు,పెద్ద షరగతులు జరుగుతాయన్నారు. బ్యాండు, తాషా, లైటింగ్, పకీర్ల మేళ వాయిద్యాలతో పీర్లు నిప్పుల గుండంలో నడవడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. హజరత్ అలీ జ్ఞాపకార్థం పతాకావిష్కరణ కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొల్లా కరీమ్, మొల్లాహైదర్, గబ్బర్ బాషా, జలీల్,సంధాని,మత పెద్దలు షేక్ రాజ ఉల్, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని యూఈఏసి(యూనివర్సిటీ ఎక్స్‌టెన్సన్ యాక్టివిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో బుధవారం యూనివర్టి దత్తగ్రామమైన శలపాడు గ్రామంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత కంటి వైద్య శిబిరంతోపాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గుంటూరులోని డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యుల బృందం ఆధ్వర్యంలో గ్రామస్తులకు కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు కంటి రుగ్మతలు, కంటి శుక్లాలను ముందస్తుగా గుర్తించడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి 250మందికి పైగా హాజరవ్వగా, అందులో 110మందికి అవసరమైన కళ్ళజోళ్ళు, మందులు అందించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామస్తులకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యం–పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, శలపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

**బాపట్ల. జులై 26, ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్దానిక కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఓటర్ల సంక్షిప్త సవరణ జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటింట ఓటర్ల జాబితా సవరణపై చేపట్టిన సర్వే సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సర్వే లో బాగంగా జిల్లాలో 5,12లక్షల ఓటర్లను సర్వే చేస్తామన్నారు. గడిచిన 5 రోజుల్లో 35278 గృహాలు సర్వే చేయడం జరిగిందన్నారు. 8176 ఓట్లను సర్వే చేశామన్నారు. జాబితాలో ఓట్ల సరవణకోసం 2357 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఓట్ల చేర్పుల కోరకు 727 దరఖాస్తులు రాగా జాబితానుంచి 384 ఓట్లు తోలగించేవిగా గుర్తించామన్నారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితా ప్రక్రియలో ఆన్‌లైన ్ల దరఖాస్తు పరిశీలనై ఎదురైన సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ ఏజంట్లను నియమించుకోవాలన్నారు. ఓట్ల సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీ సహాకారం తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.లక్ష్మిశివజ్యోతి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

## అభివృద్ధిని చూచి ఓర్వలేక విమర్శలా

**బాపట్లరూరల్,. జులై26, ప్రభాతవార్త :** నియోజకవర్గ వ్యాప్తంగా బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతి చేస్తున్న అభివృద్దిని చూచి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని జెసిఎస్ కన్వీనర్ వడ్డిముక్కల దేవిడ్‌తలెపారు. స్ధానిక వైసిపి కార్యాలయంలో బుధవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో కరోనా సమయంలో ప్రపంచం అంతా అగిపోయినా బాపట్ల శాసనసభ్యులు కోనా అభివృద్దిని కొనసాగించినవిషయం ప్రజలందరికి తెలుసునన్నారు. అటువంటి నాయకులు దాచుకున్నాడు,దోచుకున్నాడు అనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రఘుపతి కుటుంబం గుర్తిం నియోజకవర్గంలోని ప్రజలందరికి బాగా తెలుసునన్నారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడితే తగిన పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. తెలుగుదేశం పాలనలో పట్టించుకోకుండా పూడిపోయిన పంట కాల్వలను బాగు చేయించి సాగునీటి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసినఘనత రఘుపతికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిన్నపోతుల హరిబాబు,రామయ్య,మాల్యాద్రి,రాజా,నన్నం వెంకటేశ్వర్లు, గవిని కృష్ణమూర్తి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ బాపట్ల గొప్ప హారిత బాపట్లకు దారితీస్తుంది



**కర్లపాలెం. జులై26, ప్రభాతవార్త :** గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో గొప్ప హారిత బాపట్లకు దారి తీస్తుందని తహశీల్దార్ కేశవనారాయణ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల సమైఖ్య అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అశయంలో భాగంగా పిడిడిఆర్‌డిఎ అర్జున్‌రావు అదేశాల మేరకు మహిలా సంఘాలకు బుధవారం గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో రెండు లక్షల మొక్కలు నాటడంపై అవగాహన కార్యక్రమాని ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బాపట్లను గ్రీన్ బాపట్లగా తీర్చిదిద్దాలని సంకల్పించారన్నారు. రా ష్ట్రంలో ప్రత్యేక జిల్లాగా బాపట్ల జిల్లాను గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో ఈనెల 28వ తేదిన రెండు లక్షల మొక్కలను నాటే కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. డిపివో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మొక ్కలు నాటి హారిత బాపట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రకృతిని పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకుని స్వచ్ఛ ఆ ంధ్రలో స్వచ్ఛ బాపట్లగా గుర్తింపు తీసుకురావాలనే కలెక్టర్ అశయాలల్లో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలన్నారు. అనంతరం కర్లపాలెం సచివాలయ సిబ్బ ంది ఎమ్‌జిఎన్‌ఆర్ ఈజిఎస్ ఐసిడిఎస్ శాఖల సమన్వయంతో గ్రీన్ బాపట్ల అవగాహన ర్యాలి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి ఎలిషాబాబు,ఎపిఎం శ్రీనివాసరెడ్డి,కర్లపాలెం కార్యదర్శి ఎం శ్రీనివాసరావు,ఎంజిఎన్‌ఆర్ ఈజిఎస్ ఎపివో సుందరారవు,సీసీలు పూర్ణచంద్రరావు,కోటేశ్వరరావు,లక్ష్మిసోమేశ్వరి,ఎకౌంటెంట్ లక్ష్మి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరీ,బిఓఎలు మార్తమ్మ,మంజుల,శివపార్వతి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగధ కోటయ్య 108జయంతి వేడుకలు

**మంగళగిరి, జూలై 25, ప్రభాతవార్త :** చేనేత ముద్దుబిడ్డ,మాజీ రాజ్యసభ సభ్యులు, పెద్దలు,ప్రగధ కోటయ్య 108వ జయంతి సందర్భంగా మంగళగిరిలో పద ్మశాలి బహుతమ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గుంటూరు జిల్లా,నిడుబ్రోలులో చేనేత వృత్తి చేసుకునే ప్రగధ వీరభద్రుడు,కోటమ్మ దంపతులకు 1915,జూలై 26న రెండవ కుమారుడిగా జన్మించారని తెలిపారు. ప్రగడ కోటయ్య ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో భారతీయ చేనేత పరిశ్రమపై పరిశోధన జరిపిన ఆచార్య ఎన్జీరంగా సలహా మేరకు మద్రాసులోని టెక్స్‌టైల్స్ ఇనిస్టిట్యూట్‌లో చదివి అక్కడ సూపర్‌వైజర్‌గా పనిచేశారని తెలిపారు. ఇదే అనుభవంతో 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘంలో ప్రొడక్షన్ ఇన్‌చార్జిగా ఉద్యోగంలో చేరి సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు విశేషంగా కృషిచేశారన్నారు. 1952నుంచి 1962వరకు రెండు పర్యాయాలు,తర్వాత 1957నుంచి 1972వరకు ఎమ్మెల్యే గా,1974నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా పనిచేశారని చెప్పారు. అనంతరం 1990 నుంచి 1995లో మరణించేంత వరకు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారన్నారు. 1974నుంచి 1978వరకు పిసిసి ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడని తెలిపారు. 1945లో ఏర ్పడిన ఆలిండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించాడన్నారు. 70వ జన్మదినం సందర్భంగా చీరాల్లో జరిగిన సభలో ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర ్నర్ బెజవాడ గోపాలరెడ్డి,ప్రగడ కోటయ్యకు "ప్రజాబంధు" బిరుదు ఇచ్చి సత్కరించారు. కోటయ్య మరణానంతరం రాష్ట్ర ప్రభుత్వం వెంకటగిరిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ప్రగధ కోటయ్య పేరు పెట్టిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో మంగళగిరి పద్మశాలి సంఘ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.



## 28న కానుకల లెక్కింపు

**పొన్నూరు, జూలై 26, ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను ఈ నెల 28వ తేదీ ఉదయం 9గంటల నుంచి లెక్కించనున్నట్లు కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ తెలిపారు. దేవాలయంలో మొత్తం 20హుండీలు ఉన్నాయని, వాటిలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించనున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కానుకలను లెక్కించవచ్చన్నారు.

# జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఎంతో మేలు



**రేపల్లె, జులై 26, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ టికెపి గుప్తా అన్నారు. బుధవారం 23వ వార్డులో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వడ్డీవారిపాలెం, నిజాపట్నం మండలంలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ గుప్తా, తహశీల్దారు మల్లిఖార్జునరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ధరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోపే ఉచితంగా అందచేయటం జరుగుతుందన్నారు. గతంలో విద్య సంవత్సరం ప్రారంభ దశలో వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయటమే కాకుండా ఆర్ధికంగా కూడా నష్టపోయావారన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా కౌలు రైతు కార్డులుకూడా మంజూరు చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉండి వివిధ కారణాల ద్వారా లబ్ధి చేకూరకపోతే జగనన్న సురక్ష పథకంలో వాటిని సరిచేసి సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగా, కౌన్సిలర్లు షేక్ జమీర్, తులసి దుర్గా ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ డి.విజయసారధి, ఈఓపిఆర్‌డి మల్లిఖార్జునరావు, మండల వైసిపి కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్ సునిత, వర్రె లక్ష్మీ, బండిరెడ్డి సాంబశివరావు, వడ్డె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాలోకి పలువురు చేరిక

**రేపల్లే, జులై 26, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేసేందుకు వైసిపి అభిమానులు టిడిపి తీర్థం పుచ్చుకుంటున్నారని రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు, స్థానిక శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జాతీయ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండలంలోని మైనేనివారిపాలెం, చాట్రగడ్డ గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకోవటం వైసిపి పతనానికి నిదర్శమన్నారు. పార్టీలో చేరిన ముఖ్యలలో మైనేనివారిపాలెంకు చెందిన జంపని గంగాధర్, ఉయ్యూరు బ్రహ్మం, శొంఠి గంగాధర్, శొంఠి వెంకట్రావు, జంపని శ్రీనివాసరావు, రాజులపాటి మునేశ్వరరావు, చాట్రగడ్డకు చెందిన చింతా సాంబయ్య, పడమటి నాగరాజు, జరుగు ఏడుకొండలు, జరుగు పవన్, పడమటి కిట్టిబాబు, పడమటి శ్రీనివాసరావు, గంగాధర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అచ్చెంనాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సైనికులవలె పనిచేయాలని వారికి సూచించారు.

# చేనేత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ప్రగడ కోటయ్య

**రేపల్లే, జులై 26, ప్రభాతవార్త :** ప్రజాబంధు, చేనేత పితామహుడు, మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ ప్రగడ కోటయ ్య 108 జయంతి వేడుకలు స్థానిక చేనేత సహకార సంఘం నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన చిత్రపటానికి చేనేత నాయకులు, కార్మికులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చేనేత సహకార సంఘం అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య నిడుబ్రోలు గ్రామంలో వీరభద్రుడు కోటమ్మ దంపతులకు జన్మించారని, విద్యాభ్యాసం అనంతరం మంద్రాసులో హ్యాండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ కోర్సు చదివి అదే కళాశాలలో ఉద్యోగం సాధించారన్నారు. చేనేత పరిశ్రమ మనుగడ కోసం అనేక ఉద్యమాలు చేసి చీరాల నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యే, ఒక పరా ్యయంగా ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యులుగా పనిచేశారన్నారు. చేనేత పరిశ్రమ మనుగడ కోసం ఎనలేని కృషి చేశారన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎవరూ ప్రవేశపెట్టలేనటువంటి నేతన్న నేస్తం పథకం ద్వారా సొంత మంగ్గం ఉన్న చేనేత కార్మికులకు రూ.24వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. చేనేత పరిశ్రమ మనుగడకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలియ బహృత్తమ సంఘం అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, నారాయణ రామ్మోహన్‌రావు, అడిగొప్పల వెంకటకృష్ణరావు, అడిగొప్పల రాంబాబు, పట్టెం లీలాకృష్ణ, గొర్రె సాంబశివరావు,అడిగొప్పల రెడ్డయ ్య, భవాణి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల అభివృద్ధికి పాటుపడిన ప్రగడ కోటయ్యకు ఘన నివాళి



**తెనాలి, జులై 26, ప్రభాత వార్త :** చేనేత రంగం ప్రయోజనాలకు తమ రాజకీయ ప్రస్థానంలో విశేష కృషి చేసిన ప్రగడ కోటయ్య సేవలు స్ఫూర్తిదాయకమని నియోజకవర్గ బిసి సంఘ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు ప్రగడ కోటయ్యకు ఘనంగా నివాళి అర్పించారు. బుధవారం స్థానిక ఐటి కళాశాల వద్ద గల ప్రగడ కోటయ్య విగ్రహం సెంటర్‌లో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య చేనేత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, చేనేతలకు, కాలనీలు ఏర్పాటు చేశారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలదండలు వేసి పలువురు చేనేత సంఘ నాయకులు తమ నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలిశెట్టి వెంకటేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, దామర్ల సుబ్బారావు, శ్రీనివాసరావు, క్రాంతికుమార్, గోలి లక్ష్మీనారాయణ, జొన్నాదుల గోపి, కృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్సు శిక్షణ సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలి


మహ్మద్ బహీర్ అహ్మద్



**తెనాలి, జులై 26, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీఠవేస్తూ విద్యార్థులు ఆధునిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలనే సంకల్పంతో ఉపాధ్యాయులకు ప్రతినెల రెండు రోజుల కాంప్లెక్సు శిక్షణా తరగతులు నిర్వహించేలా కార్యచరణ కొనసాగుతుందని శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధనతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కాంప్లెక్సు శిక్షణా తరగతుల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ బహీర్ అహ్మద్ అన్నారు. 2వరోజు బుధవారం తెనాలి పట్టణంలోను, రూరల్ మండలాల్లోను వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి కాంప్లెక్సు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముగింపు సమావేశాలు చెంచుపేట కెఎస్ఎం కాంప్లెక్సులో, మారీసుపేట ఎన్‌సిఆర్ఎం కాంప్లెక్సులో, కొత్తపేట బాయ్ హైస్కూల్ ప్రాంగణాల్లో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిఆర్ఎంపి సి.హెచ్.శ్రీదేవి, వివిధ ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్‌లో 60వేల ఎకరాలు సాగు భూమిగా గుర్తింపు

జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు



**తెనాలి, జులై 26, ప్రభాత వార్త :** తెనాలి సబ్ డివిజన్ పరిధిలో 60వేల ఎకరాలు వరిసాగు భూమిగా గుర్తించడం జరిగిందని ఇందులో 3వేల ఎకరాల పై చిలుకు వెద పద్ధతిపై వరిసాగు ప్రారంభించడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన తెనాలి మండలంలో పర్యటించారు. సంగంజాగర్లమూడి రైతు భరోసా కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం తెనాలి వ్యవసాయ సహాయ సంచాలకులు వారి కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో 60వేల ఎకరాల సాగు భూమి ఉండగా దీనిలో 3వేల ఎకరాల పై చిలుకు వెదనాట్లు వరి వేశారని అన్నారు. వర్షాలు ఆగితే బిపిటి వరి రకం ఆగస్టు 2వ వారం వరకు వెద పద్ధతి పెట్టుకోవచ్చునన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్న సదుపాయాలను వివరించారు. మట్టి నమూనాలను తీసి ల్యాబ్‌లకు ఆర్‌బికే సిబ్బంది పంపించారని, అదే విధంగా వరి విత్తనాలు కేజికి రూ.5రాయితీపై రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామీణ విత్తన పథకం క్రింద కొన్ని గ్రామాలను ఎన్నుకుని వాటి ద్వారా విత్తనోత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. తెనాలి మండలంలో సంగంజాగర్లమూడి, బుర్రిపాలెం గ్రామాల్లో ఈ విధానం ఉందన్నారు. పొలంబడి కార్యక్రమం ప్రతి మండలంలో రెండు చొప్పున నిర్వహిస్తున్నామని, రైతులందరూ పిఎం కిసాన్, ఈకేవైసి చేయించుకోవాలన్నారు. కౌలు రైతులు, స్థానిక విఆర్ఓ విఎఎల ద్వారా వీలైనంత ఎక్కువ మంది కౌలు రైతు కార్డులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెనా పెండింగ్‌లో ఉన్న ఇన్‌పుట్ సబ్సిడీ, పోస్టు హార్వెస్టు లాలెస్ నగదు త్వరలో వస్తుందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఎస్.ఉషారాణి, మండల వ్యవసాయ అధికారి జి.ప్రేమ్‌సాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పల్నాడు పాదయాత్రను జయప్రదం చేయాలి



**నకరికల్లు, జూలై 26 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పల్నాడులో నిర్వహించబోయే యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 1వతేదీ నుండి తమ యువ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రను జిల్లాలో ప్రారంభిస్తారని తెలిపారు. పాదయాత్ర జిల్లాలోని అన్ని నియోజకవర్గాల గుండా వెళ్లేందుకు పార్టీ నాయకులు రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తారని తెలియజేశారు. ఇప్పటివరకు లోకేష్ నిర్వహించిన పాదయాత్ర అన్ని జిల్లాలలో సూపర్‌హిట్ అయ్యిందన్నారు. జిల్లాలోని ప్రతి నాయకుడు, కార్యకర్త పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు శక్తివంచెన లేకుండా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందన్నారు. అందుకనే ఎక్కడకు వెళ్ళినా లోకేష్ పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరధం పడుతున్నారని తెలియజేశారు. వైకాపా ప్రభుత్వం ఏ వర్గానికి న్యాయం చేయలేదన్నారు. ఎన్నికలో ్లా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తేనే ప్రజలకు సంక్షేమం అందుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర భవిష్యత్తుకు, అభివృద్ధికి టిడిపితో సాధ్యమవుతుందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలియజేశారు.

# మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలు శోచనీయం : జనసేన

**నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి జోగి రమేష్ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సాక్ష్యాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో అన్యాయమైనటువంటి అవాస్తవాలను, దారుణమైన వ్యాఖ్యలను మంత్రి స్థాయిలో చేయడం శోచనీయమన్నారు. వైకాపా నాయకులు ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆ పార్టీ ఇచ్చిన సూచనల మేరకే మంత్రి రమేష్ పవన్‌కళ్యాణ్‌పై అణుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకమైన ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జనసేన పార్టీ ప్రతి నియోజకవర్గంలో విజయం సాధిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జనసేన పార్టీపై, పవన్‌కళ్యాణ్‌పై అణుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, తగిన బుద్ధి చెప్తామని పార్టీ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలానీ హెచ్చరించారు.

# జగనన్న సురక్ష ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం

**తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్**



**కారంపూడి, జూలై 26 ప్రభాతవార్త:** జగనన్న సురక్ష ద్వారానే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కారంపూడిలోని సచివాలయం-2లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ప్రజల వద్ద నుంచి వివిధ సమస్యలతో 216 అర్జీలు అందాయి. వాటిని అధికారులు పరిశీలించి పత్రాలు అందించారు. సమస్యలు లేని గ్రామాలుగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని తహసీల్దార్ అన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు**

జగనన్న సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఐసీడీఎస్ ఆధ్వర్యాన స్టాల్ ఏర్పాటు చేశారు. వివిధ రకాల పిండి వంటలు, పోషక పదార్థాలను స్టాల్‌లో ఏర్పాటు చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు వాటిని పరిశీలించారు. పిల్లలకు పౌషక ఆహారాన్ని సక్రమంగా అందించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, వైసీపీ పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య, సూరె సుబ్రహ్మణ్యం, ఆశం భాస్కరరెడ్డి, మర్రి శేషయ్య, పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ వీఆర్వో కృష్ణ ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా యానిమేటర్ అవినీతి అక్రమాలపై విచారణ

**తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీఎంను ఆదేశించిన ఎంపీపీ**

**కారంపూడి, జూలై 26 ప్రభాతవార్త:** కారంపూడి డ్వాక్రా యానిమేటర్ అవినీతి అక్రమాలపై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విచారణ జరిగింది. డ్వాక్రా యానిమేటర్ ఉమ పొదుపు సంఘాల సభ్యుల నుంచి అవినీతికి పాల్పడిందనే ఆరోపణలపై విచారించాలని డీఆర్‌డీఏ పీడీ బాలునాయక్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ హనుమానాయక్, ఏజీఎం బొల్లయ్యలను ఆదేశించడంతో విచారణ చేపట్టారు. సమీరా, సరస్వతి, సుల్తానా పొదుపు సంఘాల సభ్యులను విచారించారు. స్త్రీనిధి కింద రూ. 2లక్షల నిధులు తీసుకుంటే రూ. 2.40 లక్షల రూపాయలు యానిమేటర్ ఉమ యానిమేటర్ ఖాతాలో కట్టించిందని మహిళలు విచారణ అధికారులకు తెలిపారు. రూ.2.19 లక్షలు కట్టాల్సి ఉంటే ఒక్కో గ్రూపు నుంచి అదనంగా రూ. 19 వేలు కట్టించుకుందని వారు తెలిపారు. రూ. 10 లక్షల రుణం తీసుకుంటే రూ. 10 వేలు రుణమాఫీకి ఒక్కో మహిళ వద్ద రూ. 100లు, స్త్రీనిధి లోన్‌కు రూ. 500 తీసుకుంటోందని సమీరా డ్వాక్రా గ్రూపు లీడర్ అమీనా లిఖిత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేసింది. యానిమేటర్ల గ్రూపులోని నగదును వడ్డీలకు ఇస్తూ ప్రామిసరీ నోట్లు రాయించుకుందని మహిళలు అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తూ వడ్డీలేని రుణాలు, చేయూత, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నా యానిమేటర్ మాత్రం చేతివాటం చూపిస్తోంది. యానిమేటర్లు ఎలాంటి ఇబ్బంది పడకూడదని, అవినీతికి పాల్పడకూడదనే ఆలోచనతో ప్రతి నెలా రూ. 10 వేల జీతభత్యాలు కేటాయించినా యానిమేటర్లు మాత్రం తమ పంథాను మార్చుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. యానిమేటర్ ఉమపై తక్షణపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి వెలుగు ఏపీఎం శివకుమార్‌ను ఆదేశించారు. ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు ఆసరగా నిలుస్తుంటే పొదుపు సంఘాల నుంచి అవినీతికి పాల్పడుతూ వడ్డీ వ్యాపారం చేస్తున్న యానిమేటర్ ఉమపై చర్యలు తీసుకోవాలన్నారు. నివేదికను పీడీ బాలునాయక్‌కు అందజేయనున్నట్లు విచారణ అధికారులు హనుమానాయక్, బొల్లయ్యలు తెలిపారు.



# ఒలింపియాడ్ పరీక్షలో నారాయణ విద్యార్థుల ప్రతిభ




**మాచర్ల, జూలై 26 ప్రభాతవార్త:** పట్టణంలోని నారాయణ స్కూల్ విద్యార్థులు ఒలింపియాడ్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను చూపారు. పేరెంట్స్‌డే సందర్భంగా బుధవారం స్కూల్‌లో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో వేముల నాగయ్య చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి, ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, గౌసియా, చందన, ఆంజనేయులు, ఉదయలక్ష్మి, రిహానీ, శివకిరణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెంటచింతలలో జగనన్న సురక్ష కార్యక్రమం

**మాచర్ల, జూలై 26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతల సచివాలయం-3 పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అధికారులు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించి సంబంధిత పత్రాలను అందజేశారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని ప్రజాప్రతినిదులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజల పుష్పవతి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, ఉప ఎంపీపీ ఏరువ శౌరెడ్డి, తహసీల్దార్ పుల్లారావు, ఈవో రామచంద్రారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరెడ్డి, ఏవో బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షంతో కూలిన మట్టి మిద్దె



**మాచర్ల, జూలై 26 ప్రభాతవార్త:** వర్షంతో మట్టి మిద్దె కూలిన సంఘటన బుధవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో జరిగింది. గ్రామానికి చెందిన జూలకంటి లక్ష్మమ్మ అనే మహిళ కూలీ పనులు చేసుకుంటూ ఒంటరిగా మట్టి మిద్దెలో జీవిస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మట్టి మిద్దె నానిపోయి సాయంత్రం సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ సమయంలో లక్ష్మమ్మ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# నాదెండ్లలో గ్రామ సచివాలయం ప్రారంభం



**నాదెండ్ల, జూలై26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ ్లలో 2 గ్రామ సచివాలయాలను, అదేవిధంగా రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపిపి తలతోటి రాణి, తహసిల్దార్ ఎవి రమణ, ఎంపిడిఓ షేక్ జాకీర్ హుస్సేన్ మరియు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి దౌర్జన్యాలు, అక్రమకేసులకు భయపడం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట, జూలై26, ప్రభాతవార్త:** వైసిసి దౌర్జన్యాలకు అక్రమకేసులకు భయపడేవారు ఎవ్వరూ లేరని, టిడిపి నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొని నిలబడతారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వినుకొండ మాజీ శాసనసభ్యులు, పల్నాడుజిల్లా టిడిపి అధ్యక్షుడు జివి ఆంజనేయులుపై అక్రమ కేసు పెట్టడాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. అవినీతి, దోపిడిపై ప్రశ్నిస్తే అక్రమకేసులు బనాయిస్తారా అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజవనరులను దోచుకోవడం, భూకబ్జాలు, కిడ్నాప్‌లు, సెటిల్‌మెంట్లు, బెదిరింపులతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారని ప్రత్తిపాటి ఆరోపించారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రోద్బలంతోనే పోలీసులు జివి పై కేసు నమోదు చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అధికారపార్టీ వైసిపికి తొత్తులుగా కొంతమంది పోలీసుల తీరు ఉందని ఆయన అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసులుపెట్టించడం దొంగలపార్టీకి దినచర్యగా మారిందని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. వైసిపి ప్రభుత్వ అరాచకాలను టిడిపి ఇకపై చూస్తూ ఉరుకోదని, ఎన్ని అక్రమకేసులు పెట్టినా టిడిపి పార్టీకాని, నాయకులు కాని భయపడరని ప్రత్తిపాటి ఈ సందర్భంగా వివరించారు.

# నాదెండ్లలో పలువురికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**నాదెండ్ల, జూలై26, ప్రభాతవార్త:** మండలంలోని మల్లాయపాలెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త జంగాల చిన్నయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు, కృష్ణ,ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ బుధవారం ఆ గ్రామానికి వెళ్లి చిన్నయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామరి ్శంచి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా కనపర్రు గ్రామానికి చెందిన నాగోతు ఆంథోనమ్మ మంగళవారం మృతిచెందారు. వారి నివాసానికి శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ వెళ్లి ఆంథోనమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తోపాటు పార్టీ నాయకులు మల్లవరపు ప్రతాప్, పోపూరి అయ్యప్ప, శౌరిరాజు, బెజ్జల రాజు, జె రమేష్‌బాబు, వెంకటస్వామి, వినోద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# కనపర్రులో నాగోతు ఆంథోనమ్మ భౌతికకాయానికి ఘననివాళి

**నాదెండ్ల, జూలై26, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన నాగోతు ఆంథోనమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆ గ్రామానికి బుధవారం వెళ్లి ఆంథోనమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా మైనంపాడు గ్రామానికి చెందిన పార్టీనాయకులు నల్లమాల నాగేశ్వరరావు మృతిచెందగా వారి నివాసానికి ప్రత్తిపాటి వెళ్లి నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు పార్ట్ీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పలువురు గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించరు.

# పేదల ఆకలి తీరుస్తున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటిన్లు



**చిలకలూరిపేట, జూలై26, ప్రభాతవార్త:** నిరుపేదలకు, కారి ్మకులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించమే లక్ష ్యంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఎర్పాటుచేసిన 2 అన్నక్యాంటిన్లలో సేవలు కొనసాగుతున్నాయి. బుధవారం గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్ల వద్ద అన్న క్యాంటిన్ల ద్వారా 53వరోజు 930 మందికి అన్నదానం చేశారు. ఈ క్యాంటిన్ల నిర్వాహణలో టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ సేవలను అందిస్తున్నారు. బుధవారం ఈ క్యాంటిన్ల వద్ద పార్టీ నాయకులు జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్, బాలాజీ సింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు తదితరులు తమ సేవలు అందించారు.

# వివిధ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితాపై సమీక్ష



**చిలకలూరిపేట, జూలై26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రత్యేక అధికారి జి వసంతబాబు బుధవారం ఓటర్ల జాబితాపై తహసిల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వతేదినుండి జరుగుతున్న ఓటర్ల వెరిఫికేషన్ డోర్‌టు డోర్ సర్వేకి సంబందించి బూత్‌స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వచ్చి ఓటర్లజాబితా తాజా పరుచుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం నిభందనలకు లోబడి ఓటర్ల జాబితాను అప్‌డేట్ చేయడం జరుగుతుందని వసంతబాబు పార్టీ ప్రతినిధులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎఆర్‌ఓ అయిన స్థానిక తహసిల్దార్ జి సుజాత, యడ్లపాడు, నాదెండ్ల, తహసిల్దార్‌లు ఎవి రమణ, నాగమల్లేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, డిప్యూటి తహసిల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదానం



**చిలకలూరిపేట, జూలై26, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యురాలు ఆర్ నాగరాజ కుమారి మనవడు మోక్షజ్ఞ ప్రద్యుమ్న పుట్టినరోజును పురస్కరించుకొని బాపూజీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా క్లబ్ మాజీ అధ్యక్షురాలు నాయుడు ఉష కుమారుడు హర్షవర్దన్ పుట్టినరోజు సందర్భంగా చైతన్య కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న జి రాహుల్ అనే విద్యార్ధికి రూ5వేలు ఆర్ద్ ిక సహాయం అందించారు. ఈ కార్య క్రమాలలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మారెళ్ల ఇందిర, రాయని హరిత, క్లబ్ డైరక్టర్లు కందిమళ్ల అంజనాదేవి, గోరంట్ల పద్మజ, కె శివకుమారి, అదేవిధంగా మోక్షజ్ఞ ప్రద్యుమ్న తల్లిదండ్రులు ఎం రోహిణి, వెంకటేశ్వరరావు, రావిపాటి అవినాష్, రావిపాటి హర్ ్ష తదితరులు పాల్గొన్నారు.

# బొల్లా అవినీతిపై పోరాటం చేస్తాం

**తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ**



**వినుకొండ, జులై26, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న అవినీతి, అక్రమాలు ఆధారాలతో భయటపెట్టామనే అక్కసుతో తెదేపా నాయకులుపై తప్పుడు కేసులు పెడుతున్నారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోయిందన్నారు. పోలీసులు, అధికారులను ఒత్తిళ్ళకు గురి చేస్తూ ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వెంకుపాలెం రెవిన్యూ పరిధిలో సర్వే నంబరు 1 ప్రభుత్వ భూమిలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేసిన ఆధారాలను మీడియా, అధికారులు ముందు బహిర్గతం చేయడాన్ని తట్టులేక తనపై తెదేపా నాయకులుపై తప్పుడు కేసులు పెట్టడం సిగ్గు చేపటన్నారు. తెదేపా ప్రజల పక్షాన పోరాడుతుందని ఇలాంటి తప్పుడు కేసులకు బొల్లా బెదిరింపులకు తాను భయపడనన్నారు. బొల్లా అవినీతిపై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష గ్రామ సభలు



**నూజెండ్ల, జులై26, ప్రభాతవార్త:** మండలంలోని మృత్యుంజాపురం, ఉప్పలపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడం జయరామిరెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ చిన్నబ్బాయి,ఎంపిడివో వీరభద్రాచారి, తహశీల్ధార్ మధుబాబులు పాల్గొని కార్యక్రమ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరుకు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. 11 రకాల సర్వీసులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జి.వి.ఆంజనేయులుపై కేసు నమోదుకు ఖండన

**నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త :** టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులుపై పోలీసులు తప్పుడు కేసు పెట్టారని వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. అధికారపార్టీ నాయకులు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అక్రమంగా మట్టి తరలిస్తుంటే దానిపై జి.వి.ఆంజనేయులు పోరాటం చేస్తున్నారని తెలిపారు. అవినీతిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే తప్పుడు కేసులు పెడతారా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిలో ఏ విధంగా అక్రమంగా మట్టిని తరలిస్తారని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ అధికారపార్టీకి తోకలా తయారైందన్నారు. తప్పుడు కేసులు పెడితే సహించేది లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారన్నారు. తమపార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులుపై, నాయకులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ఈ సందర్భంగా వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు శివప్రసాద్ డిమాండ్ చేశారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బస్సుయాత్రను జయప్రదం చేయాలి

**నరసరావుపేట టౌన్, జూలై 26 ప్రభాతవార్త :** సిపిఐ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకు నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కాసా రాంబాబు బుధవారం పిలుపునిచ్చారు. ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నుండి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బస్సు యాత్రను ప్రారంభిస్తారని తెలిపారు. కార్మికులు, అన్నివర్గాల ప్రజలు దేశాన్ని రక్షించుకునేందుకు బస్సు యాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైదన వెంకట్, జాన్‌సైదా, నాగేశ్వరరావు, ఆనంద్, కృష్ణ పాల్గొన్నారు.

# రొంపిచర్లలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**రొంపిచర్ల, జూలై 26 ప్రభాతవార్త :** రొంపిచర్లలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మృతిచెందినటువంటి పార్టీ కార్యకర్తలకు ఆయన నివాళులర్పించారు. వారి భౌతికకాయాలను సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. వివిధ కారణాలతో పార్టీ కార్యకర్తలు కన్నుమూయడం ఎంతో బాధగా ఉందన్నారు. వారి మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీకి అండగా ఉండి పని చేసే వారికి పార్టీ కూడా అందుబాటులో ఉంటుందన్నారు. అదే విధంగా వారి కుటుంబాలకు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా తాము ఆదుకుంటామని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లతో పేదలకు మేలు జరుగుతుంది

**నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త :** పట్టణంలో బుధవారం టిడిపి డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు నాయకత ్వంలో అన్న క్యాంటీన్‌ను పల్నాడు రోడ్డులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాముతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు చెప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. పేదలకు మేలు చేసేటువంటి అన్న క్యాంటీన్‌లను తొలగించడం దుర్మార్గమన్నారు. ఎన్టీఆర్ పేరుతో అన్న క్యాంటీన్‌లను టిడిపి ఏర్పాటు చేస్తే వైకాపా ప్రభుత్వం వాటిని తొలగించడం జరిగిందన్నారు. పేదలకు అన్నం పెట్టాలనే ఆశయం ఎంతో గొప్పదని తెలిపారు. డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఇటువంటి సేవా కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వపరంగా భవిష్యత్తులోనూ అన్న క్యాంటీన్‌లను త్వరలోనే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. పట్టణాలతో పాటు మండల కేంద్రాలలోనూ క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అధికారపార్టీ బిసి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీలకు సంబంధించిన కార్పోరేషన్ నిధులను దారి మళ్ళించడం జరిగిందని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ఆర్టీసీ, కరెంట్ ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజలకు అందుబాటు లో లేకుండా పోయినట్లు విమర్శించారు. సంక్షేమ పథకాలను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత ఎన్నికల్లో వైకాపా సానుభూతితో గెలిచిందన్నారు. 2024 ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధిస్తుందని జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, పార్టీ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, నల్లపాటి రాములు తెలియజేశారు.



# టిడిపిని బంపర్ మెజార్టీతో గెలిపిస్తాం



**నరసరావుపేట, జూలై 26 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీని నియోజకవర్గంలో బంపర్ మెజార్టీతో గెలిపిస్తామని ఆ పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కొరకు గత 40 సంవత్సరాల నుండి తమ కుటుంబం పని చేస్తుందని ఆయన తెలియజేశారు. పార్టీ కోసం దశాబ్దాలుగా తమ కుటుంబం సేవలందిస్తుందని, నరసరావుపేట నుండి పార్టీ అభ్యర్థిగా టిక్కెట్ ఆశిస్తున్నామని తెలిపారు. అదే విధంగా పార్టీ అధిష్ఠానం మరొకరిని అభ్యర్థిగా నిలిపితే వారి గెలుపుకు సైతం ఖచ్చితంగా పని చేస్తామన్నారు. నియోజకవర్గంలో తమ యల్లమంద గ్రామం ఎప్పుడు పార్టీకి మెజార్టీని అందిస్తుందన్నారు. అదే విధంగా నరసరావుపేట మండలంలోనూ తమకు 10 గ్రామాలలో మంచి పట్టు ఉందని తెలిపారు. కొత్తగా వచ్చిన వారి కంటే అంగబలం, అర్ధబలం ఉన్నటువంటి బలమైన నాయకత్వాన్ని కార్యకర్తలు కోరుకుంటున్నారని తెలిపారు. తాము గ్రూపు రాజకీయాలు నడపబోమన్నారు. ఏ కార్యక్రమాలు నిర్వహించినా పార్టీ పరంగా చేపడతామన్నారు. తమ కుటుంబానికి ఎంతో రాజకీయ చరిత్ర ఉందన్నారు. తమ కుటుంబసభ్యులు సర్పంచ్‌గా, యార్డు ఛైర్మన్‌లుగా, పార్టీలో పట్టణ, మండల కమిటీ అధ్యక్షులుగా సేవలందించడం జరిగిందని తెలియజేశారు. తమకు అభ్యర్థిగా అవకాశం అధిష్ఠానం కల్పిస్తుందని ఆశిస్తున్నట్లు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు వివరించారు.

## మహిళ మిస్సింగ్ కేసు చేదించిన పోలీసులు

**తెనాలి, జులై 26, ప్రభాత వార్త :** మండలంలోని కఠెవరం గ్రామానికి చెందిన బెజవాడ అనూష తన భర్తతో చోటు చేసుకున్న ఘర్షణ నేపథ్యంలో తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్ళిపోవడంతో ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో, మంగళవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన క్రమంలో బుధవారం ఆ మహిళ



విజయవాడలో ఉన్నట్లు గుర్తించి ఆమెను పిల్లలను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు రూరల్ ఎస్సై చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు. భార్య, భర్తల వివాదాల క్రమంలో తొందరపడి అనర్దకరమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని ఆ కుటుంబాల వ్యద వర్ణణాతీతంగా మారుతుందని ఎవరూ కూడా ఎటువంటి సమస్యలున్నా సమర్దతతో పరిష్కరించుకోవాలని లేదా పోలీసులను సంప్రదించాలని ఎస్సై వెంకటేశ్వర్లు కోరారు.

## విజయవంతంగా జగనన్న సురక్ష కార్యక్రమం

### తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్

**కారంపూడి, జూలై 26 ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో విజయవంతంగా జరిగిందని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ బుదవారం తెలిపారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని 12 సచివాలయాల పరిధిలో నిర్వహించినట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజల వద్ద నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. గ్రామస్తుల నుంచి 4668 అర్జీలు అందగా, అధికారుల చొరవతో వాటిని పరిష్కరించి అర్హత పత్రాలు సురక్ష కార్యక్రమంలో అందించామన్నారు. ఇప్పటికీ కౌలు రైతు కార్డులు 1000 వరకు అందించామని, మరో 1000 కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భూ యజమానుల నుంచి సరైన స్పందన లేదన్నారు. ప్రభుత్వం భూమి యజమానికి, కౌలు రైతుకు రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. కౌలు రైతు కార్డు ఉంటే ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం కూడా రావడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు, ఆన్‌లైన్ సమస్యలు ఉంటే స్వయంగా తమను సంప్రదించాలని,



సరైన పత్రాలు తీసుకొని వస్తే పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తామని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేసినందుకు అన్ని శాఖల అధికారులు ఆయన అభినందనలు తెలిపారు.

## మదర్‌సా నిర్మాణానికి రూ50వేలు ఆర్థిక సహాయం అందచేత

**చిలకలూరిపేటటౌన్, జూలై26, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో ఖతీబ్ అతుల్ ఖుబ్రా మదర్‌సా నిర్మాణం కొరకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా బుధవారం సాయంత్రం మదార్సా సభ్యులకు రూ50వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కంజుల వీరారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, ఎవియం సుభాని, కరిముల్లా, అత్తలూరి షరీఫ్, షేక్ సైదా, షేక్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి జోగిరమేష్‌పై నిప్పులు చెరిగిన జనసేన కార్యదర్శి రాజారమేష్

**చిలకలూరిపేట, జూలై26, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను పిచ్చికుక్క అంటూ మం త్రి జోగి రమేష్ అనడం ఆ ప్రక్కనేఉన్న ముఖ్యమంత్రి జగన్ చిరునవ్వులు చిందించటాన్ని జనసేన పార్టీ చిలకలూరిపేట శాఖ బుధవారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర భ్ంగా ఉమ్మడి జిల్లా కార్యదర్శి మంత్రి జోగి రమేష్ గురించి మాట్లాడుతూ జోగి అంటే బూడిద అని అర్ధం అని, ఇలాంటి బూడిద కుక్క జోగి రమేష్ 2009లో కేవలం 1100 ఓట్లతో గెలిచి, 2014లో చిత్తుచిత్తుగా ఓడిపోయారని అన్నారు. 2019లో కాపులు అధికంగా ఉండే నియోజకవర్గం



లో పెదన ప్రజలు ఒకసారి చూద్దామని గెలిపించారని అన్నారు. అప్పుడు ఓట్లు కోసం ఆ నియోజకవర్గం లో పవన్‌కళ్యాణ్ అభిమానులు, నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి ఒక్కసారి నన్ను గెలిపించండి అని పెడబొబ్బలు పెట్టి ఎడిస్తే అతనిని గెలిపించారని రమేష్ తెలిపారు. నోరు అదుపులో లేని మంత్రులు, వారిని సమర్దించే ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన రీతిలో బుద్ది చెప్పటానికి సిద్దంగా ఉన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా ఇలాంటి చౌకబారు మాటలు మానుకొని రాష్ట్ర ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు షేక్ సుభాని, తోట రామాంజనేయులు, షేక్ మునీర్‌హసన్, పసుపులేటి సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపవరంలో వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన చైర్మన్, కమీషనర్

**నాదెండ్ల, జూలై26, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా పడుతున్న అధిక వర్షాలవల్ల పట్టణం నుంచి ఎయంజి ప్రక్కగా గణపవరం డొంకరోడ్డునందు డ్రైనేజి, వర్షపునీరు రోడ ్లపై నిలిచిపోవడం, రోడ్లు దెబ్బతినటం, దానిమీద రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతుండటం చూసిన మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చైర్మన్, కమీషనర్ల దృష్టికి తీసుకువచ్చారు. కాగా బుధవారం ఆ రోడ్డును



మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, మున్సిపల్ ఎఈ సిహెచ్ శ్రీనివాసరావు, పారిశుధ్య అధికారి షేక్ ఇస్మాయిల్‌లు పరిశీలించారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని, అధికారులను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆదేశించారు.

## గుండెపోటుతో వంకాయలపాడు హెచ్‌ఎం శ్రీనివాసరావు మృతి

**యడ్లపాడు, జులై 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎమ్ పెనుమాక శ్రీనివాసరావు(55) బుధవారం ఉదయం సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. 1995లో ఎస్‌ఏగా ఉపాధ్యాయుడిగా చేరిన అయన నూతక్కి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎమ్‌గాను తదుపరి మంగళగిరి ఎంఈవోగా విధులు నిర్వహించారు. గత మాసంలో అచ్చంపేట మండలం వేల్పూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించుతూ వంకాయలపాడు పాఠశాలకు బదిలీపై రావటం జరిగింది.



బుధవారం గుంటూరు చుట్టుకుంట వద్ద అపార్టుమెంట్‌లో నివసిస్తున్న అయన ఉదయం బాత్‌రూంలోకి వెళ్లి గంటకుపైగా రాకపోవడంతో కుటుంబ సభ్యులు డోర్ పగులగొట్టి చూడగా పడిపోయి ఉన్నాడని, వెంటనే స్దానికంగా ఉన్న అర్‌ఎంపీ వైద్యుడిని పిలిచి చూపించగా అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం గుంటూరులోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపసారు. అయనకు భార్య సుజాత, కుమారుడు మనోజ్, కుమార్తె హిమజ ఉన్నారు. వీరు ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో స్దిరపడ్డారు. శ్రీనివాసరావు మృతి విషయాన్ని తెల్సుకున్న వంకాయలపాడు పాఠశాల ఉపాధ్యాయులు అయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## ప్రశాంతంగా మొహర్రం వేడుకలు జరుపుకోండి

**యడ్లపాడు, జులై 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు గ్రామాన్ని ఎస్సై పి సురేష్ బుధవారం సందర్శించారు. అనాదిగా వస్తున్న మొహర్రం వేడుకల సందర్భంగా భారీగా ప్రజలు విచ్చేయనున్నారు. ఇక్కడ ప్రసిద్ది చెందిన భారీ అగ్ని గుండం ఏర్పాటుచేసిన ముజావర్లు పీర్లను చేతపట్టుకోని తిరిగే సన్నివేసాన్ని తిలకిస్తారు. ఈ సందర్భంగా ఎస్సై పి



సురేష్ గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి మొహర్రం వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. మొహర్రం పండుగ పదోరోజన జరిగే భారీ ఉత్సవాలకు బందోబస్తు నిర్వహణపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ పండుగను పండగలాగానే ఘనంగా అనందోత్సవాలతో నిర్వహించుకోవాలని ఎటువంటి చిన్నపాటి గొడవలు సృష్టించి వాటిని పెద్దవి చేసి సమస్యలు కొని తెచ్చుకోవద్దని, పూర్తిస్దాయిలో పోలీస్ నిఘా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ షేక్ మొహమ్మద్ యూనిస్, ఎంపీపీ 2 బాపనపల్లి శ్రీనివాసరావు, యంగ్రపల్లి వెంకట్రావు, షేక్ జాకీర్ హూసేన్, ముజావర్ బాజీ, దేగల వెంకటేశ్వర్లు, ముజావర్ సలాం, మాజీ ఎంపీటీసీ కట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో 1343 ధృవపత్రాలు పంపిణీ

**యడ్లపాడు, జులై 26, ప్రభాతార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమాలు అందించాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశపెట్టారని, దీనిని ప్రతి ఒక్కరూ



సద్వినియోగ పర్చుకోవాలన్నారు. తదుపరి ఎంపీడీవో వై హనుమారెడ్డి, ఇవోపిఅర్‌డి వరూధిని, అర్‌ఐ ఎం చక్రవర్తి, మండల సచివాలయ కన్వీనర్ అర్ చింతారావు, వైస్ ఎంపీపీ షేక్ నాజులా ప్రభుత్వ పధకాలపై అవగాహన కలుగజేసారు. అనంతరం 1343 మందికి పౌరసేవలకు సంబంధించిన వివిధ సర్టిఫికెట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి సభ్యులు బి బుల్లయ్య, పిఎస్ కె సాంబశివరావు, సచివాలయ సిబ్బంది, విఅర్‌వో కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## మణిపూర్ అల్లర్లకు ప్రధాని సమాధానం చెప్పాలి

**క్రోసూరు, జూలై 26 ప్రభాతవార్త :**

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ తక్షణమే సమాధానం చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి తిమిశెట్టి హనుమంతరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టాలని కోరుతూ ప్లకార్డుల ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో అల్లర్లకు అధికార బిజెపి



పార్టీయే కారణమని, అవకాశవాద రాజకీయాల వలనే అల్లర్లు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లకు సుమారు 60 వేల మంది కుకీ లు నిరాశ్రయులయ్యారన్నారు. జరుగుతున్న సంఘటనలు సామాజిక మాధ్యమాల ద్వారా బయటకు వస్తే గాని మోడీ స్పందించలేదన్నారు. బిఎస్‌పి నియోజకవర్గ నాయకులు గనుపల్లి శేఖర్ మాట్లాడుతూ గతంలో గుజరాత్‌లో కూడా ఇదే తరహా గొడవలు జరిగాయని, రెండు జాతుల మధ్య తగాదాలను ప్రోత్సహిస్తూ బిజెపి పార్టీ తన అధికారాన్ని సుస్థిరపరచుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు చిలకా ప్రభాకరరావు, టిడిపి పట్టణ యూత్ అధ్యక్షులు మల్లాల రామాంజనేయులు, సిపిఎం గ్రామ కార్యదర్శి చిలకా ఏషియా, టిడిపి నాయకులు యోహాను, రోశయ్య, జాను, మహిళా సంఘం నాయకులు విజయకుమారి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 30న మణిపూర్ సంఘటనకు నిరసనగా క్రైస్తవులతో శాంతి నిరసన ర్యాలీ

### -సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు

**గుంటూరు కల్చరల్, జూలై 26, ప్రభాతవార్త :**

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై కిరాతకంగా దాడులు చేసి, క్రైస్తవ మహిళలను బహిరంగంగా నగ్నంగా ఊరేగించి,సామూహికంగా మానభంగం చేసిన,సంఘటనలో బాధితులకు న్యాయం చేయాలని,యుసిసి ని ఆపాలని కోరుతూ ఈనెల 30వ తేది ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏసి కళాశాల నుండి అన్ని చర్చిలు మిని స్ట్రీలు పాస్టర్ అసోసియేషన్ల భాగస్వామ్యంతో వేలాది మంది క్రైస్తవులతో లాడ్జి సెంటర్ శాంతి నిరసన భారీ ర్యాలీ జరుగుతుందని ప్రముఖ చర్చిల భాగస్వామ్య సహకారంతో ర్యాలీని నిర్వహిస్తున్నామని ఐక్య వ్యవస్థాపకులు సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందరబాబు తెలియజేశారు.సంబంధిత పోస్టర్‌ను మంగళవారం గుంటూరులో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 8న న్యూఢిల్లీలో జంతర్‌మంతర్ దగ్గర యుసిసి వద్దంటూ రాజ్యాంగమే ముద్దు,మణిపూర్ క్రైస్తవుల దురాగతంపై శాంత్రి ప్రార్ధనలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు.మణిపూర్ రాష్ట్రంలో దారుణ పరిస్థితి నెలకొన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం చాలా బాధాకరమని దీనిపై రానున్న రోజుల్లో భారీస్థాయిలో ఉద్యమిస్తామని అన్నారు.కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్,రాష్ట్ర అధ్యక్షులు కందుల దీనమండ్ రాజు,క్రైస్తవ యువజన నాయకులు కట్ట దేవ్రాజు,ఐక్య ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ టి గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్‌ఎం

**గుంటూరు టౌన్, జూలై 26, ప్రభాతవార్త :**

స్థానిక రైల్వేస్టేషన్‌లో రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ లో గత రెండు రోజులుగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది.బుధవారం క్లెయింట్స్‌తో ఇంటరాక్టివ్ సెక్షన్‌లో పాల్గొని ప్రసంగించారు.లోక్ అదాలత్ వల్ల పెండింగ్‌లో ఉన్న కేసులు సత్వరమే పరిష్కరించడానికి మంచి అవకాశం అన్నారు.

## మణిపూర్ దురాగతాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి

### -అవగాహన సంస్థ సభ్యుల డిమాండ్

**గుంటూరు కల్చరల్, జూలై 25, ప్రభాతవార్త :**

మణిపూర్ దురాగతాలపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా అడ్డుకోవడం తగదని పార్లమెంట్‌లో ఇతర కార్యక్రమాలన్ని నిలిపివేసి రూల్ 267కింద మణిపూర్ మారణహోమం పై పూర్తిస్థాయిలో చర్చించాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం డిమాండ్ చేస్తుంది.విశ్రాంత ప్రిన్సిపాల్,విశ్లేషకులు ఎస్.రవిబాబు మాట్లాడుతూ మణిపూర్ మత విద్వేషకాండపై తాజాగా వెలుగుచూస్తున్న కథనాలు మరింతి హృదయవిదారకంగా ఉన్నాయని,ఒక స్వాతంత్ర్య యోధుడి భార్యను ఇంటిలో బంధించి సజీవదహనం చేసిన కర్కశత్వాన్ని చెప్పటానికి మాటలు రావడం లేదన్నారు.విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ దేశ అత్యున్నత చట్ట సభల్లో ఇంతటి కీలకమైన మణిపూర్ అంశాన్ని చర్చను నిరోధించడం దాటవేయడం ప్రభుత్వ నిరంకుశ పోకడలకు నిదర్శనమన్నారు.సమావేశంలో న్యాయవాదులు,ఎ.హరి,ప్రసాదరావు,సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.

## తరతరాలకు స్పూర్తిదాయకం కార్గిల్ విజయం

**గుంటూరు కల్చరల్, జూలై 25, ప్రభాతవార్త :**

కార్గిల్ విజయదినోత్సవం ప్రతిఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరపబడుతుందని 1999జూలై 26న భారతసైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొంటూ అవగాహన సంస్థ సభ్యులు ప్రత్యేక కార్యక్రమం జాతీయజెండాతో నిర్వహించి అమరజవాన్లకు నివాళులర్పించారు.అనంతరం విశ్రాంత ఆర్టీసీ అధికారి మల్లేశ్వరరావు మాట్లాడుతూ జూలై 26ను ప్రతి భారతీయుడు తరతరాలు గర్వంగా గుర్తుచేసుకున రోజన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గడ్డకట్టే చలిలో పర్వతాల్లో ఏమాత్రం సహకరించని వాతావరణంలో దాదాపు 60రోజుల పాటు రెండు దేశాలమధ్య జరిగిన యుద్ధంలో 527మంది భారత సైనికులు అమరులయ్యారన్నారు.కార్యక్రమంలో ఆర్.వి.సింగరయ్య,బండి జమదగ్ని,మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## రన్నింగ్ స్టాఫ్‌కు పార్కింగ్ స్థల పరిశీలన

**గుంటూరు, జూలై 26, ప్రభాతవార్త :**

గుంటూరు స్థానిక రైల్వేస్టేషన్‌లో నిత్యం రైళ్ళకు లోకో పైలట్లు డ్యూటీ మీద వెళ్తూ వస్తూ వుంటారు అయితే వారి వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో ఇబ్బందికి గురవుతున్నారని తెలుసుకున్న డిఆర్‌ఎం,ఏడిఆర్‌ఎం,సీనియర్ డిఎమ్ఇ, సీనియర్‌తో డిపిఒతో కలసి ప్లాట్‌ఫామ్ 7లో ఉన్న విఐపి కోచ్ సైడింగ్ ఎదురుగా పాడుపడిన స్థలంలో రేకుల షెడ్డుకు స్థలం పరిశీలించారు.



## టిడిపిలో చేరిన మాల మహానాడు అధ్యక్షుడు ఆశీర్వాదం

**సత్తెనపల్లి, జూలై 26 ప్రభాతవార్త :** నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం బుధవారం సాయంత్రం పట్టణంలోని పివిఎస్ కళ్యాణ మండపంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టిడిపిలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ ఆశీర్వాదంకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ కన్నా



లక్ష్మీనారాయణ నాయకత్వంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో టిడిపి పార్టీ విజయానికి, కన్నా విజయానికి కృషి చేస్తానన్నారు. ఆశీర్వాదం సత్తెనపల్లి నియోజకవర్గంలో మాలమహానాడు అధ్యక్షుడిగా గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో తురక మేరీగ్రేస్, చంద్రబాబు, వసంత, ఆతుకూరి నాగేశ్వరరావు, దుపాగుంట్ల జానకిరామారావు, ఏకుల రాజశేఖర్, చిన్నమల్లు మోహన్‌బాబు, పూజల వెంకటకోటయ్య, మొక్కపాటి రామచంద్రరావు, కట్టా రమేష్ పాల్గొన్నారు.

## నీరు పారాల్సింది కాలువలలో...ప్రభుత్వ ఆసుపత్రిలో కాదు

**సత్తెనపల్లి, జూలై 26 ప్రభాతవార్త :** నీరు పారాల్సి ంది ప్రభుత్వ ఆసుపత్రిలో కాదని కాలువలలో అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు నాగం కార్తీక్ ఎద్దేవ చేశారు. మంత్రి అంబటి రాంబాబు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్నారు కాని ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తి కాలేదన్నారు. ఆసుపత్రిలో నిర్మాణాలు జరిగే సమయంలో వర్షాలు పడుతుండగా అక్కడకు వచ్చిన రోగులు,



సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని, నోటికి అదుపులో పెట్టుకొని పని మీద దృష్టి సారించాలని హితవు పలికారు.

## యధేచ్ఛగా రహదారులపై ఆంబోతులు ...

### ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**సత్తెనపల్లి, జూలై 26 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు రహదారులలో ఆంబోతులు, ఆవులు ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో రెండు ఆంబోతులు కొట్టుకుంటూ రోడ్డు ప్రక్కన ఉన్న టిఫెన్ బండిపై పడటంతో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ విధంగా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆంబోతులు, ఆవులు సంచరిస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఆవుల యజమానులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలనే వాటిని స్వేచ్ఛగా రోడ్లపైకి వదిలేస్తున్నారన్నారు. పోలీసులు స్పందించి రహదారులపైకి పశువులు రాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మునగోడులో జగనన్న సురక్ష కార్యక్రమం

**అమరావతి, జూలై 26 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలు ఇంటి ముందుకే వచ్చి సమస్యల పరిష్కారాలు ఇంటి వద్దనే పరిష్కార మౌతున్నాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మునగోడులో జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా 421 ఫిర్యాదుల పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ సంక్షేమ



స్థాపనలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందుతుందన్నారు.

## ఇష్టారాజ్యంగా డిజేలు పెడితే చర్యలు తప్పవు

### : సి.ఐ. కోటేశ్వరరావు

**సత్తెనపల్లి, జూలై 26 ప్రభాతవార్త :** వివిధ కార్యక్రమాలకు ఇష్టారాజ్యంగా డిజేలు పెడితే చర్యలు తప్పవని రూరల్ సి.ఐ. కోటేశ్వరరావు హెచ్చరించారు. ఈ డిజే సిస్టం వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫోన్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఏ పార్టీ వారైనా తప్పకుండా పోలీస్ వారి అనుమతి తీసుకొని మాత్రమే డిజే సౌండ్ సిస్టమ్ నిర్వహించుకోవాలన్నారు.

## 75 తాళ్ళూరు హైస్కూల్లో "జగ్ భాగీదారి"

**పెదకూరపాడు, జూలై 26 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరులోని జిల్లా ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం "జగ్ భాగీదారి" కార్యక్రమంలో భాగంగా పి.ఎం శ్రీ పాఠశాల ప్రాముఖ్యతను, దానిలోని వివిధ అంశాలపై ప్రజలకు, విద్యార్ధులకు అవగాహన కల్పించడానికి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అంతకు



ముందు విద్యార్ధులకు పద్యాల విభాగంలో పోటీలను నిర్వహించారు. తర్వాత శారీరక, మానసిక ఆరోగ్యానికి ముఖ్యమైన యోగాను విద్యార్ధులచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, పీసి ఛైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అరుణశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## నేడు పిఎం కిసాన్ యోజన పథకం నగదు విడుదల

**క్రోసూరు, జూలై 26 ప్రభాతవార్త :**

ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం కింద 14వ విడత నగదును నేడు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.వేణుగోపాల్ బుధవారం తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో భూమి కలిగిన రైతులందరికీ ఏడాదికి మూడు విడతలుగా రూ.6 వేలు నగదును నేరుగా కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. రైతులందరూ పిఎం కిసాన్‌కు సంబంధించి ఈకెవైసి నమోదు చేయించుకోవాలన్నారు. క్రోసూరు మండలంలో 1371 మంది రైతులు ఇంకా ఈకెవైసి చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈకెవైసి నమోదు కాని వారి జాబితా ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. నమోదు చేయించుకోని రైతులకు ఈ విడత నగదు వారి ఖాతాలో జమ కాదని వివరించారు.

## ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి

**సత్తెనపల్లి, జూలై 26 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలని జై భీమ్ భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో జీరో డోర్ నెంబర్‌తో పదుల సంఖ్యలో ఓట్లు చేర్చడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలో సత్తెనపల్లితో పాటు నాలుగు మండలాల్లో 197 కేంద్రాల్లో జీరో డోర్ నెంబర్‌తో ఓట్లు నమోదు చేశారన్నారు. గతంలో బూత్‌లెవల్ అధికారులు ఓటర్ల జాబితా తయారీలో బాధ్యత వహించేవారని, ప్రస్తుతం వారి బాధ్యతను తగ్గించడం వలనే ఓటర్ల నమోదులో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ఓటర్లు కూడా తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేవో పరిశీలించుకోవాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ఎం.సుధాకరరావు, నాయకులు కమల్‌కుమార్, ఎం.దేవరాజ్, ఎం.వెంకట్రావు, రాజా, అబ్రహం, జానీ, జిలానీ, కరిముల్లా, కె.శ్రీనివాసరావు, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## జలమయమైన జంగాల కాలనీ

**అమరావతి, జూలై 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జంగాల కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటిమయమై గుడిసెల్లో నీరు ప్రవహిస్తుందని కాలనీవాసులు ఆరోపించారు. సిమెంట్ రోడ్లు మొత్తం గుంతలమయంగా ఉండడంతో నీళ్ళు నిలబడి చెరువులను తలపిస్తోందని వారు తెలిపారు. రోడ్డుపై నిలబడ్డ నీళ్ళలో చిన్నారులు ఆటలు ఆడారు. కొద్దిపాటి వర్షానికి జలమయమయ్యే జంగాల కాలనీపై అధికారులు దృష్టి సారించాలని కాలనీవాసులు కోరారు.

# మన వాతావరణ అంచనా వ్యవస్థలు ప్రపంచంలోనే అత్యుత్తమం: రిజిజు




**న్యూఢిల్లీ,జులై 26:** దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ పనితీరుపై కేంద్ర భూ విజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో వాతావరణ పరిస్థితులను అంచనా వేసే వ్యవస్థలు కొన్నేళ్లుగా కచ్చితమైన ఫలితాలతో ప్రపంచ దేశాలకన్నా అత్యుత్తమంగా పనిచేస్తున్నాయన్నారు. మనం విపత్తులను నిరోధించలేకపోయినప్పటికీ, భారత వాతావరణశాఖ జారీచేసే హెచ్చరికలను పాటించడం ద్వారా తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఐఎండి పాత్ర అత్యంత కీలకంగా మారిందన్నారు. వాతావరణంలో మార్పులను కచ్చితంగా అంచనా వేయడంలో కీలకపాత్ర పోషించే డాప్లర్ రాడార్ల సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తామన్న ఆయన, ప్రస్తుతం 35గా ఉన్న సంఖ్యను వచ్చే మూడేళ్లలో 68కి పెంచనున్నట్లు తెలిపారు. 2014 నుంచి ఐఎండి అద్భుతంగా పనిచేస్తోందన్న ఆయన, బిపర్ జోయ్ వంటి తుఫానులను కచ్చితంగా ట్రాక్ చేసిందంటూ ప్రశంసించారు.

# వడగళ్ల వాన దెబ్బకు విమానం గుల్ల..

## అత్యవసర ల్యాండింగ్



**రోమ్, జులై 26:** ఇటలీలోని మిలన్ నుంచి అమెరికాలోని న్యూయార్క్ జెకెఎఫ్ ఎయిర్‌పోర్టుకు బయల్దేరిన విమానం తీవ్రంగా దెబ్బతిని రోమ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన 185 నంబర్ విమానం 215 మంది ప్రయాణికులతో మిలన్ నుంచి బయల్దేరింది. ఆ సమయంలో వాతవరణం అనుకూలంగానే ఉంది. కానీ ప్రయాణం ఆరంభించిన 15 నిమిషాల తర్వాత తీవ్రమైన వడగళ్లు, పిడుగులతో కూడిన వానలో చిక్కుకుంది. దీంతో విమానం ముక్కు, రెక్కలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. విమానాన్ని నియంత్రించడం పైలట్లకు ఇబ్బందికరంగా మారింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా రోమ్‌లో ల్యాండింగ్ చేశారు. ఈ విషయంపై డెల్టా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి మాట్లాడుతూ, మిలన్ నుంచి న్యూయార్క్ బయల్దేరిన డెల్టా ఫ్లైట్ 185ను వాతావరణం కారణంగా రోమ్‌లో ల్యాండ్ చేశాం. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు' అని వెల్లడించారు. ప్రస్తుతం విమానం స్థితిని క్షుణ్ణంగా పరిశీలించామని వెల్లడించారు. విమానానికి జరిగిన నష్టాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. కానీ ప్రయాణికులు సోషల్ మీడియాలో పోస్టు చేసిన చిత్రాల్లో విమానం ముక్కు పూర్తిగా ధ్వంసమైనట్లు ఉంది. దీంతో పాటు రెండు ఇంజిన్లు, రెక్కలు కూడా వడగళ్ల కారణంగా దెబ్బతిన్నాయి. విమానంలో 215 మందిప్రయాణికులు, 8మందిసహాయక సిబ్బంది, ముగ్గురు పైలట్లు ఉన్నారు. వడగళ్ల వర్షంలో చిక్కుకొన్నాక విమానం ఒక్కసారిగా అదుపు తప్పిందని ప్రయాణికులు వెల్లడించారు. ఒకదశలో విమానం ముక్కలైపోతుందేమోనని తాము భయపడ్డామని ఓ ప్రయాణికురాలు పత్రిక లకు వెల్లడించారు. రోలర్‌కోస్టర్ ఎక్కినట్లు తమకు అనిపించిందని తన అనుభవాన్ని పంచుకొన్నారు.



# స్కూళ్లలో స్మార్ట్‌ఫోన్లు నిషేధించండి

## యునెస్కో గ్లోబల్ బ్యాన్ పిలుపు

**ప్యారిస్, జులై 26:** ప్రపంచవ్యాప్తంగా పాఠశాలల్లో, పాఠశాల దశలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లు వినియోగించడంపై నిషేధించాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్య సమితి విభాగం యునెస్కో అభిప్రాయపడింది. ఈ మేరకు ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. ఫోన్ ఎక్కువగా వాడడం వల్ల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, అధికస్థాయి స్క్రీన్ సమయం పిల్లల భావోద్వేగాలపై ప్రభావం పడుతోందని, వీటికి శాస్త్రీయంగానూ రుజువులు ఉన్నాయని విషయాన్ని కూడా తన నివేదికలో యునెస్కో పొందుపరిచింది. 'డిజిటల్ విప్లవం శక్తివంతమైందే కావొచ్చు. కానీ ముఖాముఖి బోధన అనేది పిల్లలకు చాలా అవసరం. ఆ అవసరాన్ని స్మార్ట్‌ఫోన్, డిజిటల్ టెక్నాలజీ చివరకు ఏఐ సాంకేతికత ఎప్పటికీ భర్తీ చేయలేవని ప్రభుత్వాలు కూడా గుర్తించాలని యునెస్కో సూచించింది. కరోనా టైంలో కోట్ల మంది డిజిటల్ ఎడ్యుకేషన్‌కి పరిమితం అయ్యారని తెలిసిందే. కానీ అదే సమయంలో ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్న లక్షల మంది పేదపిల్లలు పూర్తిగా చదువుకు దూరమయ్యారని యునెస్కో గుర్తుచేస్తోంది. అలాగే ఇప్పటికీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ కొనసాగించడాన్ని యునెస్కో తీవ్రంగా తప్పుబట్టింది. విద్యాసంస్థల్లో సాంకేతికత వివనియోగంపై చైనాను చూసి నేర్చుకోవాలని ప్రపంచానికి యునెస్కో సూచించింది. డిజిటల్ పరికరాలను బోధనా సాధనాలుగా ఉపయోగించడానికి చైనా సరిహద్దులను నిర్దేశించింది. మొత్తం బోధనా సమయంలో 30శాతానికి పరిమితంచేసిందని తెలిపింది. కరోనా టైంలోమాత్రమే చైనా ఆన్‌లైన్ విద్యను ప్రోత్సహించిందని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాక తిరిగి విద్యాసంస్థలకే రప్పించుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా యునెస్కో ప్రత్యేకంగా ప్రస్తావించింది.

# భారత్ నియంత్రణ రేఖ దాటడానికి రెడీగా ఉంది: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, జులై 26:** భారత్ గౌరవ ప్రతిష్టలను కాపాడుకోవడానికి నియంత్రణ రేఖను దాటడానికి సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా సైన్యానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఆయన ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్ని ప్రసంగించారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. 'మనకు పాకిస్థాన్ వెన్నుపోటు పొడిచింది. భారత్ యుద్ధం చేయాల్సి వచ్చింది. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు వందనం చేస్తున్నాం. దేశం యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి నపరిస్థితి నెలకొన్న ప్రతిసారి ప్రజలు పరోక్షంగా మద్దతుగా నిలిచారు.

యుద్ధరంగంలో అసవరమైన చోట సైనికులకు నేరుగా మద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నేను కోరుతున్నాను. దేశ గౌరవ ప్రతిష్టల కోసం మేము ఎక్కడి వరకైనా వెళ్లేందుకు సిద్ధమే. అవసరమైతే నియంత్రణ రేఖనూ దాటతాం. అందుకు మేము రెడీగా ఉన్నాం అని వ్యాఖ్యానించారు. సైన్యం సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతున్నంత సేపు శత్రువులకు ఇటు వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఉండదని రాజ్‌నాథ్ అభివర్ణించారు. కేవలం కార్గిల్ యుద్ధంలోనే కాదు, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పలుమార్లు సైన్యం తమ ధైర్య సాహసాలతో దేశం గర్వించేట్లు చేసిందన్నారు.
మరోవైపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు.' సాయుధ దళాల అసాధారణ ధైర్య సాహసాలను ప్రజలు చిరకాలం గుర్తుంచుకొంటారు. భవిష్యత్తు తరాలకు వారి గాథలు స్ఫూర్తినిస్తాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివస్ భారత వీరుల ధైర్య గాథను గుర్తుకు తెస్తుంది. వారు ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. వారికి హృదయ పూర్వక నివాళి'అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

# మైక్ కట్ చేయడం.. నాకు ' అవమానమే': ఖర్గే

**న్యూఢిల్లీ, జులై 26:** మణిపూర్ హింసపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ పార్లమెంటులో వివరణ ఇవ్వాలని విపక్ష సభ్యులు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో రాజ్యసభలో మాట్లాడుతున్న క్రమంలో మైక్ కట్ చేయడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తన ఆత్మాభిమానాన్ని సవాలుచేయడమేనన్న ఆయన, చైర్మన్ అనుమతితో మాట్లాడుతున్నప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనన్నారు. బుధవారం ఉదయం ఎగువసభ ప్రారంభమైన తర్వాత మాట్లాడిన మల్లికార్జున ఖర్గే పలు అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నానని చెప్పారు. '267 కింద 50 మంది నోటీసులు ఇచ్చినప్పటికీ పార్లమెంటులో మాట్లాడేందుకు నాకు అవకాశం రాలేదు. కనీసం నేను మాట్లాడేటప్పుడైనా, అది పూర్తికాకుండానే నా మైక్‌ను ఆఫ్ చేశారు. ఇది నా హక్కులను భంగం కలిగించడమే. ఇది నాకు అవమానకంమే. వాళ్లు నా ఆత్మగౌరకవాన్ని సవాలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తుందనుకుంటే, అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అనిన మల్లి కార్జున ఖర్గే పేర్కొన్నారు. మంగళవారం సభలో చోటు చేసుకున్న వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ అధికార పక్షం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అగ్రనేత మాట్లాడిన వెంటనే విపక్ష సభ్యులు ఆయనకు మద్దతుగా నిలిచి నినాదాలు చేశారు. దీంతో అది కార పార్టీ సభ్యులు కూడా 'మోడీ మోడీ' అంటూ ప్రతి నినాదాలు చేయడంతో సభ మొత్తం గందర గోళంగా మారింది. ఈ నేపథ్యంలో సభను క్రమపద్ధతిలోకి తీసుకురావాలని విపక్షనేత ఖర్గేతో పాటు సభాపక్షనేత పీయూష్ గోయల్‌లకు చైర్మన్ జన్‌దీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇరుపక్షాల సభ్యుల నినాదాలతో ఎగువసభ హోరెత్తిపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు.



## మతం నుంచి వ్యక్తిని, కమ్యూనిటీని బహిష్కరించే

# అధికారం ఏ వక్ఫ్‌బోర్డుకు లేదు

## కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతిఇరానీ



**న్యూఢిల్లీ, జులై 26:** ఓ మతం నుంచి కమ్యూనిటీని గానీ, వ్యక్తిని గానీ బహిష్కరించే అధికారం దేశంలోని ఏ వక్ఫ్‌బోర్డు లేదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతిఇరానీ బుధవారం స్పష్టం చేశారు. అహ్మదీయ కమ్యూనిటీని ముస్లిమేతరులుగా అభివర్ణిస్తూ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు ఓ తీర్మా నాన్ని ఆమోదించడంతో చెలరేగిన గొడవ నేపథ్యంలో కేంద్రమంత్రి స్మృతిఇరాని పై విధంగా అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు వైఖరిని ప్రముఖ ముస్లిం సంస్థ జామాయిత్ ఉలేమా-ఇ-హింద్ మంగళవారం మద్దతు పలికింది. ఈ విషయమై కేంద్రమంత్రి స్మృతిఇరానీ మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వక్ఫ్‌బోర్డులు పార్లమెంట్ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అందుకు విరుద్ధంగా ఏ వక్ఫ్‌బోర్డు వ్యవహరించలేదని, పార్లమెంట్ గౌరవాన్ని, అది చేసిన చట్టాలను ఉల్లంఘించలేదని కేంద్రమంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఫత్వాద్వారా మార్పులు చేసేందుకు ఏ వక్ఫ్‌బోర్డుకు అనుమతి లేదన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రధానకార్యదర్శి నుంచి తాము సమాధానం కోరుతున్నామని, వాస్తవాలేమిటో తమ ముందుంచాలని చీఫ్ సెక్రటరీని కోరుతున్నామని కేంద్రమంత్రి అన్నారు. అలాగే ఈ వివాదంపై అహ్మదీయ ముస్లిం సమాజం నుంచి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి అందిందని కేంద్రమంత్రి స్మృతిఇరానీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ స్పందన కోసం తాము ఎదురు చూస్తున్నామని అన్నారు.

## దేశంలో కరోనా తాజా

# కేసులు-60

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 60 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,008 మంది కోలుకోగా 1469 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,70,090కి చేరగా, 80,21,467 మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,094కి చేరింది. అందులో 68,34,130మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

# ఆస్ట్రేలియా తీరంలో డజన్ల కొద్దీ పైలట్ తిమింగలాల మృతి!




**ఆస్ట్రేలియా, జులై 26:** ఆస్ట్రేలియాలోని ఓ సముద్ర తీరానికి 100కుపైగా పైలట్ తిమింగలాలు కొట్టుకొచ్చాయి. వీటిల్లో సుమారు 50కిపైగా ప్రాణాలు కోల్పోయాయి. మిగిలిన వాటి ప్రాణాలు కాపాడేందుకు సహాయక బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. తూర్పు అల్బానికి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలోకి చెయిన్స్ బీచ్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది. మంగళవారం సాయంత్రం తీరానికి ఒక్కసారిగా డజన్ల కొద్దీ తిమింగలాలు కొట్టుకొచ్చాయి. చాలా వరకు తీరంలోని ఇసుకలో నిస్సహాయంగా చిక్కుకుపోయాయి. వీటిని రక్షించడానికి వైల్డ్‌లైఫ్ సహాయక బృందాలు రంగంలోకి దిగారు. బుధవారం ఉదయం నాటికే దాదాపు 36 పైలట్ తిమింగలాలు మృతి చెందాయి. ఆ తర్వాత వీటి సంఖ్య 51కి చేరింది. తాము మిగిలిన వాటిని రక్షించేందుకు యత్నిస్తున్నామని వైల్డ్‌లైఫ్ సర్వీస్ రీజనల్ మేనేజర్ పీటర్ హార్టీ వెల్లడించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రైమరీ ఇండస్ట్రీస్, జీవ వైవిధ్య శాఖ, వన్య ప్రాణి సంరక్షణ శాఖ అధికారులు ఇక్కడ సహా యక చర్యలు చేపట్టారు. ప్రజలు ఈ తీరం వద్దకు రావద్దని అధికారులు అభ్యర్థించారు. ఈ పరిస్థితిపై వన్యప్రాణి విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వానిస్సా పిరోట్టా మాట్లాడుతూ, 'ఒక్కసారి తిమింగలం ఇసుకలో చిక్కుకొంటే, దాని అంతిమ ఘడియలు మొదలైనట్లే' అని వ్యాఖ్యానించారు. ఈ బీచ్‌లో తిమింగలాల కళేబరాల నుంచి వచ్చే మాంసం వాసన షార్క్ చేపలను ఆకర్షిస్తుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ ప్రాంతం లో సముద్రం వద్దకు వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. పైగా పశ్చిమ ఆస్ట్రేలియా తీరంలో షార్క్‌ల సంచారం చాలా ఎక్కువగా ఉం టుంది. పైలట్ వేల్స్, చాలా అరుదైన జీవులు, తిమింగలాలు రెండు మూడేళ్లకు ఒకసారి బిడ్డను కంటాయి. ఆ బిడ్డను పెంచడానికి తల్లి కొన్ని నెలల పాటు తిండీ తిప్పలూ లేకుండా ఉండిపో తుంది. అంతేకాకుండా ఆ బిడ్డ పెద్దదై తోడు వెతుక్కునే వరకూ కంటికి రెప్పలా కాపాడుకోవడానికి కొన్ని తిమింగలాలు మళ్లీ గర్భం దాల్చకుండా జాగ్రత్త పడతాయట. వీటి సంఖ్యతగ్గి పోవడానికి ఇది కూడా ఒక కారణం. పునరుత్పత్తి దశ దాటిన తర్వాత చాలా కాలం జీవించే ప్రాణులు మనిషి తర్వాత తిమింగలాలే. 40 యేళ్లకల్లా తిమింగలాలు పునరుత్పత్తి శక్తిని కోల్పోతాయి.

# విద్యుత్ సరఫరాపై బీహార్‌లో నిరసన, కాల్పుల్లో ఒకరి మృతి



**పాట్నా, జులై 26:** బీహార్‌లోని కటిహార్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ సరఫరాపై ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు కాల్పులు జరపడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన బార్సోలైలోని సబ్‌డివిజన్ ఆఫీసర్ కార్యాలయం సమీపంలో జరిగింది. నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ ఏర్పడింది. తమ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ సబ్ డివిజనల్ కార్యాలయం సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇది ఉద్రిక్తతలకు దారితీసింది. పోలీసులు లాఠీఛార్జ్ చేసే పరిస్థితి వచ్చింది. కొంతమంది రాళ్లదాడికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అయితే ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. కాల్పుల్లో మరణించిన వ్యక్తిని 34 ఏళ్ల ఆలంగా గుర్తించారు. అతను బసల్ గ్రామానికి చెందినవాడు. స్థానిక మీడియా కథనాల ప్రకారం విద్యుత్ శాఖ తీరుకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన తెలిపారు. ఈ ప్రదర్శన సందర్భంగా కొంతమంది విద్యుత్ శాఖ కార్యాలయంపై దాడి చేశారని తెలుస్తోంది. పోలీసులు రంగప్రవేశం చేసి అదుపు చేసే ప్రయత్నం చేశారు. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు.

# మూడువేల కార్లతో వెళుతున్న నౌకలో భారీ అగ్నిప్రమాదం!



**ఆమ్‌స్టర్‌డామ్, జులై 26:** నెదర్లాండ్‌కు చెందిన ఓ సరకు రవాణా నౌకలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దాదాపు 3 వేల కార్లతో నార్త్ సీ వెళుతున్న ఈ నౌకలో ఒక్కసారిగా చెలరేగాయి. ప్రమాద తీవ్రత పెరగడంతో భయాందోళనకు గురైన సిబ్బంది తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కొందరు సముద్రంలో దూకినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు సిబ్బందిని బయటకు తీసుకువచ్చారు. అయితే ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణ్యాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. నౌక పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అందులోని కార్లు దగ్ధమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని అన్నారు. జర్మనీలోని బ్రెమెన్ పోర్టు నుంచి ఈజిప్టులోని మరో పోర్టుకు ఫ్రైమాంటిల్ హైవేనౌక 2857 కార్లతో బయలుదేరింది. అందులో కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. సముద్రంలో ప్రయాణిస్తున్న నౌక అమేలాండ్ ద్వీపానికి 27 కిలోమీటర్ల సమీపంలో ఉండగా అందులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు అదుపులోకి వచ్చే అవకాశం కనిపించకపోవడంతో అందులో ఉన్న సిబ్బంది కొందరు సముద్రంలోకి దూకినట్లు సమాచారం. సమాచారం తెలుసుకున్న డచ్ కోస్ట్ గార్డ్ వెంటనే హెలికాప్టర్లు, బోట్ల సాయంతో అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. నౌకలో మొత్తం 23 మంది సిబ్బంది ఉండగా వారందరినీ రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకువచ్చారు. అందులో ఓ వ్యక్తి అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించగా చాలా మందికి గాయాలయ్యాయి. మంటలు అదుపులోకి వచ్చే అవకాశం లేకపోవడంతో భారీ నౌక మునగకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మదనపల్లెలో కిలో టమాటా రూ.168

## మార్కెట్‌యార్డులో అత్యధిక ధర ఇదే, 30కిలోల టమాటా బాక్స్ రూ.5040



**మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :** టమోటా రైతులకు పండగే పండగ అంటూ ఎటు చూసినా చర్చించుకోవడం జరుగుతోంది. దేశ వ్యాప్తంగా టమోటా ధరలపైనే చర్చ జరుగుతోంది. అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా మార్కెట్‌యార్డులో టమోటాలు కొనుగోలు చేసి రైతు బజారుల్లో రూ.50లకే విక్రయిస్తున్నారు. బుధవారం మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజీ టమోటా రూ.168లు అత్యధిక ధర పలికింది. మార్కెట్‌యార్డు ఏర్పడినప్పటి నుంచి టమోటాకు ఇంత ధర పలకడం ఇదేనంటూ అధికారులు చెబుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1560నుంచి 1680ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ.5040లు ధర పలకింది. 361 మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత 26 రోజులుగా ధరలు ఘననీయంగా పెరిగాయి. సామాన్య ప్రజానీకానికి టమోటా అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి. హోల్‌సేల్ ధరలు మార్కెట్‌లో కిలో రూ.168లు ఉంటే బయట ప్రాంతాల్లో కిలో రూ.200ల వరకు ధరలు పలుకుతున్నాయి. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్‌యార్డులో ఫిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

# మొబైల్ చూస్తూ జారిపడ్డ ఫిజీ ప్రధాని: తలకు తీవ్ర గాయం

**సువ , జులై 26:** ఫిజీ ప్రధానమంత్రి సితివేణి రబుకా ప్రమాదానికి గురయ్యారు. మొబైల్ ఫోన్ చూస్తూ కిందపడిపోవడంతో ఆయన తలకు దెబ్బతగిలింది. దీంతో ప్రధాని చైనా అధికారిక పర్యటనను అనూహ్యంగా రద్దు చేయాల్సి వచ్చిందని ఫిజిలోని చైనా రాయబార కార్యాలయం ప్రకటించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి గెంగ్డూలో జరిగే ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడల ప్రారంభోత్సవానికి ఫిజీ ప్రధాని హాజరుకావాల్సి ఉండగా ఈ ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ఒక ముఖ్యమైన దౌత్య కార్యక్రమంగా నిలవనుంది. అయితే తలకు గాయం కావడంతో చైనా పర్యటన రద్దు అయిందని స్వయంగా ప్రధా ని వెల్లడించారు. ఫోన్‌ని చూస్తూ మెట్లు దిగుతుండగా జారిపడ్డానని, దాంతో తలకు గాయమైందని తెలిపారు. ఈ సంఘటన కారణంగా పర్యటనకు రావడం లేదని చైనాకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెందిన కొత్త బిల్డింగ్ ప్రవేశ ద్వారం వద్ద మొబైల్ చూస్తూ పొరపాటున మెట్లపై జారి కిందపడిపోయాను. ఈ ప్రమాదంతో తలకు గాయమైంది. ఇప్పుడే ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చాను అని పేర్కొన్నారు.

కాగా గాయం నుంచి కోలుకున్న తర్వాత అధికారిక పర్యటన కోసం భవిష్యత్తులో చైనా నుంచి ఆహ్వానాలు అందుతాయని రబుకా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటన రద్దు ఫిజీ, చైనా మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం చూపదని భావిస్తున్నట్లు వెల్లడించారు.





# తిరుమలలో జడివాన

**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తిరుమలను జడివాన వీడలేదు. బుధవారం ఉదయం నుంచి కూడా అడపాదడపా చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. సాయంత్రం అర్ధగంటపాటు చిరుజల్లులతో జడివాన కురిసింది. వరుసగా కురుస్తున్న వర్షాలకు తిరుమలలో చలితీవ్రత పెరిగింది. చల్లటిగాలులు వీస్తున్నాయి. భక్తులు ఉదయం నుంచే గదుల నుంచి బయటకు రావాలంటే చలికి వణుకుతున్నారు.

# తప్పిపోయిన మహిళల్లో చాలా మందిని గుర్తించాం

## ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం 26 వేల మంది మిస్ అయితే 23,300 మంది ఇళ్లకు చేరారు: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

**కర్నూలు, జులై 26, ప్రభాతవార్త :** జాతీయ నేర గణాంకాల విభాగం లెక్కల మేరకు రాష్ట్రంలో 26వేల మంది మహళలు మిస్ అయ్యారు... వారిలో 23,300 మంది ఇళ్లకు చేరారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి వివరించారు. ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్త ంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. బుదవారం ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. నేర నియంత్రణకు తీసుకోవలసిన విషయాల పై ఉమ్మడి జిల్లా అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు ,సిఐలకు పలు సూచనలు , సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి కర్నూలు పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీరారెడ్డిలతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. రాష్ట్రంలో మిస్సింగ్ కేసులలో 26వేల మందిలో 23,300 మందిని గుర్తించి ఇళ్ళకు చేర్చామన్నారు. నేరాలు తగ్గించడమే ముఖ్య లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, గత 3 సంవత్సరాలతో పోలిస్తే 6 నెలల కాలంలో నేరాలు గణనీయంగా తగ్గా యన్నారు. అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని, కర్నూలు, నంద్యాల జిల్లాలో గత 6 నెలల కాలంలో క్రైమ్ ఏవిధంగా ఉందో పరిశీలించామన్నారు. గత 3 సంవ త్సరాలతో పోల్చి చూశామన్నారు. గణనీయంగా నేరాలు తగ్గాయన్నారు. బాడీలీ అఫెన్స్, మర్డర్, డౌరీ డెత్, హత్యప్రయత్నాలు మొదలగు గ్రేవ్ క్రైమ్ కర్నూలు జిల్లాలో 27శాతం తగ్గాయన్నారు.బాడీలీ అఫెన్స్ నంద్యాల జిల్లాలో 25 శాతం తగ్గాయన్నారు. మహిళల పై నేరాలు కర్నూలు జిల్లా లో 46 శాతం, నంద్యాల జిల్లాలో 65 శాతం తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాలు కర్నూలు జిల్లాలో 39శాతం, నంద్యాలలో 36 శాతం తగ్గాయ న్నారు. ఎస్సీ ఎస్టీ నేరాలలో 27 శాతం తగ్గాయన్నారు.



కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

దిశా యాప్ తో ముఖ్యంగా మహిళల పై నేరాలు చాలా వరకు తగ్గాయన్నారు. దిశా యాప్ కు ఫిర్యాదులు బాగా వస్తున్నాయన్నారు.. వాటిని పరిష్కరించడం తో నేరాల తగ్గడం కనిపించిందన్నారు. గత సంవత్సరంలో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ ఏర్పాటు చేశామన్నారు. దానితో మంచి ఫలితాలు వచ్చాయ న్నారు. మేజర్ గ్రేవ్ కేసులలో 120 కేసులకు గాను, 100 కేసులలో ఫలితాలు వచ్చాయన్నారు. డెత్ పెనాల్టీ మరియు, 30 ఏళ్ళ నుండి 40 ఏళ్ళ వరకు కూడా జైలు శిక్షలు విధించడం జరిగిందన్నారు. క్రైమ్ తగ్గడంతో పాటు, కంట్రోల్ లో ఉంచుతున్నారు. రౌడీ మూకల పై గట్టి నిఘా ఉంచామన్నారు. పోలీసు యంత్రాంగం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. గత సంవత్సరం లో రౌడీ మూకలపై, అక్రమ మద్యం రవాణా చేసే గ్యాంగ్ ల పై పీడీ యాక్టు క్రింద 35 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా పీడి యాక్టులు సిద్ధం చేశామన్నారు. గత సంవత్సరాలలో పోలీసులు చేసిన పని విధానాన్ని అందరికి వర్తింపజేస్తున్నామన్నారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు ఆయా పోలీసు స్టేషన్ లలోని ప్రాధాన్యత గల కేసులలో ప్రతి పోలీసు అధికారికి 10 కేసుల చొప్పున కేటాయించి అన్ని కేసులు పరిష్కరిస్తున్నామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా 13 వేల కేసులు అందజేస్తే 1400 కేసులు ట్రయల్ పూర్తయి 62 శాతం రికార్డు స్థాయిలో కన్విక్షన్ వచ్చిందన్నారు. ఎస్సైలకు పదోన్నతులు రావడం లేదని వినతి పత్రం అందజేశారన్నారు. సానుకూలంగా పరిశీలించామన్నారు. పోలీసుశాఖలోని ఎస్సైలకు సిఐలుగా పదోన్నతులు కల్పిస్తున్నామన్నారు. సూపర్ న్యూమరి డిఎస్పీలను రెగ్యులర్ డిఎస్పీలుగా పదోన్నతులు కల్పించామన్నారు. గత 3 సంవత్సరాలలో ఎన్‌సీఆర్‌బీ డేటా ప్రకారం మిస్సింగ్ కేసులలో 26 వేల మందిలో 23,300 మంది ట్రేస్ అయి ఇళ్ళకు చేరుకున్నారన్నారు. ట్రేస్ అయ్యే కొద్ది కేసులు పూర్తిగా తగ్గుతూ వస్తాయన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్

# రేషన్ షాప్ డీలర్ల ఆరోపణల్లో వాస్తవం లేదు

## ఒక్క గింజ తేడా లేకుండా కార్డుదారులకు సరఫరా చేస్తున్నాం

### ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 26 ప్రభాతవార్త:**మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్స్ (ఎండియు) ఆపరేటర్ల వ్యవస్థతో తమకు నష్టం వాటిల్లుతోందని గతంలో విజయవాడలో జరిగిన సమావేశంలో రేషన్ షాప్ డీలర్లు తమపై చేసిన ఆరోపణలో ఏమాత్రం వాస్తవం లేదని ఎండియు ఆపరేటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుడిచేటి కిషోర్‌కుమార్ ఖండించారు.మంగళవారం సాయంత్రం ఆయన యూనియన్ నాయకులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఎండియు ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్‌ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో వినతిపత్రం అందచేసి సమస్యలను వివరించారు.దీనికి స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రమాద బారిన పడి మరణించిన 58 మంది ఎండియు ఆపరేటర్లకు ఒక్కొక్కరికి లక్ష రూ॥ల చొప్పున ఇచ్చేలాగా సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తానన్నారు.ఇన్సూరెన్స్ పేపర్‌సలోని తప్పులను సరిదిద్దుతూ కొత్త ఇన్సూరెన్స్ పేపర్లను ఎండియు ఆపరేటర్లకు అందచేస్తామన్నారు.అలాగే వాహన మిత్ర డబ్బులను అందరికీ వచ్చేలాగా చేస్తామని,ఎండియు ఆపరేటర్ల వాహనాలకు ఫిట్‌నెస్ అపరాధం లేకుండా చేస్తామన్నారు.ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషోర్‌కుమార్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రౌతు సూర్యనారాయణతో కలిసి మాట్లాడుతూ రేషన్ డీలర్లు తమ ఎండియు ఆపరేటర్లపై చేసినవి నిరాధార ఆరోపణలని ఖండించారు.తాము ఒక్క గింజ కూడా తేడా లేకుండా కార్డుదారులకు బియ్యం సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.కరోనా లాంటి విపత్కర సమయంలో సైతం ఒక్కో ఆపరేటర్ 1500 నుండి 2 వేల ఇండ్లకు రేషన్ అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు.డీలర్లకున్న సమస్యలను ప్రభుత్వం ముందు చెప్పుకోవచ్చు కానీ..తమ ఎండియు ఆపరేటర్లపై నిందలు వేయడం సరికాదన్నారు.ఎండియు ఆపరేటర్ల విధానం రాకముందు రేషన్ డీలర్లు 100 శాతం కార్డుదారులకు బియ్యం ఇచ్చేవారా అని ప్రశ్నించారు.ఇకనైనా తమ ఆరోపణలు చేయడం మానుకోవాలని రేషన్ డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,కోశాధికారి సాంబశివరావు,సుధాకర్‌రెడ్డి, వేణు, అరవింద్,రామాంజనేయులు, దేవ,హేమంత్, తోట కుమార్, చిరంజీవి, అలాగే 26 జిల్లాల ఎండియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీమ ప్రాజెక్టులు రద్దుచేసిన జగన్

>> మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రాజేస్తున్నారని అన్నారు.. యువగళం పాదయాత్రలో లోకేష్ రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేసేలా ఒక ప్రణాళిక ప్రకటించారని, అవకాశాలు గని అయిన రాయలసీమను అభివృద్ధి చేస్తే రాష్ట్రం రూపురేఖలే మారిపోతాయన్నారు..గతంలో నీటికోసం తలెత్తిన సమస్యలను చాలా వరకు పరిష్కరించామని చంద్రబాబు వెల్లడించారు.. బుధవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై చంద్రబాబు సుదీర్ఘమైన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మీడియాకు వివరాలు అందించారు. రాష్ట్రంలో రాయలసీమ తీవ్ర నీటి ఎద్దడి ఉంటుందని, ఈ కారణంగా సీమ నీటికష్టాలు తీర్చటానికి ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టును తీసుకొచ్చారన్నారు. కృష్ణా మిగులు జలాలను కరువు ప్రాంతానికి అందించటంకోసం, నలుగురు సిఎంలను ఒప్పించారన్నారు. ఆ ప్రాజెక్టుతో తమిళనాడుకు కూడ మంచినీరు అందించారని తెలిపారు. తెలుగుగంగ తర్వాత గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులతో మొత్తం రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఎన్టీఆర్ తలచారని అన్నారు. తాను వచ్చాక పట్టిసీమ నిర్మించి, కృష్ణాజలాలను సీమకు అందించానని అన్నారు. దేశమంతా ఆలోచిస్తున్న నదుల అనుసంధానం ప్రాజెక్టులో ఇదొక తొలి అడుగు అన్నారు.. నదుల అనుసంధానం చేయగలిగితే రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వవచ్చని ఆలోచించి దానికి అనుగుణంగా ఒక బ్లూప్రింట్ తయారు చేశామన్నారు.. గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, పెన్నా నదులతో కలిపి మొత్తం రాష్ట్రంలో చిన్నవి పెద్దవి 69 నదులు ఉన్నాయన్నారు. గోదావరిపై నిర్మించిన పోలవరం ప్రాజెక్టు పూర్తయితే, ఆ నీటిని నేనరుగా వివిధ మార్గాల్లో ఇచ్ఛాపురం వరకు అందించేలా ప్రణాళికలు చేశామని తెలిపారు. అదే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు మరోపక్క పోలవరం కుడికాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి నీటిని తరలించి, శ్రీశైలంలోని కృష్ణానీటిని రాయలసీమకు తరలించేలా ప్రణాళికలు తయారుచేశామని తెలిపారు. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి వచ్చే కృష్ణానీటిని వైకుంఠపురంలో ఒక బ్యారేజీ కట్టి అక్కడి నుంచి పల్నాడుజిల్లా నకిరికల్లులోని నాగార్జునసాగర్ కుడికాలువకు కలపాలని ఆలోచించామన్నారు.. దీనికి సంబంధించిన పనులకు టెండర్లు కూడ పిలవటం జరిగిందన్నారు. అదే సమయంలో బోల్లాపల్లిలో రిజర్వాయర్ కట్టి, నల్లమల ఫారెస్ట్‌లో ఒక 35 కిమీ టన్నెల్ నిర్మిస్తే, గోదావరి నీరు నేరుగా పెన్నానదికి వెళ్తుందన్నారు. అక్కడ నుంచి నేరుగా రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లకు కేంద్రబిందువైన బనకచర్ల రిజర్వాయర్‌కు నీటిని తరలిస్తే, అక్కడి నుంచి కండలేరు, సోమశిల వరకు నీటిని పంపవచ్చన్నారు. ఈ మొత్తం ప్రణాళికతో నదుల అనుసంధానం మొత్తం పూర్తవుతుందన్నారు. ఈ విధమైన ఆలోచన, దూరదృష్టితో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచించానని అన్నారు.

సాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి పదేళ్లలో రూ.68,293 కోట్లు ఖర్చుపెడితే, వైకాపా నాలుగేళ్లలో రూ.22,165 కోట్లు మాత్రమే వెచ్చించిందని అన్నారు. తెదేపా ప్రభుత్వం మొత్తం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి 2014-19 లో రూ.68,293 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. ఈప్రభుత్వం రూ.22,165 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. మొత్తం బడ్జెట్‌లో తెదేపా ప్రభుత్వం 9.63 శాతం నిధులను సాగునీటి రంగానికి ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం 2.35 శాతమే ఖర్చుపెట్టిందన్నారు.ఆ నిధులు, పనులు చేయటానికి కాదని, కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టు సంస్థలకు దోచిపెట్టారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్య ఈ సిఎంకు తెలియదు అని అన్నారు. నాటకాలు ఆడాడని, మొదటిసారి అసెంబ్లీలో మాట్లాడుతూ, గోదావరి నీటిని శ్రీశైలానికి తీసుకొస్తానని ప్రగల్భాలు పలికారని, తెలంగాణ సిఎం ఒప్పుకున్నారని గొప్పలుచెప్పారన్నారు. తాను అపుడే చెప్పానని, మీ ఆలోచనలు సాధ్యం కావని, తెలుగుగంగ అనుభవంతో ఏం చేయాలో అదిచేయండని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో సాగునీటిరంగానికి జరిగిన కేటాయింపులు, వెచ్చించిన నిధులు గురించి వివరిస్తూ బడ్జెట్‌లో పెట్టింది రూ.43,572 కోట్లు అయితే ఖర్చుపెట్టింది రూ.55,893.71 కోట్లు అని తెలిపారు. అదే తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధి అన్నారు. అదనంగా నీరు-ప్రగతి కార్యక్రమం కింద 12,400.23కోట్లు ఖర్చుపెట్టామన్నారు.. అదేవిధంగా రాయలసీమ ప్రాజెక్టుల నిర్మాణానికి తెదేపా ప్రభుత్వం, వైకాపా చేసిన ఖర్చును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా చంద్రబాబు వివరించారు. రాయలసీమకు సాగునీటిని అందించే అతిముఖ్యమైన తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 2014-19లో రూ.504 కోట్లు ఖర్చుపెడితే వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.383 కోట్లు ఖర్చుచేసిందన్నారు..అంతేకాకుండాఈ నాలుగేళ్లలో అదనపు ఆయకట్టు పెంచటానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. మొత్తం ప్రాజెక్టు 2020 నాటికి పూర్తిచేస్తామన్నారని, ఇంతవరకు అతీగతీ లేదన్నారు. హంద్రీనీవా మొత్తం ఆయకట్టు 5,33,417 ఎకరాలని, టిడిపి ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.4,162 కోట్లుకాగా, వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం రూ.515 కోట్లు మాత్రమే అనానరు. టిడిపి హయాంలో ఫేజ్1 కింద 84శాతం పనులు జరిగితే, ఫేజ్2లో 75శాతం పనులు జరిగాయన్నారు. ఈ ప్రభుత్వం ఈప్రాజెక్టును 2020 జూన్‌నాటికి పూర్తిచేస్తామని ప్రగల్భాలు పలికిందని, ఇంతవరకు ఏమీ పూర్తికాలేదన్నారు. మడకశిర బ్రాంచి కెనాల్ ఆయకట్టు విస్తీర్ణం 80వేల ఎకరాలని, తెదేపా హయాంలో రూ.1942 కోట్ల పనులకు టెండర్లు పిలిచామని, వైకాపా ప్రభుత్వం వచ్చాన టిడిపి హయాంలో జరిగిన పనులకు పైసా ఇవ్వలేదన్నారు.అదేవిధంగా గాలేరునగరి ఫేజ్1, ఫేజ్2 మొత్తం ఆయకట్టు 2,58,500 ఎకరాలని, తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.1546 కోట్లు ఖర్చుపెట్టామని, వైకాపా ప్రభుత్వం రూ.443.43 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. దీన్నికూడ 2020 జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఎక్కడిపనులను అక్కడే ఆపేసిందన్నారు.

**రాయలసీమంలో 102 ప్రాజెక్టులను ప్రీక్లోజర్ చేసిన జగన్**

**సీమద్రోహి:** వైఎస్సార్సీ ప్రభుత్వం 102ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్లు మొత్తాన్ని ప్రీక్లోజర్ చేసిందని అన్నారు.. వీటిలో ప్రధానంగా కర్నూరులో 9ప్రాజెక్టులు, చిత్తూరులో 29, కడపలో 14, అనంతపురంలో 38, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 16 ఉన్నాయన్నారు. మొత్తం రాయలసీమలోని 102 ప్రాజెక్టుల పనులు ఆపేసి, కాంట్రాక్టు సంస్థలకు బ్యాంక్ గ్యారంటీలు వెనక్కు ఇచ్చేశారన్నారు. సీమ ప్రాజెక్టుల పనులు ఆపేసిన వారు రాయలసీమ ద్రోహి కాక రక్షకుడు అవుతాడా? అనిప్రశ్నించారు. నేడు రాయలసీమ ప్రాజెక్టుల దుస్థితిని ప్రజల ముందు ఉంచానని, రేపు ఆంధ్రా ప్రాజెక్టులతోపాటు పోలవరం దుస్థితిని తెలియజేస్తానని అన్నారు. వైకాపా దుర్మార్గాలపై ప్రజలందరూ ఆలోచించాలని అన్నారు.

**5కోట్ల ప్రజల తరపున అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది:**

5 కోట్ల ప్రజల తరపున అడిగినవాటికి సమాధానం చెప్పాలని, బాధ్యత కలిగిన ప్రభుత్వమైతే సమాధానం చెబుతుందని అన్నారు. స్పందించకపోతే అభివృద్ధి వ్యతిరేకమైన ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపటానికి ప్రజలంతా సిద్ధం కావాలని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగేనే రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను నదుల అనుసంధానంలో భాగంగా పూర్తిచేసి, ప్రతి ఎకరాకు నీళ్లిస్తామన్నారు. జగన్ ప్రీక్లోజర్ చేసిన 102 ప్రాజెక్టులను మళ్లీ ఓపెన్‌చేసి అన్నీ పూర్తిచేస్తామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 64 ప్రాజెక్టులు ఉంటే,, తెదేపా ప్రభుత్వమే 24 పూర్తిచేసిందని మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చంద్రబాబు స్పందించారు. రాయలసీమకు ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా కీలకమని, ఒకప్పుడు నీళ్ల లేక పశువులను కాపాడటానికి ప్రత్యేక క్యాంపులు పెట్టామన్నారు.అలాంటి పరిస్థితిని చాలా వరకు మార్చామన్నారు.టిడిపి ప్రభుత్వంరాయలసీమ ప్రాజెక్టులకు రూ.12,441 కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం రూ.2,011 కోట్లు ఖర్చుపె ట్టిందన్నారు. సీమకు ఇంత అన్యాయం చేసినందుకు సిగ్గుతో తలవంచుకొని రాయలసీమ వాసులకు, రైతు లకు, యువతకు క్షమాపణలుచెప్పాలన్నారు.. చేతగాక పోతే దిగిపోవాలి తప్ప ఇలా ద్రోహం చేయటం సరికాదన్నారు.


మాదిగల ఐక్యత చాటుతున్న దృశ్యం

# మాదిగల ద్రోహి బిజెపి

## ఎస్సీ వర్గీకరణపై కాలయాపన: ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు

**శ్రీకాళహస్తి, జూలై 26 ప్రభాతవార్త:** మాదిగల ద్రోహి బిజెపి ప్రభుత్వం అని, అందుకే షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టాన్ని తీసుకురావడంలో కాలయాపన చేస్తోందంటూ ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు ధ్వజమెత్తారు.స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ సమాజాన్ని ఓటు బ్యాంకుగా చూస్తున్న రాజకీయ పార్టీలకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళయిన పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై ప్రతిపాదన తేలేదన్నారు. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయని గత 30 ఏళ్ళుగా ఎస్సీ వర్గీకరణపై హామీలు గుప్పించిన ఏఒక్క రాజకీయ పార్టీ కూడా ఎస్సీ కులాల వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలన్న డిమాండ్‌ను తెరపైకి తీసుకురాలేదని వాపోయారు. అడగకుండానే ట్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, అయోధ్యరామ మందిర నిర్మాణం, జీఎస్టీ, అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించిన మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు మాత్రం ఎందుకు ముందడుగు వేయడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టం తన తండ్రి కల అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న మాదిగల్లో నేను పెద్ద మాదిగనవుతానన్న చంద్రబాబు, మాతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమన్న కాంగ్రెస్ పార్టీలు ఎందుకు మౌనం వహిస్తున్నాయని నిలదీశారు. తరతరాలుగా మాదిగ సమాజానిన రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటూ అటు కర్ణాటక ప్రభుత్వం ఇటు తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా జగన్ ప్రభుత్వం మాత్రం మౌనం వహించడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. ఆగస్టు రెండోవారంలో హైదరాబాదు వేదికగా 20లక్షల మంది మాదిగలతో విశ్వరూపం మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇర్లరాజ, జి.మధు, చంద్ర, గిరి, వెంకటముని, బాలరాజు, ఈశ్వర్, యువరాజు, బలరాం, మధు, మాతయ్య, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లు-మద్దికెర మధ్య పూర్తి అయిన డబ్లింగ్, విద్యుద్దీకరణ మార్గం

# రాష్ట్రంలో మరోకీలక సెక్షన్‌లో డబ్లింగ్, విద్యుద్దీకరణ పూర్తి: జి.ఎం.అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలుమార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు మధ్య డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులు పూర్తి కావడంతో, ఈమార్గంలో రైళ్ల నిర్వహణను ప్రారంభించినట్లు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రకటించారు.రాష్ట్రంలోని గుంటూరు,పల్నాడు, ప్రకాశం, నంద్యాల,కర్నూలుజిల్లాలను కలిపే గుంటూరు-గుంతకల్లు, గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని 401 కిలోమీటర్ల రైలు మార్గాన్ని డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టును చేపట్టేందుకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ రూ.3,887 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీంతో గుంటూరు-పాతలూరుల మధ్య 32కిలోమీటర్లను, మద్దికెర- డోన్-57 కిలోమీటర్లు, బేతంచెర్ల-మల్కాపురం-23 కి.మీలు, మునుమాక- శావల్యపురం-22 కి.మీలు, జగ్గంబోట్ల కృష్ణాపురం- చీకటిగల పాలెం-87 కి.మీలు, తాజాగా మద్దికెర-గుంతకల్లు-10.7 కి.మీలు వెరసి మొత్తం 232.4 కిలోమీటర్ల మేర డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టు పనులను తమ సిబ్బంది చిత్తశుద్ధి, నిబద్ధతతో నిర్ణీత కాలవ్యవధిలో గానే పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీంతో గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో నిరంతరాయంగా రైళ్ల రాకపోకలు నిర్వహించేందుకు మార్గం సుగమం అయిందన్నారు. ప్రస్తుతం కంబం-జగ్గంబోట్ల కృష్ణాపురం-సోమిదేవిపల్లిల మధ్య డబ్లింగ్, విద్యుదీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల నుండి గోవా వెళ్లే రైళ్ల రద్దు

## మరికొన్ని పాక్షికంగా రద్దు..

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్తం** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లే పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను గురు శుక్రవారాల్లో రెండు రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ లోండా-వాస్కోడిగామా సెక్షన్‌లోని క్యాసల్‌రాక్-కరంజోన్ రైల్వే స్టేషన్ల మధ్య బ్రగాంజ ఘాట్‌లో రైలు మార్గంపై కొండచరియలు విరిగి పడుతుండటంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖ రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నేడు (ఈ నెల 27న గురువారం) తిరుపతి నుంచి వాస్కోడిగామాకు బయల్దేరే నెంబర్ 17419 ఎక్స్‌ప్రెస్‌ను, హైదరాబాద్ నుంచి వాస్కోడిగామాకు బయల్దేరే నెంబర్ 17021 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 28న శుక్రవారం వాస్కోడిగామా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 17420 ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 17022 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే ఈనెల 28న, వాస్కోడిగామా నుంచి జసిధికి బయల్దేరే నెంబర్ 17321 ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి షాలిమార్‌కు బయల్దేరే నెంబర్ 18048 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను, వాస్కోడిగామా నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 18048/17604 లింక్ ఎక్స్‌ప్రెస్ బోగీలను వాస్కోడిగామా-హుబ్లీల మధ్య పాక్షికంగా రద్దు చేశామన్నారు.

# నిర్దేశిత వ్యవధిలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి: జవహర్‌రెడ్డి



**విజయవాడ.జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు జలవనరుల శాఖ కీలకంగా వ్యవహరించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం పోలవరం ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు.ఆయా ప్రాజెక్టులపై సమీక్షలో కీలకంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు సనులు, పునరావాస ఫ్యాకేజీ పనుల వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాజెక్టు సంబంధించి కేంద్రం ప్రకటించిన నిధుల విడుదల తదితరం శాల్లో అధికార యంత్రాంగంపరంగా కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.ఈ విషయంలో అవసరమైన అన్ని ప్రతిపాదనలను కేంద్రానికి అందించాలన్నారు.ఈ ఏడాది చివరికి 5 ప్రాధాన్య ప్రాజెక్టులను పూర్తి చేసి,ఈ ఏడాది అంతానికి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా స్పష్టం చేసారు.నిర్దేశిత గడువు ప్రకారం పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రాజెక్టుల నిర్మాణం పనుల్లో జాప్యాన్ని కారణాన్ని అన్వేషించి,వాటిని సరిదిద్దుకుంటూ వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్ట్ పనుల విషయంలో త్వరగా పూర్తి కావడం,నిర్దేశిత ఆయకట్టు ప్రాంతానికి ప్రయోజనం కలిగించడం ముఖ్యమన్నారు.పోలవరం ప్రాజెక్టు తొలిదశ నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు పార్లమెంటు సాక్షిగా కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది.ప్రాజెక్ట్‌ను 2024 నాటికి పూర్తి చేయలేకపోయినా, త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుం టామని తెలిపారు.ఈ క్రమంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణంపై ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు.

# జగ్గయ్యపేటలో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్

## 1.200ల కిలోగ్రాముల గంజాయి స్వాధీనం

**జగ్గయ్యపేట, జూలై 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆటోలో గంజాయి రవాణాచేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్‌చేసి వారి నుండి 1.200 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకున్నారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నందిగామ ఏసిపి కె జనార్ధన్ నాయుడు కేసు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల వైఎస్ఆర్ విగ్రహ కూడలివద్ద ఎన్‌టిఆర్ జిల్లా సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో రూరల్ డిసిపి వి అజిత, పర్యవేక్షణలో వాహనాలను పోలీసులు తనిఖీచేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తూ పోలీసులను చూసిపారిపోతుండటంతో ఎస్ఐ బి వెంకటరామారావు, సిబ్బంది వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 1.200 కిలోగ్రాముల గంజాయిని స్వాధీనర్చుకున్నారు. జగ్గయ్యపేట ధనంబోడు కాలనీకి చెందిన షేక్ షాబుద్దీన్, విజయవాడ వైఎస్ఆర్ కాలనీకి చెందిన పోలంపల్లి రవికుమార్, మాచవరం కార్మిక నగర్‌కు చెందిన గరికపాటి బాబు లను అరెస్ట్‌చేశారు. ఆటోను సీజ్‌చేశారు. ఈసందర్భంగా సిఐ ఎం జానకీరామ్, ఎస్ఐ బివి రామారావుతో పాటు సిబ్బందిని ఏసిపి కె జనార్ధన్ నాయుడు అభినందించారు.


గంజాయి రవాణాచేస్తూ పట్టుబడిన నిందితులతో నందిగామ ఏసిపి కె జనార్ధ నాయుడు, జగ్గయ్యపేట సిఐ ఎం జానకిరామ్, ఎస్ఐ బివి రామారావు

# ఫైబర్‌నెట్ వేదికగా వెబ్‌సిరీస్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహిం చాలన్న ఉద్దేశంతో మరో వారం రోజుల్లో ఫైబర్‌నెట్ వేదికగా వెబ్‌సిరిస్‌లు, షార్ట్ ఫిల్మ్ ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ చైర్మన్(ఏపీఎస్ఎఫ్ఎల్) డాక్టర్ పి,గౌతమరెడ్డి తెలిపారు. విజయవాడలోని ఏపీ ఫైబర్‌నెట్ కార్యాలయంలో" కాస్ట్లీకోరికలు" అనే చిత్రం విడుదల చేసారు.చిత్రానికి సంబంధించి పోస్టర్లును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ చిత్ర బృందంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.ఫైబర్‌నెట్ ద్వారా" కాస్ట్లీ కోరికలు" అనే సినిమాను రూ.40కే విడుదల చేస్తున్నామన్నారు.కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన ఒక యధార్థ ఘటన ఆధారంగా సస్పెన్ థ్రిలర్‌ను కెక్కిందన్నారు.కొత్త తరహా కాన్సెప్ట్ కావడం, హీరోయిన్ లేకుండా కేవలం యంగ్ స్టర్స్‌తో మాత్రమే తీసిన సినిమా కావడంతో ప్రేక్షకులు కుడా చూసేందుకు ఆసక్తి ఉన్నారన్నారు.ఈ చిత్రాన్ని ఈస్ట్‌వెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై బ్లాక్ స్పేస్ ప్రొడక్షన్‌లె ఎస్వీ ఝాన్సీ లక్ష్మి నిర్మాతగా, ఎస్‌వీవీ సాయికుమార్ రాజు దర్శకత్వంలో తెరకెక్కించారు.గతంలో తొలి సినిమాను రూ.100కు అందించిన ఏపీఎస్ఎఫ్ఎల్ ఈ చిత్రాన్ని కేవలం రూ.40కే అందిస్తున్న విషయాన్ని గౌతమ్‌రెడ్డి గుర్తు చేసారు.ఔత్సాహిక కళాకారులకు ఏపీ ఫైబర్ నెట్ సరైన వేదిక అని గౌతమ్‌రెడ్డి తెలిపారు.



కాస్ట్లీ కోరికలు చిత్రం పోస్టరును ఆవిష్కరిస్తున్న గౌతమరెడ్డి



రాజమహేంద్రవరంలో పురందేశ్వరికి ఘనస్వాగతం పలుకుతున్న బిజెపి శ్రేణులు

# పేదల వికాసం,అభివృద్ధే బిజెపి లక్ష్యం

## కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోంది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,జూలై 26, ప్రభాతవార్త:** దేశంలో పేదల వికాసం,అభివృద్ధే లక్ష్యంగా భారతీయ జనతాపార్టీ పనిచేస్తుందని,ఏపీ రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్ళిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.రాజమహేంద్రవరంలో ఒక రోజు పర్యటన నిమిత్తం బుధవారం వచ్చిన ఆమె స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఏపీకి కేంద్ర ప్రభుత్వం 22 లక్షల ఇళ్లు ఇచ్చిందని, రాజమహేంద్రవరంనకు లక్షా 86 వేల ఇళ్ళు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం ఎన్ని పూర్తి చేసిందో చెప్పాలని పురందేశ్వరి డిమాండ్ చేసారు.వైసీపీ పాలనలో మట్టి,ఇసుక మాఫియా చెలరేగిపోతోందని,చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు.ఏపీలో జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు.ఇళ్ళ స్థలాల పేరిట ఆవ భూముల కొనుగోళ్ళులో వైసీపీ నాయకులు పెద్ద మొత్తంలో దోచుకున్నారన్నారు.రాష్ట్రంలో రైతుల బాధలు వర్ణనాతీతమన్నారు.వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరను కల్పించేందుకు ఏర్పాటు చేస్తామన్న మూడువేల కోట్ల ధరల స్థిరీకరణ ఏర్పాటుచేసారా?అని ప్రశ్నించారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం కట్టుబడి ఉందని,పునరాస ప్యాకేజీ విషయంలో వైసీపీ ప్రభుత్వం సరైన గణాంకాలు కేంద్రానికి ఇవ్వడంలేదన్నారు.రాష్ట్రంలో జనసేన పార్టీతో పొత్తు కొనసాగుతుందని,మిగతా పార్టీలతో పొత్తులపై బీజేపీ అధిష్ఠానం చూసుకుంటుందని పురందేశ్వరి తెలిపారు.దొంగ ఓట్లతో వైసీపీ మరోసారి ఏపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని చూస్తోందని,రాష్ట్ర ఎన్నికల కమీషన్ నిర్ణయంతో వైసీపీ గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయ్యిందని పురందేశ్వరి అన్నారు.

**ఆగస్టు 10న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన :** గ్రామ స్వపరిపాలనను అటకెక్కించేలా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గ్రామ పంచాయితీలను నిర్వీర్యం చేస్తోందని పురందేశ్వరి అన్నారు.రాష్ట్రప్రభుత్వం పంచాయితీ నిధులను దారి మళ్ళించడంపై పార్టీలకతీతంగా గ్రామ సర్పంచిలు తమ మద్దతు కోరారని,వారికి బీజేపీ పూర్తి అండగా ఉంటుందన్నారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని,ఆగష్టు 10న జిల్లాలో గ్రామ సర్పంచిలకు మద్దతుగా ధర్నాలు,17న రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై భారీ బహిరంగ సభ ఉంటుందని పురందేశ్వరి తెలిపారు.ఒక్కరోజు పర్యటనకు రాజమహేంద్రవరం విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి కొంతమూరు వద్ద గామన్ బ్రిడ్జిపై రాజమహేంద్రవరం రూరల్ ఇన్‌ఛార్జి ఆకుల శ్రీదర్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుజిల్లా బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.అక్కడ నుండి ర్యాలీగా క్వారీ మార్కెట్‌లోని బీజేపీ కార్యాలయానికి తోడ్కొని వచ్చారు.

# ఔటర్‌రింగ్‌రోడ్ టెండర్ సమాచారంపై హైకోర్టుకు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్ టెండర్‌పై సమాచారం ఇవ్వడం లేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తును హెచ్‌ఎండిఎకు తాను దరఖాస్తు చేసుకున్నానని అయితే అధికారులు స్పందించడం లేదని రేవంత్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హెచ్‌ఎండిఎ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్‌ను ప్రతి వాదులుగా చేరుస్తూ రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సమాచార హక్కు చట్టం కింద దాఖలు చేసిన దరఖాస్తులో పేర్కొన్న అంశాలపై వెంటనే సమాచారం అందించాలని బాధ్యులను ఆదేశించాలని హైకోర్టును రేవంత్‌రెడ్డి కోరారు.

# ప్రాణం తీసిన ఈత సరదా



మానుపాటి వెంకటేష్ (ఫైల్)

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు వాటర్ ఫాల్స్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా సబితం వాటర్ ఫాల్స్ వద్ద బుధవారం జరిగింది. కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన మానుపాటి వెంకటేష్ (23) వివేక నందా డిగ్రీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసుకున్నాడు. కాలేజీలో స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్ సందర్శనకు రాగా, ప్రమాదశాత్తు అందులో పడి మృతి చెందాడు. అనంతరం పెద్దపల్లి ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేఫ్టీ అధికారులు వెంకటేష్ మృతదేహాన్ని వెలికి తీశారు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉందని, ఎవరూ సందర్శనకు రావద్దని పోలీసులు ఎన్ని మార్లు విన్నవించిన యువత పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. బసంతనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు.

# మెదక్ జిల్లాలో గంజాయి విక్రయదారుని అరెస్టు

**మెదక్, చిన్నశంకరంపేట, జులై 26, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌లో ఎండు గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామాయంపేట ఆబ్కారి సిఐ జయసుధ బుధవారం తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన సమీర్ బోయ స్థానికంగా ఉన్న ఓ పరిశ్రమలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు గత కొన్ని రోజులుగా అతను ఎండు గంజాయిని



ఎండు గంజాయి నిందితుడిని పట్టుకున్న అబ్కారి సీఐ జయసుధ, సిబ్బంది

అమ్ముతున్నాడని తమ దృష్టికి రాగా దాడులు చేసి పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. అతని వద్ద 124 గ్రామాలు ఎండు గంజాయి ప్యాకెట్లు దొరికాయని ఆమె తెలిపింది. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ జయసుధ తెలిపారు. పరిశ్రమలలో అక్రమంగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను,గంజాయిని క్రయ,విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. రాష్ట్రం కాని రాష్ట్రం ఇక్కడ మత్తు పదార్థాలు విక్రయించి జైలుపాలైతే మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితి ఎంటని ఆలోచించాలని ఆమె సూచించారు.అబ్కారి శాఖ ఎస్ఐ విజయ సిద్దార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా

# బిసి పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు

- రేపు జిఓ విడుదల, లోగో ఆవిష్కరణ
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ విద్యా సంబంధిత అంశాలైన జాతీయ సంస్థల్లో బీసీ రియింబర్స్‌మెంట్ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు సకల వసతులు వంటి నూతన కార్యక్రమాలకు సంబంధించి జిఒ విడుదల, నూతన లోగో ఆవిష్కరణను ఈ నెల 28న శుక్రవారం బిసి మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీసీ సంఘం నేతలు ఆర్.కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతల సమక్షంలో విడుదల చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాధ్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బీసీలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.



కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

నిన్ననే తెలంగాణ బీసీ బిడ్డలకు జాతీయ స్థాయిలోని నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ తదితర 200లకుపైగా విద్యాసంస్థల్లో బీసీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ అందజేసే పథకాన్ని ప్రకటించుకున్నామన్నారు. వెనుకబడిన వర్గాల పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు తీపికబురు కేసీఆర్ సర్కార్ అందిస్తుందన్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్థుల మాదిరే రాష్ట్రంలోని బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు సైతం సంపూర్ణ వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 302 పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లలోని 34వేలకు పైగా బీసీ విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి భోజన, వసతితో పాటు పూర్తి స్థాయిలో కాస్మెటిక్ చార్జీలు, వులన్ బ్లాంకెట్స్, బెడ్ షీట్స్, కార్పెట్, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గతంలో భోజన వసతి మాత్రమే అందజేసేవాళ్లమని, నేటి నిర్ణయంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో విద్యను అభ్యసించి రాష్ట్రం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీసీ గురుకులాల విద్యార్థులు రాష్ట్రం పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా నిలుపుతన్నారని, మంగళవారమే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలోని ప్రతిష్టాత్మక సంస్థల్లో చేరే బీసీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ ప్రకటించిందని, ఇలాంటి అవాకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రత్యేకంగా మంత్రి గంగుల ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎసిబికి చిక్కిన లాలాగూడ లైన్‌ఇన్‌స్పెక్టర్

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** నగరంలోని లాలాగూడలో గల ట్రాన్స్‌కో విభాగం టిఎస్ఎస్‌పిడిసిఎల్‌కు చెందిన ఓ లైన్ ఇన్‌స్పెక్టర్ న్యాయవాది నుంచి ఆరు వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయాడు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎసిబి డిజి రవి గుప్తా దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. లాలాగూడకు చెందిన మహమ్మద్ షాహిద్ అలీ అనే న్యాయవాది తన ఇంట్లో వున్న కమర్షియల్ కరెంట్ మీటర్‌ను డొమెస్టిక్ మీటర్‌గా మార్చేందుకు సంబంధిం చిన దరఖాస్తు చేసుకుని, ఇందుకు కావాల్సి న పత్రాలు సమర్పించాడు. అయితే దీనికి సంబంధించిన ఫైల్‌ను లాలాగూడ లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వుంది. ఈ ఫైల్‌ను క్లియర్ చేసేందుకు లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు షాహిద్ అలీని లంచం అడిగాడు. చివరగా ఇద్దరి మధ్య ఆరు వేల రూపాయలకు అంగీకారం కుదిరింది. అయితే దీనిపై షాహిద్ అలీ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై ఎసిబి అధికారులు పక్కా సమాచారంతో రంగంలో దిగి బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో లాలాగూడ టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద కాపుకాశారు. కాగా లంచం సొమ్ము ఆరు వేల రూపాయ లతో షాహిద్ అలీ కార్యాలయంలోకి వెళ్లి దానిని లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు ఇచ్చాడు. ఈ డబ్బులను వెంకటేశ్వర్లు తీసుకుని తన జేబులో పెట్టుకున్న వెంటనే ఎసిబి అధికారులు రెప్పపాటులో దాడిచేసి పట్టుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు వద్ద నుంచి ఆరు వేల రూపాయల లంచం సొమ్మును జప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేశారు. దీని తరువాత నిందితుడి ని నాంపల్లి ఎసిబి కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రెండు వారాల రి మాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా దీని తరువాత ఎసిబి అధికారులు లాలాగూడలోని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. దీంతో అక్కడి ఉద్యోగులు హడలిపోయారు. కాగా సర్కారీ విభాగాల్లో ఎవరైనా లంచాలు అడిగితే వెంటనే 1064కు ఫోన్ చేయాలని ఎసిబి డిజి రవి గుప్తా కోరారు.

# 1,520 మల్టీపర్సస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** తెలంగాణలో మరో భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైంది. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 1520 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీకి వైద్య,ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ బుధవారం సాయంత్రం ప్రకటించింది. ఇప్పటికే 1800లు పైగా నర్సింగ్ సిబ్బంది, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీకి శ్రీకారం చుట్టిన సర్కార్... తాజాగా కుటుంబ,ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనర్ విభాగంలో ఖాళీగా ఉన్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది.

ఈ పోస్టులకు ఆగస్టు 25 ఉదయం 10.30 గంటల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించనున్నారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు(ఎంహెచ్ఎస్ఆర్‌బీ) ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తారు. ఈ మేరకు నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్‌లో పంచుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో కొలువుల జాతర కొనసాగుతుందని రాసుకొచ్చారు. అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. జోన్ల వారీగా, రిజర్వేషన్ల వారీగా ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయో జారీ అయిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి. అభ్యర్థులు

**ఆగస్టు 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి హరీశ్‌రావు సూచన**

తెలంగాణ రాష్ట్ర నర్సెస్,మిడ్‌వైఫ్ కౌన్సిల్ గుర్తింపు పొందిన సంస్థలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(మహిళ)ట్రైనింగ్ కోర్సు పాసై ఉండాలి. లేదంటే ఇంటర్ వొకేషనల్ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఫిమేల్) ట్రైనింగ్ కోర్సును అభ్యసించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏడాది పాటు క్లినికల్ ట్రైనింగ్ చేసి ఉండాలి.

అభ్యర్థులు వయసు 2023 జూలై1 నాటికి 18 నుంచి 44 ఏళ్లు మించరాదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్, ఎన్‌సీసి సర్టిఫికేట్ ఉన్నవారికి మూడేళ్ల చొప్పున వయో పరిమితి సడలింపు కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైన వారికి వేతన స్కేలు నెలకు రూ.31,040-92,050గా నిర్ణయించారు. ఆన్‌లైన్ దరఖాస్తు రుసుం రూ.500, దానికి అదనంగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200ల చొప్పున చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యుఎస్,దివ్యాంగులు,ఎక్స్ సర్వీస్‌మెన్‌లతో పాటు 18-44 ఏళ్లు కలిగిన నిరుద్యోగ కేటగిరీ అభ్యర్థులకు ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లను ప్రాథమికంగా పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారు.

# పిఎం కిసాన్‌లో భారీ కుంభకోణం

## 14.28 లక్షల మంది అనర్హులకు రూ.1,754 కోట్ల పంపిణీ

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నిధుల పంపిణీలో భారీ కుంభకోణం జరిగింది.

ఒక్క మహారాష్ట్రలో 14.28 లక్షల మంది అనర్హులకు 1,754 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు కేంద్రం గుర్తించింది. వీరందరికీ వ్యవసాయ భూమి లేకుండానే పిఎం కిసాన్ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు.

మరికొందరు నిబంధనలకు విరుద్ధంగా ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారు ఉన్నారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అనర్హులకు పంపిణీ చేసిన మొత్తం సొమ్మును రికవరీ చేయడం ప్రారంబించింది. అయితే రికవరీ డ్రైవ్ నిర్వహిస్తున్నా కొందరు రాజకీయ నాయకుల నుండి సహాయ సహకారాలు లేకపోవడంతో రికవరీ చేయడంలో ఒకింత జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. రికవరీ నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా ఇప్పటి వరకూ 1.04 లక్షల మంది అనర్హుల వద్ద నుండి 93.21 కోట్ల రూపాయలను రికవరీ చేసింది.

కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులతో భూమి కలిగి అర్హులైన రైతులకు మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి 6 వేల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తోంది.

ఈ నేపథ్యంలో కొందరు అధికారులు, అనర్హులతో చేతులు కలిపి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని పక్కదారి పట్టించారు. అయితే ఈ కేవైసీ విధిగా రైతులు చేయాలనే నిబంధన విధించడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.



# సంక్షేమానికి చిరునామా తెలంగాణ

## 43,81,338కి చేరిన పెన్షన్లు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** సంక్షేమానికి తెలంగాణ చిరునామాగా మారింది. పెన్షన్లను భారీగా పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. ఈ మేరకు వీటి వివరాలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అత్యంత బలహీన వర్గాలను ఆదుకునేందుకు 2014 నవంబరులో ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రారంభించింది. వృద్ధులు, దివ్యాంగులు, ఎయిడ్స్ బాధితులు, నేత, కల్లుగీత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు ష్పెన్లను ఇస్తోంది. అలాగే వృధ్యాప్యపు పెన్షన్లకు వయోపరిమితిని 65 నుండి 57 సంవత్సరాలకు తగ్గించడంతో అదనంగా మరో 10 లక్షల మందికి లబ్ది చేకూరింది. పెన్షన్లకు గాను నెలకు 976.42 కోట్ల రూపాయలను అందిస్తోంది. తెలంగాణ ఏర్పడేనాటికి 28,47,855 మంది లబ్దిదారులు ఉండగా, గత నెలాఖరు నాటికి వీటి సంఖ్య 43,81,338కి పెరిగింది. నెలవారీగా ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని కూడా దశల వారీగా పెంచింది. గతంలో వివిధ వర్గాల వారికి పెన్షన్ల కింద 200 రూపాయలు ఇస్తుండగా, తెలంగాణ ఏర్పడిన తదుపరి దాన్ని 2,016 రూపాయలకు, దివ్యాంగులకు 3,016 రూపాయలకు పెంచింది. అలాగే 2014లో పెన్షన్ల కింద నెలకు 67.47 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. నేడు అది 976.42 కోట్లకు పెరిగింది. పెన్షన్ల కింద 2014 నుండి ఇప్పటి వరకూ 58,696.25 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇప్పుడు దివ్యాంగులకు పెంచిన 4,016 రూపాయలతో పెన్షన్ల మొత్తం 11,712.24 కోట్ల రూపాయలకు చేరుతుంది. దివ్యాంగులకు 3,016 రూపాయల నుండి 4,016 రూపాయలు ప్రభుత్వం పెంచింది. రాష్ట్రం ఏర్పడకముందు 3.57 లక్షల మందికి నెలకు 500 రూపాయల చొప్పున 17 కోట్ల రూపాయలు అందగా, స్వయం పాలనలో వాటి సంఖ్య 5,11,656కు పెరిగింది. కర్నాటకలో 1,100, రాజస్థాన్‌లో 750, చత్తీస్‌గఢ్, బీహార్‌లో 500, మహారాష్ట్ర, ఎంపిలో 300, యుపి, తమిళనాడులో 1,000, ఎపిలో 3000, మిజోరంలో 100. ఒడిశాలో 200, జార్ఖండ్‌లో 700 ఇస్తుండగా, 4,016 రూపాయలు చొప్పున అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రభుత్వం వెల్లడించింది.

# గజ్వేల్‌లో మారని ప్రజల బతుకులు

- కెసిఆర్ అక్కడి నుండి వెళ్లిపోతున్నారు
- కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డికి అవకాశం ఇవ్వండి: విహెచ్

**గజ్వేల్, జులై 26, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గంలో మారింది రోడ్లు కానీ ప్రజల బతుకులు కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంతరావు విమర్శించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాబట్టే గజ్వేల్ నుండి వెళ్ళిపోతున్నారన్నారు. దళితబంధులో 30 శాతం, డబుల్ బెడ్ ఇళ్లలో 20 శాతం బిఆర్ఎస్ నేతలకు కమిషన్ల రూపంలో వెళ్తున్నాయన్నారు. దేశంలోనే నెంబర్-1 అవినీతిపరుడు సిఎం కెసిఆర్ అన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతో పేదలు, రైతులకు దగ్గరయ్యారని, తెలంగాణ రాష్ట్రంలో బిసి, మహిళా గర్జన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్నామన్నారు. ధరణి వచ్చాక పేదల భూములన్నీ కెసిఆర్ లాక్కున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌ను ఎత్తివేస్తామన్నారు. బిసిలకు న్యాయం చేయని బిజెపి, తెలంగాణలో బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే మీ పరిస్థితి ఏమిటనేది ఆలోచన చేయాలన్నారు. గజ్వేల్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నర్సా రెడ్డికి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.హన్మంతరావు

అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో ముంచడం కాదని ఎవరిని ముంచాలో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. అంతకుముందు గజ్వేల్ మండల పరిధిలోని రామచంద్రాపురంలో తూంకుంట నర్సా రెడ్డి నిర్వహిస్తున్న గజ్వేల్ ఆత్మగౌరవ యాత్ర 10వ రోజుకు చేరుకోగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, కొడకండ్ల మాజీ ఎంపిటిసి ఆంజనేయులుయాదవ్, మైనార్టీ నాయకులు వాహెద్, క్యాసారం బాబా, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ లైసెన్స్‌తో ప్రమాదకర ఔషధాల విక్రయం

- టిఎస్ నాబ్‌కు పట్టుబడిన ముగ్గురు కేటుగాళ్లు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** సర్కారు నుంచి ఎలాంటి లైసెన్స్ లేకుండానే నకిలీ లైసెన్స్‌తో ప్రమాదకర ఔషధాలను అమ్ముతున్న ముగ్గురు కేటుగాళ్లను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్ నాబ్) అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పెద్దఎత్తున నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వాడాల్సి న ప్రమాదకరమైన ఔషధాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టిఎస్ నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని మ ల్కాజిగిరికి చందిన సుశీల్ కుమార్ మిశ్రా (39), అతని భార్య నేహా చింతామన్‌రావ్ భగవత్ (33)లు ఏఎస్ ఎంటర్ ప్రైజెస్ పేరిట నకిలీ ఔషధ లైసెన్స్ పొంది నిపుణులైన వైద్యులు వాడాల్సి న ప్రమాదకరమైన ఔషధాలను ఢిల్లీలో తమకు తెలిసిన వ్యక్తి ఉదయ్‌కిరణ్ (33) (ఇతను పాతబస్తీలోని చాంద్రాయణగుట్టకు చెందినవాడు, ఇతను ప్రైవేటు ఫార్మాలో మేనేజర్‌గా వున్నాడు))తో కలిసి ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్‌లో తమకు తెలిసిన చిన్నపాటి ఆసుపత్రులతో పాటు మాదకద్రవ్యాలకు అలవాటుపడిన ఇంకొందరు వ్యక్తులకు అధిక ధరలకు అమ్మసాగారు. ఈ ప్రమాదకర ఔషధాలు ఇంజక్షన్ల రూపంలో, ట్యాబెట్ల రూపంలో వున్నా యి. ఒక రకంగా చెప్పాలంటే ఈ మందులు మాదకద్రవ్యాల మాదిరిగా పనిచేస్తాయి. మానసిక రోగులకు కాస్త ఉపశమనం కలిగించేందుకు, లేదా ఆపరేషన్ల సందర్భంగా, తీవ్రంగా గాయాలపాలైన వారికి వైద్య సేవల సందర్భంగా ఈ మందులను మోతాదు ప్రకారం వాడుతుంటారు. నిపుణులైన వైద్యుల సిఫార్సు లేదా వారి పర్యవేక్షణ లేకుండా ఎవరు పడితే వారు వాడితే ప్రాణాలకు ప్రమాదం వుంటుంది. అయితే సుశీల్‌కుమార్ దంపతులు, ఉదయ్ కిరణ్‌లు కలిసి వీటిని రైతుబజార్‌లో కూరగాయల మాదిరిగా అమ్మసాగారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టిఎస్ నాబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం బుధవారం ఉదయం మలా ్కజిగిరి పోలీసులతో కలిసి దాడిచేసి ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఇంజక్షన్ల రూపంలో వున్న 10 ఎంఎల్ 225 ఫెంటానిల్ సిట్రేట్ మం దు, 2 ఎంఎల్ ఫెంటానిల్ ఇం క్షన్లు 3040, 1 ఎంఎల్ మోర్ఫిన్ సల్ఫేట్ ఇంజక్షన్లు 530, మూడు వేల మోర్ఫిన్ ట్యాబ్లెట్లు (30 ఎంజి), 10 ఎంజి మిడాజోలం 40 ఇంజక్షన్లు, కోడీన్ ఫాస్ఫెట్ ట్యాబ్లెట్లు 20 పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితులపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. కాగా ఈ తరహా ప్రమాదకర ఔషధా ల విషయంలో యువకులు జాగ్రత్తగా వుండాలని ఎస్‌పి గుమ్మి చక్రవర్తి కోరారు. వీటికి సంబంధించిన సమాచారం వుంటే పోలీసులకు లేదా టిఎస్‌నాబ్ నంబర్ 8712661111కు తెలపాలని ఆయన కోరారు.




## 14 టోర్నీల్లో ఏడోసారి అదే తీరు

**న్యూఢిల్లీ:** భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పివి సింధు వరుస వైఫల్యాలు కొనసాగుతున్నాయి. గాయాల నుంచి కోలుకొని రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆమె ఆట గాడి తప్పింది. వరుస టోర్నీల్లో నిరాశపరుస్తూనే ఉంది. గతవారం కొరియా ఓపెన్‌లో మొదటి రౌండ్‌లో ఓడిన ఆమె ఈ రోజు జపాన్ ఓపెన్‌లోనూ పేలవ ఆటతీరు కనబరిచింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టింది. ప్రపంచ 17వ ర్యాంక్‌కు పడిపోయిన సింధు 12,21, 13,21తో వరుస గేమ్స్‌ల్లో చైనాకు చెందిన జాంగ్ యి మన్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ప్రపంచ 18వ ర్యాంకర్ అయినా జాంగ్ యి తో ఆడిన గత మూడు మ్యాచ్‌ల్లో సింధుకు ఇది రెండో ఓటమి కావడం విశేషం. ఇక ఈ ఏడాది ఆడిన 14 టోర్నమెంట్లలో సింధు తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టడం ఇది ఏడోసారి కావడం గమనార్హం.

## శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ

### టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్

ముంబయి: మానేకాక అప్పట్లో టీమిండియాతో ప్రయాణించేవాడు. మసాజ్ చేయడంతో పాటుగా పూజలు కూడా చేసేవాడు. నిజానికి శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ. తనలాంటి ఫాస్ట్‌బౌలర్‌ను నైనేతే ఎప్పుడూ చూడలేదు. మానేకాక పూజ సమయంలో అగర్‌బత్తీలు అరటిపండుకు కుచ్చి నిలబెట్టేవాడు. అయితే శ్రీశాంత్ నమ్మకాల గురించి తెలిసిన ఓ క్రికెటర్ అతడిని ఆటపట్టించాలని భావించాడు. శ్రీశాంత్ నువ్వు గనుక ఇప్పటికిప్పుడు అరటిపండు తింటే ఈ మ్యాచ్‌లో అయిదు వికెట్లు తీస్తావు తెలుసా అని ఊరించాడు. అప్పటికే ఆ అగర్‌బత్తీలు పెట్టిన అరటిపండు అక్కడ పెట్టి రెండురోజులు అయింది. అయినా శ్రీశాంత్ దానిని తిన్నాడు. వికెట్లు తీయాలనే కోరికతో అలా చేశాడు అని టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భారత మాజీ పేసర్ శ్రీశాంత్ గురించి చెప్పుకొచ్చాడు. జియో సినిమా షోలో భాగంగా టీమిండియా ఆటగాళ్ల వింత నమ్మకాల గురించి ప్రస్తావన రాగా 2006 నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నాడు. కాగా నాడు ఆ అరటిపండు తిన్న శ్రీశాంత్ అప్పటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి అయిదు వికెట్లు తీశాడు. జమైకాలో వెస్టిండీస్‌తో టెస్టుసందర్భంగా మొత్తంగా 49పరుగులు ఇచ్చి ఈమేరకు వికెట్లు పడగొట్టాడు. ఇక ఇదే షోలో పాల్గొన్న టీమిండియా మాజీ పేసర్ జహీర్‌ఖాన్ మాట్లాడుతూ భారత క్రికెటర్లలో చాలా మందికి ఇలాంటి మూఢనమ్మకాలు ఉంటాయని చెప్పుకొచ్చాడు. రంజీ అడే రోజుల్లో కొంతమంది ఏదైనా ఒకరోజు అయిదు వికెట్లు తీస్తే ఆ బట్టలు, ఆఖరికి లోదుస్తులు కూడా ఉతక్కుండా ఉంచుకునే వాళ్లని తెలిపాడు. అదృష్టం తమతో పాటు అలాగే అతుక్కుపోవాలని ఇలా చేసే వాళ్లని చెప్పుకొచ్చారు. శ్రీశాంత్ ఒక్కడికే కాకుండా చాలా మందికి ఇలాంటి నమ్మకాలు ఉంటాయని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. కాగా కేరళకు చెందిన శ్రీశాంత్ ప్రస్తుతం జింబాబ్వే ఆఫ్రో టీ10 లీగ్‌తో బిజీగా ఉన్నాడు.

# విండీస్‌తో వన్డే సిరీస్, ఆసియా ట్రోఫీకి అంకురార్పణ!



**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా రెండు టెస్టుల సిరీస్‌ను 1,0 ఆధిక్యంతో సొంతం చేసుకున్న టీమిండియా గురువారం నుండి వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధం కానుంది. ఆసియా కప్ టోర్నీకి ముందు భారత్ ఆడే చివరి వన్డే సిరీస్ ఇదే. ఆ తర్వాత వచ్చే వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను టీమిండియా సద్వినియోగం చేసుకోవాలి. టెస్టుల్లో కనీసం పోరాడలేకపోయిన విండీస్‌ను ఈసారి తక్కువగా అంచనా వేయకూడదు. స్టార్లతో కూడిన జట్టునే ఎంపిక చేయడంతో పోరు రసవత్తరంగా సాగుతుండడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడు బరిలోకి దిగే కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే మెగా టోర్నీని టీమిండియా ఇడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఎప్పటిలానే శుభ్‌మన్‌గిల్‌కే వస్తుందా? లేకపోతే రుతురాజ్‌గైక్వాడ్‌కు అవకాశం ఇస్తారా? అనేది ప్రశ్నార్థకం. మూడో స్థానంలో ఎలాగు విరాట్ కోహ్లి ఉండనే ఉంటాడు. సూర్యకుమార్, సంజూశాంసన్, ఇషాన్‌కిషన్‌లో ఇద్దరు మాత్రమే తుది జట్టులోకి వస్తారు. సూర్యకుమార్‌కు వన్డేల్లో పెద్దగా రికార్డులు లేవు. కానీ ఇటీవల ఐపిఎల్ సీజన్‌లో సూపర్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సంజూ శాంసన్ ఫర్వాలేదు. అదేవిధంగా వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన ఇషాన్ కిషన్‌కు పక్కన పెట్టడం కష్టమే. వికెట్ కీపర్‌గా కిషన్‌కే ఎక్కువ అవకాశాలు ఉంటాయనేది విశ్లేషకుల అంచనా. బౌలింగ్ విభాగం విషయానికొస్తే వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా నాయకత్వంలో సీమర్లు ముకేశ్‌కుమార్, సిరాజ్ తుది జట్టులో ఉంటారు. ఉమ్రాన్ మాలిక్, జయదేవ్‌కు నిరీక్షణ తప్పదు. ఇక స్పెషలిస్ట్ స్పిన్నర్ల జాబితాలో కుల్‌దీప్‌ను తీసుకునేందుకు అవకాశాలు పుష్కలం. అయితే మణికట్టు మాంత్రికుడు చాహల్‌ను పక్కన పెట్టడం కష్టమే. ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్ ఇద్దరినీ తీసుకుంటే బ్యాటింగ్‌కు ఉపయోగపడతారు. అప్పుడు ప్రత్యేకంగా మరో బ్యాటర్‌ను తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లు అందుబాటులో ఉన్నట్లు ఉంటుంది. ఇందులో ముగ్గురు బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లు కావడం విశేషం. హార్డ్ హిట్టర్ హెట్‌మయర్, పేసర్ ఒషేన్ థామస్ వెస్టిండీస్ వన్డే జట్టులోకి పునరాగమనం చేశారు. భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో వారికి స్థానం లభించింది. నికోలస్ పూరన్, జేసన్ హోల్డర్ సెలక్షన్‌కు అందుబాటులో లేరు. హెట్‌మయర్ దాదాపు ఏడాదిగా ఏ ఫార్మాట్లోనూ విండీస్ జట్టులో లేడు. అతడు చివరిసారి 2021 జులైలో వన్డే మ్యాచ్ ఆడాడు. సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నా ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌కు విండీస్ సెలక్టర్లు అతన్ని ఎంపిక చేయలేదు. విండీస్ వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించని సంగతి తెలిసిందే. భారత్, విండీస్‌ల మధ్య తొలి రెండు వన్డేలు ఈ నెల 27,29వ తేదీల్లో కింగ్‌స్టన్‌లో జరుగుతాయి. ఆగస్టు 1న మూడో వన్డేకు ట్రినిడాడ్ ఆతిథ్యమిస్తుంది. వన్డేల తర్వాత రెండు జట్లు అయిదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తలపడతాయి. భారత్: రోహిత్ శర్మ, శుభమన్‌గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూశాంసన్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, జయ్‌దేవ్ ఉనద్కత్, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్‌కుమార్. విండీస్: షైహోప్, రోవ్‌మన్ పావెల్, అలిక్ అథనేజ్, యనిక్ కారియా, కీసీ కార్టీ, డొమినిక్ డ్రేక్స్, షిమ్రాన్ హెట్‌మయేర్, అల్జారీ జోసేఫ్, బ్రాండన్ కింగ్, కేల్‌మేయర్స్, మోతీ, జయ్‌దెన్ సీలెస్, రొమారియో షెపెర్డ్, కెవిన్ సిన్‌క్లెయిర్, ఓషానె థామస్.



## అమ్మాయిలకు అంత కోపమా? హర్మన్‌ప్రీత్‌ను తప్పుబట్టిన షాహిద్ అఫ్రిది!

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తీరును పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది కూడా తప్పుబట్టారు. ఔట్ విషయంలో హర్మన్‌ప్రీత్ కౌర్ అంతలారియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదని అభిప్రాయపడ్డాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన హర్మన్‌ప్రీత్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హర్మన్ ప్రవర్తనను టీమిండియా మాజీ క్రికెటర్లు మదన్‌లాల్, దయానా ఎడుల్జీ తప్పుబట్టగా తాజాగా షాహిద్‌అఫ్రిది కూడా ఆమెతీరుపైవిమర్శలు గుప్పించాడు. అయితే మహిళా క్రికెట్‌లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. ఎందుకంటే మహిళలు ఇంతగా ఆగ్రహానికి గురవరు. హర్మన్‌ప్రీత్‌కు విధించిన ఈ శిక్షతో భవిష్యత్తులో ఇలాంటివి జరగవనుకుంటున్నా. క్రికెట్‌లో దూకుడు సహజమే. అయితే నియంత్రించుకునే శక్తి కూడా ఉండాలి. హర్మన్ ప్రవర్తహద్దులు దాటింది. ఔట్ విషయంలో అంతగా రియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదు అని అఫ్రిది చెప్పుకొచ్చాడు.

# హెచ్‌ఎఐకు కేంద్ర క్రీడాశాఖ గుర్తింపు

## జాతీయ హ్యాండ్‌బాల్ సెక్రటరీగా జగన్‌మోహన్‌రావు ఏకగ్రీవం

### అభినందించిన మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జూలై 26,ప్రభాతవార్త:** గ్రూప్ రాజకీయాలు, వర్గపోరు, వివాదాల సుడిగుండంలా ఇన్నాళ్లు నలిపోయిన జాతీయ హ్యాండ్‌బాల్ సంఘాన్ని తన చాణిక్యంతో తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు ఎట్టకేలకు బయటపడేశారు. జగన్మోహన్‌రావు సారథ్యంలోని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఏఐ) జాతీయ క్రీడా సంఘంగా గుర్తిస్తూ కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతనెలలో జస్టిస్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ పర్యవేక్షణలో ఎన్నికైన హెచ్‌ఏఐ నూతన కార్యవర్గాన్ని అమోదిస్తున్నట్లు కేంద్ర క్రీడాశాఖ తన ఉత్తర్వుల్లో తెలిపింది. హెచ్‌ఏఐ అధ్యక్షుడిగా దిగ్విజయ్ చౌతాలా, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా కేజ్‌రాజ్‌సింగ్ ఎన్నికను ధృవీకరిస్తున్నట్లు తెలిపింది. దేశంలో హ్యాండ్‌బాల్ కార్యకలాపాలను ఇక నుంచి పూర్తిగా హెచ్‌ఏఐనే నిర్వహిస్తుందని పేర్కొంది. అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం (ఐహెచ్‌ఎఫ్), భారత ఒలింపిక్‌సంఘం ( ఐఓఏ), ఇంతకుముందే హెచ్‌ఏఐకే జైకొట్టడంతో కేంద్ర క్రీడాశాఖ కూడా హెచ్‌ఎఫ్‌ఐను పక్కనపెట్టి తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు సారథ్యంలోని హెచ్‌ఏఐకి గుర్తింపు ఇచ్చింది. ఈనేపథ్యంలో ఆర్థికమంత్రి హరీష్‌రావు, క్రీడామంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత, భారత ఒలింపిక్‌సంఘం ఉపాధ్యక్షులు గగన్‌నారంగ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, పుల్లెల గోపీచంద్, అంబటి రాయుడువంటి వారు జగన్మోహన్‌రావుకు ట్విట్టర్‌లో అభినందించారు.

**హ్యాండ్‌బాల్ అభివృద్ధే ఏకైక అజెండా : జగన్మోహన్‌రావు**

కేంద్ర క్రీడాశాఖ నుంచి హెచ్‌ఏఐకి గుర్తింపు రావడంపట్ల జగన్మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై విశ్వాసం ఉంచిన ప్రతి రాష్ట్ర సంఘానికి, క్రీడాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతరెండేళ్లుగా తన నాయత్వంపై విశ్వాసం ఉంచి హెచ్‌ఏఐతో ప్రయాణం చేసిన హ్యాండ్‌బాల్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే ఆసియా క్రీడల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే నేషనల్ గేమ్స్‌లో తిరిగి హ్యాండ్‌బాల్‌ను ప్రవేశపెట్టనున్నారని గతనెలలో ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పిహెచ్‌ఎల్)ను విజయవంతంగా నిర్వహించామని ,భవిష్యత్‌లో మహిళా హ్యాండ్‌బాల్‌లీగ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జగన్మోహన్‌రావు వెల్లడించారు.

# వాణిజ్యం

## బియ్యం ఎగుమతులపై ఇండియా బ్యాన్ ఎత్తేయాలి: ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, జులై 26:** బియ్యం ఎగుమతులపై భారతదేశం విధించిన నిషేధంతో గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్ ముప్పు పొంచి ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటికే పలు దేశాల్లో బియ్యం కొరత ఏర్పడిందని పేర్కొంది. అమెరికా, ఆస్ట్రేలియాలతో పాటు పలు దేశాల్లో బియ్యం కొనుగోలుకు జనం బారులు తీరుతున్నారని వెల్లడించింది. దీంతో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశీయ అవసరాల కోసమే భారత ప్రభుత్వం బియ్యం ఎగుమతులపై బ్యాన్ విధించిందనే విషయం తమకు తెలుసని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పీరే అలివర్ గౌరించాస్ పేర్కొన్నారు. అయితే ఎకాఎకిన బ్యాన్ విధించడం వల్ల విదేశాలలో బియ్యం కొరత ఏర్పడుతుందని, సడెన్‌గా డిమాండ్ పెరగడం వల్ల ధరల్లో ఒడుదుడుకులు ఏర్పడతాయని చెప్పారు. ఇది గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్‌కు దారితీస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో రైస్‌పై విధించిన బ్యాన్‌ను సాధ్యమైనంత త్వరగా ఎత్తివేసేలా తాము ఇండియాను ప్రోత్సహిస్తామని ఆయన వివరించారు. ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వం రైస్ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. నాన్ బాస్మతి రైస్ ఎగుమతులపై బ్యాన్ విధించింది.



దేశీయ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణం తీసుకుంది. అయితే బాస్మతి రైస్, పారాబాయిల్డ్ రైస్‌లపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. వైట్‌రైస్‌ను అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇటలీ, స్పెయిన్, శ్రీలంక తదితర దేశాలకు ఇండియా ఎగుమతి చేస్తోంది. భారత ప్రభుత్వ నిర్ణయంతో అమెరికాలో బియ్యం కోసం డిపార్ట్‌మెంట్ స్టోర్ల ముందు జనం బారులుతీరారు. బియ్యం బస్తాలను అర్జెంటుగా కొని తీసుకెళ్లేందుకు క్యూ కట్టారు. దీంతో డిపార్ట్‌మెంట్ స్టోర్లలో తాత్కాలికంగా రైస్‌కు కొరత ఏర్పడింది. తాజాగా ఆస్ట్రేలియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బియ్యం కొనుగోలు చేసేందుకు క్యూలలో నిల్చున్న జనం ఫోటోలు, విడి యోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఆర్‌బిఎల్ వాటాలపై మహీంద్రా ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 26:** రత్నాకర్ బ్యాంకు లిమిటెడ్‌లో దేశీయ కార్పొరేట్ దిగ్గజం మహీంద్రా గ్రూప్ వాటాలు కొనుగోలు చేయనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారు వెల్లడించారు. దాదాపు 4శాతం వాటాను ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై స్పందించడానికి ఆర్‌బిఎల్ బ్యాంకు నిరాకరించింది. ఈ బ్యాంకులో వ్యూహాత్మక వాటాదారుగా ఉండేందుకు అనుమతి లభిస్తే 15-20 శాతం వాటాను దక్కించుకోవాలని మహీంద్రా భావిస్తోంది. ప్రస్తుతం ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం దిగ్గజ పారిశ్రామిక సంస్థలు అత్యధికంగా ఏదైనా బ్యాంకులు 10శాతం వరకూ వాటాలను కొనుగోలు




చేయవచ్చు. కానీ ప్రమోటర్లుగా మాత్రం ఉండకూడదు. అంతేకాకుండా ఈ సంస్థలకు బ్యాంకింగ్ లైసెన్స్‌లను ఇవ్వడాన్ని కూడా నిషేధించింది. వాస్తవానికి ఈ గ్రూప్ గతంలో మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీస్ ద్వారా ఆర్థిక సేవల రంగంలోకి అడుగు పెట్టింది. మరోవైపు ఆర్‌బిఎల్ బ్యాంకు గత కొన్నేళ్లుగా ఒడుదుడుకులను ఎదుర్కొంటోంది. పదవీకాలం పొడిగించకపోవడంతో బ్యాంకు ఎండి, సిఇఒగా విశ్వేశ్వర్ అహుజా వైదొలిగారు. ఆయన హఠాత్తుగా వైదొలగడం, ఆర్‌బిఐ ఈ బ్యాంకు కార్యకలాపాలు, ఆర్థిక పటిష్టతపై దృష్టి పెట్టింది. ఈ బ్యాంకులో బేరింగ్స్ ఏషియాకు 10 శాతం వాటా, గజా కేపిటల్, సిడిసిలు ఈ బ్యాంక్‌లో వాటాదారులుగా ఉన్నారు. ఇటీవల ఆర్‌బిఐ బ్యాంకు జూన్ త్రైమాసికంలో రూ.288 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. గత ఆర్థికసంవత్సరం ఇదే సమయంలో వచ్చిన లాభంతో పోలిస్తే ఇది 43శాతం అధికం. నికర వడ్డీ ఆదాయం 21శాతం పెరిగి రూ.1,246 కోట్లకు చేరింది. రుణాలు 21 శాతం వృద్ధి చెందడంతో నికర వడ్డీ మార్జిన్ కూడా 0.48శాతం పెరిగి 4.84 శాతానికి చేరింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్లు జోరందుకోవడం, అమెరికా ఫెడ్ నిర్ణయం కారణంగా అంతర్జాతీయంగా మార్కెట్లలో మిశ్రమంగా ట్రేడవుతున్న వేళ దేశీయ సూచీలు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 66,434 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,897 వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 351.49 పాయింట్లు లాభపడి 66,707.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97.70 పాయింట్ల లాభంతో 19,778.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఏసియన్




పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మొదటి త్రైమాసికంలో లార్సెన్ అండ్ టూబ్రో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,116.12 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే ఇది 36శాతం అధికం. చరిత్రలో తొలిసారి రూ.10వేల కోట్ల విలువైన షేర్లను టెండర్ ఆఫర్ పద్ధతిలో కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఇలో 3.56శాతం లాభంతో రూ.2,652 వద్ద ఆ కంపెనీ షేర్లు నిలిచాయి. టాటా మోటార్స్ మొదటి త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,300.65 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2022-23 ఇదే కాలంలో సంస్థ రూ.4,950.97 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. బ్రిటన్‌లోని అనుబంధ సంస్థ జాగ్వార్ లాండ్ రోవర్ పనితీరు మెరుగవ్వడం, వాణిజ్య వాహనాల వ్యాపారం రాణించడం వల్లే ఈ సారి భారీ లాభాలు నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఉదయం 4శాతం మేర రాణించినప్పటికీ, చివరికి 0.26శాతం లాభంతో 641 రూపాయల వద్ద నిలిచింది.

## 'వీసా'తో అదానీ గ్రూప్ డీల్!

**న్యూఢిల్లీ, జులై 26:** ఈ మధ్య జనం క్రెడిట్ కార్డులను విపరీతంగా వాడేస్తున్నారు. అందులోనూ ఆయా కంపెనీలతో చేతులు కలిపిన కో బ్రాండెడ్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. తద్వారా ఆ సంస్థలు ఇచ్చే ఆఫర్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదా చేసుకునే అవకాశం ఉండడంతో ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ దేశీయ దిగ్గజ వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌తో పేమెంట్ కంపెనీ వీసా చేతులు కలిపింది. కోబ్రాండెడ్ కార్డులు జారీ చేసేందుకు వీలుగా ఇరు కంపెనీల మధ్య ఒప్పందంపై సంతకాలు కూడా జరిగాయి. తద్వారా ఇండియాలో మరింతగా విస్తరించేందుకు వీసాకు అవకాశం ఏర్పడనుంది. 'రిటైల్, ఎయిర్‌పోర్ట్స్, ఆన్‌లైన్ ప్రయాణ సేవల ద్వారా ఇప్పటికే 400 మిలియన్ల వినియోగదారులకు సేవలందిస్తునాము. కాగా ప్రస్తుతం తీసుకున్న



ఈ చర్య వల్ల బిజినెస్ ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాం' అని వీసా సిఇఒ ర్యాన్ మెక్‌ఇనెర్నీ తెలిపారు. అదానీ ఆధ్వర్యంలోని విమానాశ్రయాల ద్వారా ప్రయాణించే కస్టమర్‌లకు, ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ పోర్టల్ క్లియర్‌ట్రిప్, ట్రైన్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అదానీ వన్ ఉపయోగించే వారికి ఈ ఒప్పందం వల్ల వీసా యాక్సెస్ లభిస్తుంది.

## రియల్‌మీ నుంచి ఉన్నతోద్యోగులు అవుట్!

**ముంబై, జులై 26:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీకి మరో షాక్ తగిలింది. కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా డజను మందికిపైగా ఉద్యోగులు రియల్‌మీ ఇండియా సంస్థకు రాజీనామా




చేసినట్లు తెలిసింది. కొన్ని రోజుల క్రితం రాజీనామా చేసిన మాజీ సిఇఒ మాధవ్ సేత్ పెట్టిన కొత్త సంస్థ హానర్ టెక్‌లో చేరేందుకే ఆ ఉద్యోగులు రియల్‌మీని వీడినట్లు సమాచారం. రియల్‌మీ ఇండియా సంస్థకు చెందిన అత్యున్నత డైరెక్టర్లతో పాటు పలువురు ఉద్యోగులు మాధవ్ సేత్ కొన్ని కంపెనీ హానర్ టెక్‌లో చేరిన నేపథ్యంలో రియల్‌మీ ఇండియా సంస్థలో మరిన్ని సామూహిక రాజీనామాలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజీనామా చేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లలో మాజీ సేల్స్ డైరెక్టర్ సేల్స్ డైరెక్టర్ దీపేష్ పునమియా కూడా ఉన్నారు. ఇటీవల ఆయన హానర్ టెక్ కంపెనీలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా చేరారు. కాగా ఉద్యోగుల రాజీనామాల విషయంపై రియల్‌మీ సంస్థ నుంచి ఎటువంటి స్పందనా లేదు. ఎగుమతులకు సంబంధించిన కొత్త వెంచర్‌ను ప్రారంభించడం కోసమని మాధవ్ సేత్ జూన్ నెల్లో రాజీనామా చేశారు. అప్పటి వరకు కంపెనీలో ఆయన ఐదేళ్లు పనిచేశారు. రియల్‌మీ కంపెనీకి వైస్ ప్రెసిడెంట్‌గా, రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్‌నకు ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

## అసర్ఫీ హాస్పిటల్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 26:** స్టాక్ మార్కెట్లోకి అసర్ఫీ హాస్పిటల్ షేర్లు బుధవారం ఎంట్రీ ఇచ్చింది. తొలి రోజే దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్ఇ ఎన్ఎస్ఇ ఎక్స్ఛేంజ్‌లో అడుగుపెట్టాయి. దీని లిస్టింగ్ ధర ఒక్కో షేరుకు 98.80 రూపాయలుగా ఉంది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇంట్రాడే ట్రేడింగ్‌లో స్టాక్ గరిష్టమైన 103.74 రూపాయలకు చేరింది. అయితే కంపెనీ షేర్లను అసలు 52 రూపాయలకి విక్రయించింది. దీంతో ఇన్వెస్టర్ల పెట్టుబడి ఏకంగా రెండింతలైంది. అసర్ఫీ హాస్పిటల్ ఐపిఒ జులై 17న ప్రారం భమై జులై 19న ముగిసింది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ విడుదల చేసిన కంపెనీ 51-52 రూపాయలుగా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ 51.80 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించింది. వీటి మొత్తం విలువ 26.94 కోట్ల రూపాయలుగా ఉంది. ఐపిఒకు హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉండగా, కామియో కార్పొరేట్ సర్వీసెస్ ఐపిఒ రిజిస్ట్రార్‌గా వ్యవహరించింది. ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం




1,04,000 రూపాయల మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక్కో లాట్ సైజ్ రెండు వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా సేకరించిన నిధులను కంపెనీ జార్ఖండ్‌లోని రంగూని కేన్సర్ ఆసుపత్రికి ఖర్చు చేయనున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14